ఆంధ్రజ్యోతి




శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

ఆదివారం 6 ఆగస్టు 2017 | 16



న్యూఢిల్లీలో శనివారం సాయంత్రం భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికై ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు



చవటపాళెం గ్రామ ముఖచిత్రం



చవటపాళెంలో కేక్ కట్‌చేసి గ్రామస్థులకు తినిపిస్తున్న నాయుడు చిన్నత్త మనోహరమ్మ

వెంకయ్య.. మా బంగారయ్య

- పల్లె రుణం తీర్చుకున్నాడు!
- తల్లి దీవెనలే నిజమయ్యాయి!
- మా పల్లెల్ని పట్టణాలుగా చేశాడు
- రోడ్లు, తాగునీటి సమస్యలు తీర్చాడు
- చిన్నప్పుడే నాయకత్వ లక్షణాలుండేవి
- 'నాయుడు' స్వగ్రామస్థుల మనోగతం
- ఉప రాష్ట్రపతిగా ఎన్నిక కాగానే సంబరాలు
- కేక్ కట్‌చేసి, రంగులు చల్లుకుంటూ ఆనందం
- జిల్లా అంతటా బీజేపీ శ్రేణుల ఆనందోత్సవాలు
- బాణసంచా కాల్చి, మిఠాయి పంచుతూ..

9

"పుట్టిన ఊరును.. కన్నవారిని ఎప్పుడూ మర్చిపోలేదు. ఏ స్థాయిలో ఉన్నా గుర్తుంచుకుని ఎంతో అభివృద్ధి చేశాడయ్యా. రోడ్లు, సిమెంటు రోడ్లు, తాగునీటి కోసం నీటి పథకం ఏర్పాటు చేసి గ్రామ ప్రజల కష్టాలు తీర్చాడు. గ్రామంలో రామాలయాన్ని పునఃనిర్మించి గాలి గోపురంతో ఇటీవలే ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాలను కూడా అభివృద్ధి చేశాడు. మాకు పెద్ద దిక్కుగా వ్యవహరిస్తున్నాడు. అమ్మానాన్నలు రంగయ్యనాయుడు, రమణమ్మల స్మారకార్థం గ్రామంలో స్థలం కొని ఓ గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఇలా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. ఎంత ఎదిగినా... ఒదిగి ఉండే గుణమే వెంకయ్యను ఈ స్థాయికి తీసుకెళ్లింది" అంటూ భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ముప్పవరపు వెంకయ్యనాయుడు స్వగ్రామానికి చెందిన బంధు, మిత్రులు సంబరపడ్డారు. గ్రామంతో ఆయన అనుబంధాన్ని, తమ మనోభావాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు. శనివారం ఎన్నిక ప్రకటన వెలువడిన వెంటనే వెంకటాచలం మండలం చవటపాళెంలో చిన్నాపెద్దా అందరూ బాణసంచా కాల్చి, కేక్‌లు కట్ చేసి ఆనందం పంచుకున్నారు. అలాగే జిల్లాఅంతటా ఆయన అభిమానులు, బీజేపీ శ్రేణులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు.



నెల్లూరులో మిఠాయిలు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

- ఆదివారం ప్రత్యేకం

స్నేహ బంధానికి

'స్మార్ట్' చిగుళ్లు

- స్నేహ వారధిలా సోషల్ మీడియా
- దూరమైన స్నేహితులూ.. దగ్గరకు
- హ్యేట్సాఫ్ టు వాట్సాప్!
- ఫేస్‌బుక్‌లో చిన్ననాటి స్నేహితులు
- నేడు స్నేహితుల దినోత్సవం



ప్రేమలో స్వచ్ఛత...అనురాగంలో ఆప్యాయత

- రక్తసంబంధానికి ప్రతిరూపం సోదరి
- ఎన్ని కష్టాలున్నా తోడునీడగా.. నేడు సిస్టర్స్ డే!

వివరాలు 2,8

మృత్యుఒడికి సరస్వతి పుత్రుడు!



సుధీర్ (ఫైల్)

- 'గేట్'లో జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకర్
- స్థిరపడే సమయంలో ప్రాణాలు విడిచి
- ముంబైలో ఆత్మహత్య చేసుకున్న సుధీర్?

వివరాలు మెయిన్‌లో..

నెల్లూరులో సుధీర్‌ది పేద కుటుంబం. ఎన్ని కష్టాలు ఎదురైనా చదువులో అందరిచేత 'శభాష్' అనిపించుకున్నాడు. ప్రభుత్వ స్కూల్లో చదివినా ఇడుపులపాయలోని ఐఐఐటీలో సీటు సాధించాడు. బీటెక్‌లో రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలిచాడు. ఎటువంటి శిక్షణ తీసుకోకుండానే గేట్ పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించాడు. తాను చదివిన చదువు ఉన్నతస్థితికి చేర్చినా ఎక్కువ కాలం నిలవలేకపోయాడు. ఏం జరిగిందో ఏమో ముంబైలో శుక్రవారం మధ్యాహ్నం బలవన్మరణానికి పాల్పడ్డాడు.

ముగిసిన టీచర్ల పదోన్నతుల కౌన్సెలింగ్

6వ పేజీలో

ఓపెన్ వర్సిటీలో సెమిస్టర్ విధానానికి శ్రీకారం

6వ పేజీలో

డాక్టర్ కాలేషా సస్పెన్షన్

రద్దు చేయాల్సిందే!

- జీజీహెచ్‌లో సేవలు నిలిపివేసిన డాక్టర్లు
- నేను పిలుపు ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా సేవలు బంద్
- విచారణ జరిపి కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలి
- ఏపీ వైద్యుల సంఘం రాష్ట్ర కో- కన్వీనర్ శ్రీనివాసన్

7

మళ్లీ బుకీల వేట

- పోలీసు అదుపులో వైసీపీ నేత బిరదవోలు
- బ్రహ్మం, శరత్‌చంద్ర, అనిల్ కోసం అన్వేషణ
- పరారీలో 27 మంది బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు

6

దూరమైన స్నేహాలను దగ్గర చేస్తుంది. దగ్గరైన బంధాలను పటిష్ఠ పరుస్తూ ముందుకు సాగిపోతుంది. పాత స్నేహాలను చిగురింప చేయడమే కాదు. కొత్త స్నేహాలను మెలకెత్తిస్తూ ప్రత్యేకతను చాటుకుంటోంది 'సోషల్ మీడియా'. ఇంటర్ బ్యాచ్. డిగ్రీ బ్యాచ్.. ఓల్డ్ స్టూడెంట్స్.. బీటెక్ ఫ్రెండ్స్ ఇలా రకరకాల వేదికలతో పలువురు తమ స్నేహాలను తిరిగి చిగురింప చేసుకుంటున్నారు. ఇవే పేర్లతో వాట్సాప్‌లో గ్రూపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలా ప్రస్తుత సాంకేతిక యుగంలో వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్‌లు సరికొత్త స్నేహ వారధులుగా మారిపోయి పాత, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకునే అవకాశం కల్పిస్తున్నాయి. నిద్రలేచిన మొదలు నిద్రపోయే వరకు స్నేహితుల మధ్య సాగే ఎన్నో కబుర్లు, ఊసులకు సోషల్ మీడియా వేదికగా మారింది. నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులకు శుభాకాంక్షలు.. వారిని కలుపుతున్న సోషల్ మీడియాకు వందనాలు చెపుతూ 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

నెల్లూరు (బీవీనగర్)

స్నేహ బంధానికి స్మార్ట్ చిగుళ్లు



స్నేహ వారధిలా సోషల్ మీడియా

సోషల్ నెట్‌వర్క్ ద్వారా స్నేహబంధాన్ని మరింత విస్తృతం చేస్తున్నారు. వాట్సాప్‌లో స్నేహితులకు నచ్చిన విధంగా గ్రూపులు ఏర్పాటు చేసుకుని నిత్యం పలకరించుకుంటున్నారు. ప్రపంచంలో ఏ దేశంలో ఉన్నా నిత్యం యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు తమ అనుభవాలను, ఆనందాలు పంచుకుంటూ ఫొటోలు, వీడియోలు షేర్ చేసుకుంటున్నారు. శుభకార్యాలు, విందులు, వినోదాలకు ఆహ్వానించుకుంటున్నారు. అలాగే ఎవరికి ఆపద వచ్చినా అందరూ కలిసి స్నేహ హస్తాన్ని అందించుకుంటూ స్నేహానికి ఉన్న విలువను మరింత పెంచుతున్నారు. ఇటీవలి కాలంలో ఇలా కలిసిన స్నేహితులంతా కూడా గెట్‌టుగెదర్‌లు పెట్టుకుంటూ తమతమ కుటుంబాలతో సహా హాజరవుతూ ఆ పాత, తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు.

చిన్నతనంలో కలిసి చదువుకున్న పాఠశాలలు, కళాశాలలు వదలి చదువు పూర్తవగానే ఉన్నత విద్యకోసం కోసం వెళ్లినవారు కొందరైతే.. ఉద్యోగరీత్యా దూర ప్రాంతాలకు, దేశాలకు తరలివెళ్లిన వారు మరికొందరు. సోషల్ మీడియా విస్తృతమయ్యే దాకా.. వీరిలో అందు బాటులో ఉండే కొందరితో మాత్రమే జ్ఞాపకాలు, తాజా ఊసులు పంచుకునే పరిస్థితి. దూరప్రాంతాల వారు పం డుగలు, పబ్బాలకు వచ్చినపుడో, ఎప్పుడైనా ఫోన్ ద్వారా మాత్రమే అందుబాటులోకి వచ్చే వారు. ఇపుడా లోటు తీరిపోయింది. సోషల్ మీడియా స్నేహితుల కలయికకు పెద్ద వారధిలా మారింది. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం గ్రూపుల్లో పాత స్నేహాలు తిరిగి చిగురిస్తున్నాయి. ఈ వెబ్ సైట్‌లలో స్నేహితులు కనిపించిన వెంటనే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, మెసెజ్‌లు పంపుతూ తిరిగి ఆ చిన్ననాటి జ్ఞాపకాలు, కళాశాల అల్లర్లను గుర్తు చేసుకుంటూ ఎంజాయ్ చేస్తు న్నారు. ఇలా ఎప్పుడో తెరపడిన స్నేహాన్ని ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం తిరిగి కలుపుతుండగా ఇప్పటికే కొనసాగుతున్న స్నేహాన్ని సామాజిక మాధ్యమాలు మరింత పటిష్ఠం చేస్తున్నాయి. ఫేస్‌బుక్‌లో ఒక్క స్నేహితుడి ప్రొఫైల్ కనిపించినా చాలు.. పాత స్నేహితులంతా తీగలాగినట్టు దొరికిపోతున్నారు. ఏనాడో విడిపోయిన ఈ స్నేహం మళ్లీ కలిసి ఎంతో ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.





వాట్సాప్‌తో నిత్యం పలకరింపులు



టెన్త్ బ్యాచ్, ఇంటర్ బ్యాచ్, బీటెక్ బ్యాచ్.. ఇలా స్నేహితులంతా కూడా సోషల్ నెట్‌వర్క్ ద్వారా దగ్గరయ్యారు. ఎదో కారణం చేత విడిపోయిన బంధాలు తిరిగి కలవడంతో అందరం ఏదో ఒక సందర్భంలో కలుస్తూనే ఉన్నాం. ముఖ్యమైన స్నేహితులతో నిత్యం వాట్సాప్‌లో పలకరించుకుంటూ తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటున్నాం. అన్ని విషయాలు షేర్ చేసుకుంటున్నాం...మిగిలిన స్నేహితుల వివరాలు, ఎవరేం చేస్తున్నారన్న విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు అవకాశం ఉంటే వారిని కూడా పలకరించేందుకు సోషల్ నెట్‌వర్క్ ఎంతో ఉపయోగపడుతోంది..

\- సువర్చల

జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నాం



ఫేస్‌బుక్, వాట్సాప్ వల్ల పాత స్నేహితులందరూ కలు స్తున్నారు. దీంతో ఆ పాత మధురాలను పంచుకుంటూ ఎంజాయ్ చేస్తున్నాము..తీరిక సమయంలో చాటింగ్ చేసుకుంటూ పలకరించుకుంటున్నాం.. ఫోటోలను పంపించుకుంటూ స్వీట్ మెమెరీస్‌ను గుర్తుకు తెచ్చుకుంటున్నాము.. సోషల్ నెట్‌వర్క్ ద్వారానే తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుంటూ స్నేహం మరింత పటిష్ఠం అయ్యేలా అన్ని విషయాలను పంచుకుంటున్నాము..

\- ఉమా ప్రియదర్శిని


ఫ్రెండ్స్ గ్రూపులు ఏర్పాటు



పాత స్నేహితులందరం ఫ్రెండ్స్ గ్రూపులు ఏర్పాటు చేసుకున్నాం. చదువుకునే రోజుల్లో కలిసి తిరిగిన స్నేహితులంతా కూడా వివిధ కారణాలతో దూర ప్రాంతాల్లో ఉన్నారు. వారందరూ కూడా నేడు సోషల్ నెట్ వర్క్ ద్వారా చాలా దగ్గరయ్యారు. అందరం నిత్యం పలకరించుకుంటూ గ్రూప్‌చాటింగ్‌ల ద్వారా స్నేహాన్ని మరింత విస్తరించుకుంటున్నాం.

\- పవన్‌తేజ

స్నేహం మరింత పటిష్ఠం



కళాశాల స్థాయిలో ఉన్న స్నేహాలు తిరిగి సోషల్ నెట్‌వర్క్ ద్వారా మరింత పటిష్ఠంగా మారాయి. చదువులు పూర్తయిన వెంటనే ఏవో కారణాలతో విడిపోయిన స్నేహితులు తిరిగి దగ్గరవుతున్నారు. కష్ట, సుఖాలు పంచుకోవడానికి తిరిగి స్నేహితులు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉంది. ఫ్రెండ్స్ గ్రూపుల ద్వారా పాత-కొత్త ముచ్చట్లన్నీ పంచుకోగలుగుతున్నాం. నిత్యం పలకరించుకోవడం, అవకాశం దొరికితే కలవడంతో మా మధ్య ఆత్మీయతలు మరింత పెరుగుతున్నాయి.

\- రమ్య

చిన్ననాటి స్నేహితుల కలయిక



చిన్నతనంలో విడిపోయిన స్నేహితులం సోషల్ నెట్‌వర్క్ ద్వారా తిరిగి కలుసుకున్నాం. ఆనాటి అల్లర్లు, ఆటలు గుర్తు చేసుకుంటూ స్నేహాన్ని మరింత పటిష్ఠ పరుచుకుంటున్నాం. ఇలా జీవన ప్రయాణంలో విడి పోయిన ఎంతో మంది స్నేహితులు తిరిగి దగ్గరవు తున్నారు. అందరం కలిసి ఒక గ్రూప్‌ను కూడా ఏర్పాటు చేసుకుని నిత్యం యోగక్షేమాలు తెలియచేసుకుంటున్నాం.

\- శ్రీనివాసులు

పాత స్నేహాలు చిగురించాయి



సోషల్ నెట్‌వర్క్‌తో పాత స్నేహాలు చిగురించాయి. ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉన్న స్నేహితులంతా కూడా తిరిగి చాలా దగ్గరయ్యారు. ఎవరు ఏ స్థాయిలో ఉన్నా కూడా స్నేహానికి ఏవీ అడ్డంకులు కావని నిరూపిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నాము. కష్టసుఖాలను వాట్సాప్, ఫేస్‌బుక్ ద్వారా షేర్ చేసుకుంటున్నాం..

\- చంద్రమోహన్

సుగంధ సుమం స్నేహం



స్నేహం తోటలోని సువాసనా భరిత పుష్పం. ఏ అవసరం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది స్నేహితుడే. ప్రతి ఒక్కరు కూడా స్నేహితులను మరిచిపోకూడదు. అవసరానికి మనస్ఫూర్తిగా ఆదుకునే వాడు స్నేహితుడే. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. స్నేహితులు ఎక్కడ ఉన్నా వారిని కలిస్తే వచ్చే ఆనందం అంతా ఇంతా కాదు. ఉద్యోగరీత్యా ఎక్కడ ఉన్నా శుభకార్యాలు, ఫంక్షన్లలో స్నేహితులను కలుస్తుంటాను.

\- జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి



ఉద్యోగపర్వం

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి

● ఏపీ హంస జిల్లా ప్రధాన కార్యదర్శి విడవలూరు శ్రీకాంత్



"వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలి. దీనివల్ల వైద్య సేవలు పూర్తిగా అందే పరిస్థితి ఉండడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులకు అన్ని విభాగాలలో పదోన్నతులు కల్పించాల్సి ఉంది. అలాగే ఆశా కార్యకర్తలకు రూ.6000లు గౌరవ వేతనం అందించాలి. జిల్లాలో సెకండ్ ఏఎన్ఎంలు పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలి. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేస్తున్నాం. వీటిని సానుకూలంగా పరిష్కరించాలి. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. ఆ దిశగా మా అసోసియేషన్ కృషి చేస్తోంది."

\- నెల్లూరు (వైద్యం)



ప్లాట్లు కొనబడును

కొత్తూరు వద్దగల వసుధ, విజయలక్ష్మి, పోలీస్ కాలనీ మరియు ఇస్కాన్ సిటి కావేరి, కొండాయపాళెం ప్రాంతంలోని కనుపర్తిపాడు వసుధ, విజయలక్ష్మి, ఆర్.కె., పడారుపల్లిలోని అన్ని లేఅవుట్ లోని ప్లాట్లు కొనబడును. సంప్ర: **9989063239.**

AJR - 399517

PLOT FOR SALE

శ్రావణమాసం బంపర్ ఆఫర్, 1,50వేలకే ప్లాట్. ఇంటర్నేషనల్ స్టేడియం నగరవనం, ఇండస్ట్రీయల్ పార్క్ దగ్గర్లో ప్లాట్స్ కలవు, ప్రతి ప్లాట్పై పట్టుచీర గిఫ్ట్, EMI సౌకర్యం సం.ప్ర. **8367693824.**

AJR -399518

PLOT FOR SALE

1,50,000లకే 16 1/2అం.ల ప్లాట్, ఇంటర్నేషనల్ స్టేడియం, నగరవనం, ఇండస్ట్రీయల్ పార్క్ దగ్గర్లో ప్లాట్స్ కలవు. ప్రతి ప్లాట్ పై వాషింగ్ మిషన్ గిఫ్ట్ EMI సౌకర్యం కలదు. సం.ప్ర.:**9553952508.**

AJR-399519

ప్లాట్లు అమ్మబడును

7,50,000లకే ప్లాట్లు. కాకుటూరు విక్రమ సింహపురి యూనివర్సిటీకి, NH5 కి దగ్గరలో ఇల్లు కట్టుకొనుటకు అనువైన 25 అం.ల ప్లాట్లు. రిజిస్ట్రేషన్ ఫ్రీ. సం.ప్ర.: **7799201651.**

AJR -386420

PLOT FOR SALE

అంకణం 35,000/-లకే నెల్లూరు కార్పోరేషన్‌లో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు 20 అడుగులలో త్రాగునీరు, తారు రోడ్లు కలిగిన DTCP ప్లాట్లు 75% బ్యాంక్‌లోనుతో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక రాయితీ కలదు. సం.ప్ర. **9966737316.**

AJR -375088

PLOTS FOR SALE

నెల్లూరు టౌన్‌లో 1) హరనాథపురం పీపుల్ పార్క్ దగ్గర 40 అంకణములు 2) ఇస్కాన్ సిటి A) 'సి' బ్లాక్‌లో 50 అంకణములు B) 100 అంకణములు. 3) ఇందిరా అవెన్యూలో 55 అంకణములు. 4) కావేరి అవెన్యూలో 265 అంకణములు 5) బాబానగర్‌లో 133 అంకణములు అమ్మబడును. . సెల్ : **77997 71046.**

AJR-6776

PLOT FOR SALE

నెల్లూరు కార్పోరేషన్ పరిధిలో ఆత్మకూరు బస్టాండు నుండి 6 కి.మీ. దూరంలో పూర్తి డెవలప్‌మెంట్స్ తో వేంటనే ఇళ్ళు కట్టుకొనుటకు అనువైన DTCP ప్లాట్స్ 5లక్షల 25వేలకే. కలవు సం.ప్ర.:**76618 53505.**

AJR-399520

PLOT FOR SALE

శ్రావణ బంపర్ ఆఫర్ NH5 Port Road కి అతి సమీపాన గల **వెంకట ఆది** శ్రీ వెంచర్‌లో 15 అంకణములు కేవలం 99,001/-. రెండు నిమ్మ, రెండు మామిడి, రెండు కొబ్బరి చెట్లు. 3 సం.లు Maintenence Free, రిజిస్ట్రేషన్ ఫ్రీ. సం.ప్ర.:**9642632296.**

AJR-375093

PLOT FOR SALE

నెల్లూరు పట్టణంలో సినిస్టూడియో ప్రక్కన 15 వందల కోట్ల స్టేడియం ఎదురుగా 300 ఎ.ల నగరవనం, పిల్లల పార్క్ ఎదురు 4వే మెయిన్ రోడ్డు ఆనుకొని DTCP లేఅవుట్ నందు ప్లాట్స్ కలవు బ్యాంక్ లోన్ సౌకర్యం. సం.ప్ర.:**9441652558.**

AJR-399521

PLOT FOR SALE

నెల్లూరు ఫత్తేఖాన్‌పేట రోడ్డు నందు 1550 SFT గల తూర్పు ఫెసింగ్ ట్రిబుల్ బెడ్‌రూం ఫ్లాట్ అమ్మబడును కారు పార్కింగ్ GST ట్యాక్స్ ఫ్రీ. సం.ప్ర.:**9855211480.**

AJR-386038

HOUSE FOR SALE

నెల్లూరు మూలాపేట శివగిరి కాలనీ 3వ వీధిలో 33 1/3 అం.ల స్థలంలో 43 అం.ల కట్టుబడి. 2 ఫ్లోర్స్ తూర్పు ఫేస్, అధునాతన ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. సం.ప్ర. **93471 51540.**

AJR -445

EDUCATION

One Sitting (T & C) B.A, B.Com, B.Sc, M.A., M.Com, MBA, MCA, Dip, B.Tech, M.Tech & Phd అడ్మిషన్లకు సంప్ర: WIMSE NLR. **Ph : 9030030126, 9533555588.**

AJR -399505

బంగారు కొనబడును

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ. 2,900/- వివరాలకు సంప్రదించండి : 97003 12403.

AJT - 5050

పుట్టగొడుగుల పెంపకం

☞ **పుట్టగొడుగుల పెంపకం ద్వారా నెలకు రూ. 5000-50,000** వరకు మీ ఇంటి వద్దనే సంపాదించండి. 1 రోజు శిక్షణ మెటీరియల్ ఇచ్చి మీరు పెంచన పుట్టగొడుగులు మీ ఇంటి వద్దకొచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రొడక్ట్స్. సెల్ : **93923 71493**

AJB-392234

శ్రీ సమ్మక్క సారక్క జ్యోతిష్యాలయం

☞ **జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు,** కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర. రాజు కోయదొర, సిరిమల్టీ ప్లెక్స్ ప్రక్కన, నెల్లూరు. సెల్ : **99599 23006**

AJB-0008

శ్రీపెనుశిల బోర్ పాయింట్

భూగర్భజల విశ్లేషణ మీ పొలమును పరిశీలించి భూగర్భజలం ఎంతవరకు ఉన్నది చెప్పబడును. గమనిక: సోమ, శనివారాలలో మాత్రమే సంప్రదించండి. **GJR, నెల్లూరు. ఫోన్ :7093505392.**

AJR -399553

పర్సనల్ లోన్స్

గవర్నమెంట్ ప్రవేట్ ఉద్యోగస్తులకు మరియు డాక్టర్సుకు పర్సనల్ లోన్సు ఇవ్వబడును. కావలసినవారు సం.ప్ర.:PVRR ASSOCIATES **సెల్: 9618423121, 9030002001.**

AJR -386313

WORK FOR HOME

Daily 2-3 hours Earn extra income Be your own boss. **Cont: 9440069234, 9515963353**

AJR-399516

WORK FOR HOME

Online Computer Jobs Just Typing Words Earn: 6000 to 15000/- P.M. Daily Payments. **Ph: 91003 58988 (NLR)**

AJR-386034

BUSSINESS OFFER

కేవలం రూ.2లక్షలు పెట్టుబడితో నెలకు 12 వేలు నుండి 20 వేలు ఇన్‌కం పొందుతూ 1సం.లో 10లక్షలు సంపాదించు కొనే సువర్ణావకాశం. Age : 25 to 35 Qul: డిగ్రీ. మొదటి 100 మందికి మాత్రమే 2లక్షలు పెట్టుబడి పెట్టగలవారు మాత్రమే కాల్ చేయండి. సం.ప్ర.:**70977 40099.**

AJR-386132

క్యాండిల్స్

శ్రీనివాస క్యాండిల్స్ వారి అచ్చులు, మైనం లభించును. రోజుకు 700/- వరకు సంపాదించుకొనె అవకాశము కలదు. కోవూరు. సెల్: **79971 35959.**

AJR-386417

శ్రీవారి క్యాండిల్స్

శ్రీవారి క్యాండిల్స్ మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. శిక్షణ 100/- రూ. సంప్ర : 83743 75503, 97005 78299, తిరుపతి.

AJT - 5119

బిజినెస్ ఆఫర్

⊸ **గణేష్ నాగ కుటీర పరిశ్రమ:** 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898

AJG-387756

WANTED

RMP, Male Nurse or PG or Degree, Phy Doctor సర్వీసు చేయుటకు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. **సం.ప్ర. సెల్ : 91331 00879.**

AJR -386422

WANTED

విజయలక్ష్మీ ట్రాన్స్‌పోర్ట్ నందు పనిచేయుటకు నేషనల్ పర్మిట్ కల్గిన వాహనాలకు డ్రైవర్స్, క్లీనర్స్ కావలెను. **సం.ప్ర. సెల్ : 94407 43667, 0861-2333667.**

AJR -399522

కావలెను

నెల్లూరులో ఆఫీసు నందు పనిచేయుటకు స్త్రీ/ పు కావలెను. ఎటువంటి చదువు, అనుభవం, వయస్సు అవసరం లేదు. జీతం:10000/-. సం.ప్ర. సెల్ : **9502316019, 95022 76048.**

AJR -375089

బ్యూటిషియన్స్ కావలెను

నెల్లూరు వేదాయపాళెంలో డ్రిమ్స్ బ్యూటి పార్లర్‌లో పని చేయుటకు లేడి బ్యూటిషియన్స్ కావలెను. **సం.ప్ర. సెల్: 77801 58596.**

AJR -386222

గుమస్తాలు కావలెను

నెల్లూరులోని ప్రముఖ హోల్‌సేల్ బుక్ షాపులో పనిచేయుటకు బాయిస్ కావలెను. అర్హత: 8to 10th. **సం.ప్ర. సెల్: 99494 03056.**

AJR -386217

WANTED

Wanted Young & Dynamic experienced will capable to speak in English. Work as a Pro's immediately. Maruthi Academy, TPT, Cell : 98853 30360.

AJT - 393265

WANTED

★ ప్రముఖ (R) సంస్థలో పర్మినెంట్‌గా మండలాలవారిగా జాబ్ చేయుటకు 7th, 10th ఇంటర్, ITI చదివిన 17-24 సం॥లోపు యువకులు కావలెను. వసతికలదు, నోఫీజు. సంప్ర: 9100647227

AJW- 5931

వాస్తు

☞ **బంఫర్ వ్యాపారానికి / బిల్డింగ్** అమ్ముటకు / ఇళ్ళు, అపార్ట్‌మెంట్లు, ఫ్యాక్టరీలు వాస్తు సలహోలు: కె.కృష్ణరాజు. నెల్లూరు. **సెల్: 98493 58513**

AJB-98

HIV పాజిటివ్

మా యొక్క పురాతనమైన, వనమూలికల మందుతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా 40 రోజులలో HIV వైరస్ పూర్తిగా తగ్గించి CD4 కౌంట్ పెంచబడును. ఫోన్ : 73063 48980.

AJT - 389880

సింహపురి మోటార్స్

మా మల్టీ కార్ గ్యారేజ్ నందు పని చేయుటకు అనుభవంకలిగిన పురుషులు మెకానిక్స్-2, ఎలక్ట్రీషియన్స్ & A.C-1, పెయింటర్స్-2, స్పేర్స్-2, ఆఫీస్ స్టాఫ్. కంప్యూటర్ నాలెడ్జ్ గల లేడి-1 కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం.ప్ర.: **7207207003.**

AJR -399554

వధువు కావలెను

కులము: క్షత్రియ, ఎత్తు:5.7, వయస్సు:35 సం. కుల పట్టింపు లేదు. ప్రైవేట్ ఉద్యోగం నెలకు: 20వేలు జీతం. వరునకు వధువు కావలెను. సం.ప్ర.: **9676068242.**

AJR -375091

శ్రీదత్తసాయి మ్యారేజ్ లింక్స్

హిందువులకు మాత్రమే వధువు, వరుల పూర్తి వివరములతో సంప్రదించవలెను. రిజిస్ట్రేషన్ ఫీజ్ లేదు. సం.ప్ర : కె.చంద్రబాబు, నెల్లూరు. సెల్:**8977340504.**

AJR -399556

ఆర్కెస్ట్రా

సరిగమ ఆర్కెస్ట్రా : సంతపేట నెల్లూరు. ఆర్గనైజర్ : డి.నవీన్‌ప్రకాష్ B.Com. సం.ప్ర.: సెల్ : **9441246063, 7661886064.**

AJR -375092

ఉచితంగా టైలరింగ్

కాపు, బలిజ, తెల్లగా, ఒంటరి మహిళలకు స్టైఫన్ రూ.2000 మరియు ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వబడును. కొండాయపాళెంగేట్, పాత మిలటరీ కాలనీ, నెల్లూరు. **సం.ప్ర.: 8919258042, 9573701460.**

AJR -399515

కన్సల్టెంట్స్

ఆటోలు అమ్మబడును కొనబడును. బ్యాంక్ ఫైనాన్స్ సౌకర్యం కల్పించబడును. పాత ఆటోలకి ఫైనాన్స్ చేయబడును. **సం.ప్ర.: 95539 73699.**

AJR -386040

టైలరింగ్

మీకు టైలరింగ్ వచ్చా! అయితే మీ ఇంటివద్దనే వుంటూ నెలకు 10,000/- నుంచి 20వేలు సంపాదించుకొనే అవకాశం కల్పిస్తుంది మా ఫ్యాక్టరి. **సంప్ర : 9440640514, 0861-2330514.**

AJR -386314

DIRECT FINAL YEAR

Courses offered of MARUTHI EDUCATIONAL ACADEMY (B.A, B.Com, BSC, M.A, M.Com, MSC, MBA, MCA, Diploma, B.Tech, M.Tech) by recognised university. Eligible for all jobs (like Govt., Central, Promotions & incriments also). Contact : 90320 30145, 146.

AJT - 378748

డ్రైవర్లు కావలెను

కోమిట్ల యాత్రా జీని బస్ సర్వీసెస్ నెల్లూరు టౌన్ నందు పనిచేయుటకు హెవీ లైసెన్స్ గల డ్రైవర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సం.ప్ర.: **7799773031.**

AJR -6823

శ్రీజగత్ సాయి ఆశీస్సులతో

గురువు గారు ఆశీస్సులతో ఫ్రీ గా నరగోష్ఠి యంత్రంలు రాయబడును 21 మందికి వ్యాపారం అభివృద్ధి లేని వారికి కుటుంబ కలహాలతో బాధ పడేవారికి యంత్రాలు ఫ్రీగా ఇవ్వబడును. సం.ప్ర.: **99893 02988.**

AJR -386039

కావేరి పుష్కర యాత్రలు

1).శ్రీరంగం, త్రివేండ్రం, కన్యాకుమారి, రామేశ్వరం తేది. 08-09-17. 6రోజులు. టిక్కెట్ 1కి -5,999/-. 2).షిరిడి, కొల్హాపూర్, మహోర్(శక్తి పీఠాలు) 5 జ్యోతిర్లింగ క్షేత్రాలు. తేది.20-09-17. 10రోజులు టిక్కెట్ 1కి-10,999/- సం.ప్ర.: కె.వాసు.నెల్లూరు. సెల్: **9491340504.**

AJR -399555

పాపి కొండలు A/c బోటు

తే 12-08-2017 నెల్లూరు నుండి 2+2 హైటెక్ బస్సు ప్రయాణం 3 రోజులు పెద్ద కాకాణి, మంగళగిరి, కొల్లేటి కోట, పాపి కొండలు, అన్నవరం, తలుపులమ్మ లోవ, ద్వారపూడి, మొ. ఉ. కాఫీ, టి.ఫిన్, భోజన వసతులతో. సం.ప్ర.: **94406 91243.**

AJR -386025

కావేరినది పుష్కరాల యాత్ర

రామేశ్వరం 14-09-2017. 5 రోజులు. 12 క్షేత్రములు. 5,600/-. షిర్డి యాత్ర-8రోజులు. కాశీ యాత్ర- 14రోజులు. సం.ప్ర.: శ్రీ సరస్వతి ట్రావెల్స్. **సెల్ : 9949417238, 9949797907.**

AJR -277341

కావేరి పుష్కరాల బస్సు యాత్ర

మా స్పెషల్ బస్ యాత్ర తే.11-09-2017ది. 8రోజులు. టి.1కి. రూ.7,550/-.రామేశ్వరం, మున్నార్, అలెప్పి, కొచ్చిన్, త్రివేండ్రమ్, శ్రీరంగం. 3రోజులు. 21-09-17 టి.1కి. రూ.3,200/- సం.ప్ర.: బొబ్బల శేషయ్య. సెల్ : **9866527640.**

AJR -431

శ్రీ మధువర్షిణి మ్యారేజ్ బ్యూరో

■ **గత 15 సం॥ల నుండి అన్ని కులముల వారికి** నమ్మకంగా 1వ, 2వ వివాహ సంబందాలు కుదుర్చుచున్న సంస్థ. సంప్ర॥ తోట రవి నాయుడు(టీచర్), ఒంగోలు, **93921 92193**

AJO-381991

BUSINESS OFFER

● మీ ఇంట్లోనే ఉంటూ నెలకు రూ. 1000/- నుండి 1500/- ఎల్.ఈ.డి, పేపర్ ప్లేట్స్, క్యాండిల్, సాక్స్ మిషన్స్ మొ॥వివరాల కొరకు మీ పేరు అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్‌ప్రైజెస్ ఫోన్: 8510998157/315 AJH-11692

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

– మేనేజర్

30 ఏళ్ళగా పనిచేస్తున్నాం

చెప్పకుండా తొలగించారు!

- 28 రోజులుగా అధ్యాపకేతర సిబ్బంది నిరసన
- ఉదాసీనంగా జేబీ యాజమాన్యం
- పలు ప్రజాసంఘాల మద్దతు
- ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రకటన



నిరసన తెలుపుతున్న జేబీ యాజమాన్యం తొలగించిన అధ్యాపకేతర సిబ్బంది

కావలి(క్రైం): కావలి జవహర్ భారతి కళాశాలలో పనిచేస్తున్న 11 మంది బోధనేతర తాత్కాలిక సిబ్బందిని యాజమాన్యం నోటీసుకూడా ఇవ్వకుండానే నోటిమాటతో జూలై 1వ తేదీన విధులనుంచి తొలగించింది. దీనికి నిరసనగా 28 రోజులుగా కళాశాల రెక్టార్ గది ఎదుట బాధితులు బైఠాయించి దీక్షలు చేస్తున్నారు. అయినా యాజమాన్యం నుంచి స్పందన కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము 30 ఏళ్లుగా జవహర్‌భారతి కళాశాల ఉన్నతికి నామమాత్ర జీతాలతో ఎంతో సహనంతో సహకరించామని, కనికరంకూడ లేకుండా యాజమాన్యం తమను నిబంధనలకు విరుద్ధంగా విధుల నుంచి తొలగించిందని వారు వాపోయారు. గత నెల జీతం చెల్లించలేదని, కుటుంబాలు పస్తులుంటున్నాయన్నారు. ఉద్యోగాలు క్రమబద్ధీకరిస్తే ఆర్థికంగా నిలదొక్కుకుంటామన్న ఆశతో ఈ కళాశాలను నమ్ముకొని వెట్టి చేశామన్నారు. ఫలితంగా యాజమాన్యం ఇచ్చిన బహుమానం విధులనుంచి నిర్దయగా తొలగించడమేనని వారు తమ గోడు వెళ్లబోసుకున్నారు. కళాశాల యాజమాన్యం చేసిన తప్పును సరిదిద్దుకొని విధులలోకి తీసుకొని న్యాయమైన వేతనం ఇచ్చి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికీ స్పందించపోతే ఆందోళనను తీవ్రతరం చేయక తప్పదని వారు హెచ్చరించారు. సమస్యను లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా కళాశాల నిర్వాహకులను పిలిచి జూలైవేతనాలు చెల్లించాలని సూచించారని, జేబీ యాజమాన్యం మిన్నకుండిపోయిందని వారన్నారు.

బాధిత సిబ్బంది వివరాలు

ఉద్యోగి పేరు	ఉద్యోగం	అనుభవం (ఏళ్లలో)	వేతనం (రూ.లలో)
1. పీ మాధవ	లాబ్ అసిస్టెంట్	28	4800
2. ఎం .కృష్ణ	క్లర్క్	24	4100
3. ఎస్కే మూజాహిద్	లాబ్ అసిస్టెంట్	24	4100
4. టీ మాలకొండయ్య	క్లర్క్	19	3600
5. ఎన్.శ్రీనివాసులు	క్లర్క్	18	3500
6. ఆర్.మహీంద్ర	ఫ్యూన్	6	2000
7. ఎం శివప్రసాద్	లాబ్ అసిస్టెంట్	18	3500
8. కే శ్రీహరిరెడ్డి	లాబ్ అసిస్టెంట్	18	3500
9. ఎం.హరిప్రసాద్	లాబ్ అసిస్టెంట్	9	2700
10. బీ .సాయిబాబు	అటెండర్	12	3600
11.. ఎం.నాగరాజు	రికార్డు అసిస్టెంట్	14	7920



సిబ్బందిని విధులలోకి తీసుకోవాలి

జవభారతి కళాశాలలో 30 ఏళ్లుగా ఇచ్చింది పుచ్చుకొని పనిచేస్తున్న ఉద్యోగులను కనీసం నోటీసుకూడా ఇవ్వకుండా విధుల నుంచి తొలగించడం అన్యాయం. వారిని వెంటనే విధులలోకి తీసుకొని కనీస వేతనం అమలు చేయాలి. లేని పక్షంలో వారికి కార్మిక చట్ట ప్రకారం పరిహారమైనా చెల్లించాలి.

- కే .భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పీడీఎస్‌యూ.

● ఇంటర్వ్యూ



భూమి రికార్డుల సవరణలు వేగవంతం

వీఆర్వో హజరతయ్య

? : ల్యాండ్ ఆఫ్ ప్యూరిఫికేషన్ అంటే ఏమిటి.

! : భూమి హక్కు, అనుభవం, యజమాని, తరగతి, స్వభావం, తరగతి తదితర అంశాలకు సంబంధించి రికార్డులను సరిచేయడం.

? : భూ సమస్యల్లో ఎక్కువుగా కనిపించే అంశాలేంటి.

! : పేరు నమోదు కాకపోవడం, విస్తీర్ణంలో తేడా, తండ్రి పేరువద్ద శ్రీశ్రీ ఉండటం ఎక్కువుగా భూసమస్యల్లో కనిపించే అంశాలు.

? : ల్యాండ్ ఆఫ్ ప్యూరిఫికేషన్‌తో రైతుకు లాభమేంటి.

! : మాన్యువల్ రికార్డులను పరిశీలించి రైతు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఆన్‌లైన్ చేయడం వలన రైతు భూ సమస్యలు తొలగిపోతాయి.

? : రికార్డుల సవరణ ఎంతవరకు పూర్తయింది.

! : కలిగిరి రెవెన్యూ-40%, పెద్దఅన్నలూరు రెవెన్యూ-60% మేర సవరణలు పూర్తయ్యాయి.

? : లక్ష్యం ఎప్పటికి పూర్తవుతుంది.

! : ఆగస్టు నెలాఖరుకి నూరు శాతం పూర్తవుతుంది.

- కలిగిరి

సినిమా గైడ్

కావలి

మానస :	నక్షత్రం
లత ఏ/సీ : వార్‌ఫర్‌ది ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్	
స్రవంతి:	దర్శకుడు
ఎస్వీ వెంకటేశ్వర	ఫిదా

జగన్ దిష్టిబొమ్మ దహనం



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నేతలు

కావలి: సీఎం చంద్రబాబును నడిరోడ్డులో కాల్చి చంపాలని వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ శనివారం కావలి ఉదయగిరి వంతెన కూడలిలో ట్రంకురోడ్డుపై ఆయన దిష్టిబొమ్మను టీఎన్ఎస్ఎఫ్ నాయకులు దహనం చేసారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షనేత జగన్ ఇలా మాట్లాడటం ఆయన మానిసిక పరిసిథ్తి బాగా లేనట్టుందన్నారు. అలాంటి వ్యక్తిని వెంటనే అరెస్ట్‌చేసి ఆయనపై కేసు నమోదు చేయాలన్నారు. సీఎంనే చంపాలంటున్న జగన్ ఇక సామాన్య ప్రజలను వదిలిపెడతాడన్న భరోసా లేదన్నారు. ఈయన అధికారంలోకి వస్తే ప్రజల ప్రాణాలకు రక్షణ కరువన్నారు. మానసికస్థితి సరిగాలేని జగన్‌కు అవసరమైన బోనును టీఎన్ఎస్ఎఫ్ అందచేస్తుందన్నారు. ట్రంకు రోడ్డుపై రాస్తారోకో చేసిన అనంతరం ఆందోళనకారులు దిష్టిబొమ్మను దహనం చేస్తున్నపుడు అక్కడకు చేరుకున్న రెండో పట్టణ ఎస్ఐ వెంకటేశ్వరరాజు దానికి ప్రక్కకు లాగివేసి రాకపోకలు క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దార్ల శివకుమార్, సునీల్ చౌదరి, సాయి, శెట్టిపల్లి మనోహర్, జాషువా, వెంకటేష్, తేజ, కరీం తదితరలు పాల్గొన్నారు.

బాధిత సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి

కావలి(క్రైం): కావలి జవహర్‌భారతి కళాశాలలో విధులనుంచి తొలగించిన బోధనేతర సిబ్బందిని వెంటనే విధులలోకి తీసుకొని కనీసవేతనాన్ని ఇవ్వాలని కోరుతూ న్యాయపోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో భక్తవత్సలరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. సమస్యను ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలన్నారు. విశ్వోదయ సంస్థల అధీనంలోని 100 ఎకరాల ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించాలని కోరారు. విశ్వోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నడుపుతున్న ఇంజనీరింగ్ కళాశాలల నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు గాలికొదిలేశారని, జవహర్‌భారతి డిగ్రీ కళాశాలకు నాక్ గుర్తింపుతో వస్తున్న యూజీసీ నిధులు యాజమాన్యం స్వాహా చేస్తోందని, విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయపోరాట కమిటీ కన్వీనర్ కే భాస్కర్, కో-కన్వీనర్ పసుపులేటి పెంచలయ్య, సభ్యులు డేగా సత్యం, మాలకొండారెడ్డి, జేబీ కళాశాలలో విధుల నుంచి తొలగింపబడిన సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై అవగాహన

కావలిటౌన్: జేబీ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కల ఆవశ్యకత-విద్యార్థుల పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పీ భాస్కర్ పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం మొక్కలు నాటడంలో ఎన్ఎస్ఎస్ ఆవశ్యకత, ఆశయాలు గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలని, గ్రామీణులకు పరిశుభ్రత, పచ్చదనం, ఆరోగ్య సంరక్షణపై అవ గాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు ఎం. వెంకటేశ్వర్లు, పీ సుబ్రహ్మణ్యం నాయుడు, కృష్ణప్రసాద్, జ్యోతిశ్రీ, పీడీలు ఆర్ మాల్యాద్రి, ప్రసాద్‌రెడ్డి, మణికంఠ, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు టీడీపీ పెద్దపీట : బీఎంఆర్

కావలిరూరల్: మత్స్యకారులకు, బీసీలకు టీడీపీ ప్రభుత్వంలో పెద్దపీట వేసిందని, వారి అభివృద్ధి కోసం అనేక పథకాలు సీఎం చంద్రబాబు ప్రవేశపడుతున్నారని సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. కావలి ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో శనివారం ఆక్వా రైతులకు సాగు అనుమతి పత్రాలు పంపిణీ, బోటు డ్రైవర్లకు శిక్షణ పొందినట్టు ధ్రువీకరణల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా బీఎమ్మార్ మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో రూ. 60 కోట్ల ఉన్న మత్స్యకార బడ్జెట్‌ను రూ. 332 కోట్లకు పెంచిందన్నారు. 2019 నాటికి కావలి నియోజకవర్గంలో ఎక్కా ఇళ్ళ నిర్మాణం పూర్తవుతుందన్నారు. కావలి మండలంలో మత్స్యకారుల రక్షణ కోసం 11 మల్టీపర్పస్ తుపాన్ షెల్టర్లు నిర్మిస్తారన్నారు.

ప్రజా సేవకే రాజకీయాల్లోకి వచ్చా

తాను ప్రజా సేవ చేయాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని మస్తాన్‌రావు తెలిపారు. కల్తీ మద్యం పాపం ఎవరిదో ప్రజలకు తెలుసన్నారు. అనంతరం 529 మంది ఆక్వా రైతులకు 887 ఎకరాల భూమికి సాగు అనుమతి పత్రాలు, 500 మంది బోటు డ్రైవర్లకు శిక్షణ ధ్రువీకరణలు ఆయన పంపిణీ చేశారు. మత్స్యకారులు మస్తాన్‌రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాలిశెట్టి, పాలడుగు రంగారావు, ఆర్డీవో ఐ. భక్తవత్సలరెడ్డి, మత్స్యకార జేడీ సాల్మన్‌రాజ్, ఏడీ సత్యనారాయణ, ఎంపెడ్ అధికారి నందకిశోర్, ఎఫ్‌డీవో ప్రసాద్, జడ్పీటీసీ పెంచలమ్మ, ఎంపీపీ పర్రి మహేశ్వరి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వాయిల శీనుబాబు, తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీడీవో ఎల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



సాగు పత్రాలను పంపిణీ చేస్తున్న బీఎంఆర్

'బెల్ట్' నిర్మూలనకు ప్రజాప్రతినిధులు సహకరించాలి

జలదంకి: మద్యం బెల్ట్ దుకాణాల నిర్మూలనకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని కావలి ఇన్‌చార్జ్ ఎక్సైజ్ సీఐ రామారావు తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ వంటేరు హైమావతి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఎంపీడీవో రవీంద్ర శాఖల వారీగా మండల అధికారులు చేపడుతున్న పథకాల అభివృద్ధి గురించి సభకు తెలిపారు. ఇన్‌చార్జ్ ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ జలదంకి మండలంలో ఐదు ప్రభుత్వ మద్యం లైసెన్స్ దుకాణాలు మాత్రమే ఉన్నాయని వీటిలో మాత్రమే మద్యం అమ్మకాలు ఎక్సైజ్ శాఖ నిభంధనల మేరకు సమయపాలన పాటిస్తూ ఎంఆర్‌పీకి విక్రయిస్తారన్నారు. జలదంకి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అనీల్‌కుమార్, ట్రాన్స్‌కో ఏఈ రాముడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మదర్‌సా అలీ, వ్యవసాయాధికారిణి లక్ష్మి, పీఆర్‌ఏఈ శ్రీనివాసులు తదితరులు మండలంలో తమ శాఖల పరిధిలో జరుగుతున్న పనులను సభ ముందుంచారు. ట్రాన్స్‌కో ఏఈ మాట్లాడుతూ తాగునీటి సరఫరాకు విద్యుత్ కనక్షన్ వెంటనే ఇస్తామన్నారు. పాతపంపుసెట్లు ఇస్తే తక్కువ విద్యుత్‌తో పనిచేసే పంపుసెట్లు రైతులకు పంపిణీ చేస్తామన్నారు. దోమల నియంత్రణ, సీజనల్‌వ్యాధుల నివారణ గురించి వైద్యాధికారి అనీల్‌కుమార్ వివరించారు. ముఖ్య అతిథిగా జడ్పీటీసీ సభ్యురాలు మేదరమెట్ల శివలీల, ఇన్‌చార్జ్ తహసీల్దార్ జాన్‌ప్రభాకర్, కోఆప్షన్ సభ్యుడు ఖాజారంతుల్లా, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎక్సైజ్ సీఐ రామారావు

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

కొండాపురం: ఎన్నో ఏళ్లుగా కోరుతున్న ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని, అందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ చేసట్టిన రిలేదీక్షలు శనివారానికి 17వ రోజుకు చేరాయి. వర్గీకరణ బిల్లును పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టకుండా ప్రభుత్వాలు జాగు చేస్తున్నాయని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే అఖిలపక్షం ఏర్పాటుచేసి వర్గీకరణ చేసేందుకు తీర్మానం చేయాలని వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో గుంతగాని కోటేశ్వరరావు, బంకా ఆనందరావు, జడమాల్యాద్రి, తిరుపతి, కే.కిషోర్, బంకా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వైద్యపరీక్షలు

అల్లూరు : పశు సంవర్ధక దినోత్సవం సందర్భంగా మండలంలోని బీరంగుంటలో పశువైద్యాధికారి యశోధర ఆధ్వర్యంలో శనివారం పశు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 73 పశువులకు టీకాలు వేశారు. గర్భకోశ శ్యాధులు, దూడలకు నట్టల నివారణ పరీక్షలు చేశారు. యశోధర మాట్లాడుతూ ప్రతీనెలా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా బీరంగుంటలో శిబిరాన్ని నిర్వహించామన్నారు. స్థానిక పశువులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు రైతులకు సూచిస్తున్నామన్నారు. శింగపేటలో నిర్వహించిన శిబిరంలో ఇస్కపల్లి పశువైద్యాధికారి సుజని పశువులను పరీక్షించారు. ఈ శిబిరాలను ఏడీ ఎం మాలకొండయ్య పర్యవేక్షించారు..

ఎట్టకేలకు చౌకదుకాణం ప్రారంభం

జలదంకి: స్థానిక నెహ్రూనగర్ గిరిజనకాలనీలో కొత్తగా మంజూరైన చౌకదుకాణాన్ని శనివారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ జాన్‌ప్రభాకర్ ప్రాంభించారు. అనంతరం డీలర్ చలంచర్ల కార్డుదారులకు సరుకులు పంపిణీ చేశారు. ఇప్పటివరకు గిరిజనులు మూడు కిలోమీటర్లు కాలినడకన జలదంకి వచ్చి సరుకులు తీసుకెళ్ళేవారు. వీరు కొన్నేళ్లుగా కాలనీలో చౌకదుకాణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చారు. ఆ విజ్ఞప్తి మేరకు ప్రారంభించిన కొత్త దుకాణం నెంబరు 33 నుంచి అప్పారావుతోట గిరిజన సంఘం, టంకంవారిపాలెం, నాగిరెడ్డిపాలెం గ్రామాల కార్డుదారులకు సరుకులు పంపిణీ చేస్తారని ఇన్‌చార్జ్ తహసీల్దార్ జాన్‌ప్రభాకర్ తెలిపారు. ఈ దుకాణంలో 507 కార్డులున్నాయి.రు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో కృష్ణయ్య పాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి

జలదంకి: జలదంకి గ్రామ రెవెన్యూ సహాయకుడు రామతోటి చిన్నయ్య(60) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ జాన్‌ప్రభాకర్, వీఆర్‌వో కృష్ణయ్య, వీఆర్‌ఏలు శనివారం చిన్నయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు జాన్ ప్రభాకర్ అందించారు.

విద్యార్థులకు ఖగోళశాస్త్ర పరిచయం

కావలి: కావలి రూరల్ మండలం ఒట్టూరులోని ఏపీ మోడల్ స్కూల్‌లో శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఖగోళశాస్త్ర పరిచయ కార్యక్రమం జరిగింది. శాస్త్రవేత్త కృష్ణస్వామి విశ్వం ఆవిర్భావం అందులో జరిగే మార్పులను వివరించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నాయకులు ఎన్‌జె వర్మ, కే. సుబ్బయ్య, స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎం. షీల, తదితరులు పాల్గొన్నారు.

కర్రతుమ్మ చెట్ల వేలం

కలిగిరి: కలిగిరి పంచాయతీ పరిధిలోని పెద్దచెరువులోని కర్రతుమ్మచెట్లకు శనివారం పంచాయతీ కార్యాలయంలో కావలి డివిజన్ అధికారి ఎన్ శ్రీనివాసరావు వేలం నిర్వహించారు. పెద్దచెరువులోని 5165 తుమ్మచెట్లకు పంచయతీ అధికారులు రూ.13,06,381లతో వేలం ప్రారంభించగా ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన గుంజి శ్రీనివాసరావు రూ.16.90లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పాలూరి మాల్యాద్రిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెలుగోటి మధు, పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విక్టర్, వార్డు మెంబర్లు వేమనారాయణ, ఖాజామొహిద్దీన్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడు ఎంపికపై సంబరాలు

బిట్రగుంట: భారత ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికైన సందర్భంగా శనివారం బీజేపీ, టీడీపీ నేతలు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచారు. రాష్ట్ర కిసాన్ మోర్చ నేత జనార్ధన్‌రావు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వాసీగా ఏబీవీపీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగానే కాకుండా కేంద్రమంత్రిగా పనిచేసిన సింహపురి ముద్దుబిడ్డ వెంకయ్యనాయుడు దేశ ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం తెలుగుజాతి గర్వించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకలు గుర్రం వెంకటేశ్వర్లు, చక్రవర్తి, గన్నవరం వేణుగోపాల్, మాలేపాటి నాగేశ్వరరావు, దొడ్ల అంజయ్యయాదవ్, పాశం రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

తమ్ముళ్లకు శాంతి ప్రసాదించు గణేశా

బిట్రగుంట: నంద్యాలలో జగన్మోహన్‌రెడ్డికి ప్రజాదరణ చూసి మతి భ్రమించిన తెలుగు తముళకు సహనం, శాంతి ప్రసాదించాలని విజయగణపతిని వేడుకుంటూ వైసీపీ మండల నేతలు శనివారం పూజలు చేశారు. బోగోలు మేజర్ పంచాయతీలో వైసీపీ నేతలు మద్దెబోయిన వీరరఘు, పర్రి సులోచనమ్మల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ చక్రపాణిరెడ్డి రాజీనామా ప్రజల్లో జగన్‌కు ఉన్న ఆదరణ చూసి టీడీపీ నేతలు అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మేకల శ్రీనివాసులు, మద్దెబోయిన పద్మ, నాటకరాణి రమణమ్మ, పెంచలయ్య, రమణయ్య, అంకులయ్య, రామచంద్రారెడ్డి, వినోద్, సాల్మన్‌రాజ్, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు శిశువుకు శ్రేష్ఠం


అల్లూరులో మాట్లాడుతున్న సుజాత


జలదంకి ర్యాలీలో అధికారులు, తదితరులు

అల్లూరు : తల్లిపాలు శిశువుకు శేష్ఠమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం అల్లూరు, ఇస్కపల్లి పంచాయతీల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తల్లిపాలు శిశువుకు పట్టించడం వల్ల ఆరోగ్యంగా ఎదుగుతుందన్నారు. ఈ విషయమై అవగాహనలేని వారు నిర్లక్ష్యం వహించడంతో శిశువుల్లో రోగనిరోధక శక్తి తగ్గి ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం రుక్మిణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నార్తుమోపూరు మండలంలోని నార్తుమోపూరు పంచాయతీలో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. సూపర్‌వైజర్ ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో ప్రగతినగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యం, పౌష్టికాహారం విలువలను వివరించారు. బాలింతలు అనుసరించాల్సిన పద్ధతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నీరజ, మంజుల, మేరీ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: జలదంకిలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో గర్బిణిలు, బాలింతలకు తల్లిపాలు విశిష్ఠత గురించి ఇన్‌చార్జ్ తహసీల్దార్ జాన్‌ప్రభాకర్, ఎంపీడీవో రవీంద్ర, సూపర్‌వైజర్లు రిజ్వానా, జ్యోతిలక్ష్మి, వైద్యసిబ్బంది వివరించారు. ముర్రుపాలు బిడ్డకు పట్టిస్తే కలిగే లాభాలను తల్లులకు తెలిపారు. పుట్టిన బిడ్డకు ఆరుమాసాలు తప్పకుండా తల్లిపాలు పట్టించాలని సూచించారు. ఇది బిడ్డకు తల్లికి ఆరోగ్యకరమన్నారు.

నిబంధనల మేరకు పరిహారం : ఆర్డీవో


ఆర్డీవోతో మాట్లాడుతున్న బాధితులు


కావలి: ప్రభుత్వ నిబంధనల మేరకు ఆర్వోబీ నిర్మాణంలో ఆస్తులు కోల్పోతున్న బాధితులకు పరిహారం చెల్లిస్తామని కావలి ఆర్డీవో ఐ. భక్త వత్సలరెడ్డి పేర్కొన్నారు. కావలి పెదపవని రోడ్డులో నిర్మిస్తున్న ఆర్వోబీ స్థలాలు, ఇళ్లు, దుకాణాలు కోల్పోయే వ్యక్తులతో వారి హక్కులు, సమస్యలపై శనివారం ఆయన విచారణ చేపట్టారు. అయితే బాధితులు సక్రమంగా నోటీసులు ఇవ్వలేదని పరిహారం తక్కువుగా ఇచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఆ కొద్ది నగదుతో ఎలా బతకాలని ఆర్డీవోకు ఏకరువుపెట్టారు. ఆర్డీవో స్పందిస్తూ పరిహారం చెల్లింపు విషయంలో ఆందోళన అనవసరమని ప్రభుత్వ నిబంధనల మేరకు స్థానిక మార్కెట్ విలువ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ విలువలతో నిర్ధారించి పరిహారం ఇస్తారన్నారు. ఒక వేళ తక్కువుగా వచ్చిందని భావిస్తే ఉన్నతాధిరులకు అపీలు చేసుకొని తగిన ఆధారాలతో పొందే అవకాశం ఉందన్నారు. అవసరమైన స్థలాన్ని గుర్తించి మార్కింగ్ చేసిన ప్రకారం యజమానులకు నోటీసులు అందజేశామన్నారు. ఆ నోటీసుల ప్రకారం యజమానుల పేర్లలో తప్పులుగాని, హక్కులలో పొరబాట్లుగాని గుర్తించిన స్థలంలో తేడాలుగాని ఉంటే సరిచేసి హక్కులు నిర్ధారించేందుకే ఈ విచారణ చేపట్టామని ఆర్డీవో తెలిపారు. నిబంధనల ప్రకారం ఆ ప్రాంతం నివాసయోగ్యంగా మున్సిపల్ రికార్డుల్లో నమోదైందని, దాని ప్రకారం పరిహారం చెల్లిస్తే నష్టపోతామని, వాస్తవాలు తెలుసుకుని పరిహారం ఇవ్వాలని బాధితులు ఆర్డీవోను కోరారు.

జగన్ భాష మార్చుకోవాలి : టీడీపీ

కొండాపురం: జగన్ భాష మార్చుకోవాలని కావలి మార్కెటింగ్ కమిటీమాజీ వైస్ చైర్మన్ జీ. నరసింహులు హితవు పలికారు. శనివారం కొండాపురంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి అహరహం కృషిచేస్తు న్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అనంతపురం జిల్లాలో జరిగిన సభలో కాల్చండి, చంపండి అని ప్రతిపక్ష నేత జగన్ అనడం దారుణం అన్నారు. అక్రమ సంపాదన కేసులో ప్రధాన ముద్దాయిగా జైలు జీవితం అనుభవించిన జగన్ ముఖ్యమంత్రి కావాలని కంటున్నకలలు కల్లలు అవుతాయన్నారు. టీడీపీ మండల కన్వీనర్ బొట్లగుంట హరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లినేని అవినీతికి పాల్పడ్డాడని ప్రతిపక్షాలు అనడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు. పసుపు సాగుచేసిన రైతుల విజ్ఞప్తిమేరకు ఉదయగిరిలో ఏర్పాటు చేసినకొనుగోలు కేంద్రంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టమని కలెక్టర్‌ను మొదట కోరింది బొల్లినేని వెంకటరామారావేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ అధికారుల సూచనల మేరకు రైతులు చేశారని అమాయకులయిన రైతులపై తప్పుడు కేసులు పెట్టి వేధించడం సరికాదన్నారు. పసుపు ఎక్కడ నుంచి ఇక్కడకు తరలించారు, దీనివెనుక ఎవరున్నారు అన్న విషయాలపై విచారణ జరిపించినట్టయితే అసలు దోషులు ఎవరో తేలుతుందని ఆయనన్నారు. ఫైబర్ చెక్‌డ్యాంల నిర్మాణాన్ని ప్రజలు వద్దంటున్నారని ప్రతిపక్షాలు అనడం వారి మానసిక పరిపక్వతకు నిదర్శనమన్నారు. భవిష్యత్తు నీటి అవసరాలు కేవలం ఫైబర్ చెక్‌డ్యాంల వల్లనే సాధ్యమవుతుందని, భూగర్భ జల మట్టం పెరిగి బోర్లు, బావులు జలకళలాడుతాయని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రబాబు నాయుడు, పీ.రమేష్,వీ.వెంకటేశ్వర్లు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కామధేనువు'కు నీరు ఇవ్వాల్సిందే..

కొండాపురం: మండలంలోని చింతలదేవిలోని జాతీయ కామధేను పథకానికి రాళ్లపాడు రిజర్వాయరు నుంచి నీరు సరఫరా చేయాల్సిందేనని ఐడీసీ జేఎమ్‌డీ కే .వెంకటేశ్వర్లు అన్నారు. రిజర్వాయరు నుంచి నీరు పైప్‌లైన్‌ద్వారా తరలించేందుకు రూ. 8 కోట్లతో నేకునాంపేటవద్ద ఇటీవల ఎమ్మెల్యే బొల్లినేని ఆధ్వర్యంలో అధికారులు శంకుస్థాపన చేశారు. నీరు ఇవ్వరాదని రిజర్వాయరుకు చెందిన సాగునీటి సంఘ అధ్యక్షుడు, రైతు నాయకులు ఆ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు శనివారం శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని పరిశీలించేందుకు వచ్చారు. మండలానికి చెందిన టీడీపీ నాయకులు అక్కడకు చేరుకొని కామధేను పథకంద్వారా రాష్ట్రానికి జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చిందని పశువులకు నీరు అందించాలన్న నిర్మాణాన్ని అడ్డుకోవద్దని రిజర్వాయరు సాగునీటి సంఘనాయకులను కోరారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ పశువుల తాగునీటి అవసరాలకు రిజర్వాయరు నుంచి కేవలం ఐదునెలలపాటు 8 ఎమ్‌సీఎఫ్‌టీల నీరు, అనగా కేవలం 56 ఎకరాల వరిపంటకు సరిపడే నీరు తరలిస్తారన్నారు. ప్రభుత్వం నుంచి అన్నీ అనుమతులు మంజూరై టెండరు ప్రక్రియ ముగిసిందని నిర్మాణం తప్పనిసరిగా జరగాలన్నారు. సోమశిల ఉత్తరకాలువ నుంచి రాళ్ళపాడు రిజర్వాయరుకు 1.5 టీఎమ్‌సీల నీరు సరఫరాకు అనుమతులు వచ్చాయని మరో టీఎమ్‌సీ వస్తే సమస్యలు తీరుతాయని రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో కలసి నీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో మాట్లాడాలని రైతునాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఐడీసీ ఎస్‌ఈ చిన్నశివారెడ్డి, ఈఈ వై.వీ రావు, డీఈ వేణుగోపాల్, నాయకులు బీ.హరిబాబు, జీ. నరసింహులు, పోలినేని రమేష్, తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఇరిగేషన్ అధికారులు

ఓపెన్ వర్సిటీలో సెమిస్టర్ విధానానికి శ్రీకారం

● ఈ విద్యా సంవత్సరం నుంచే... ● నేడు ప్రవేశ పరీక్ష

● దరఖాస్తు చేసుకోపోయినా రాయొచ్చు

● అంబేద్కర్ వర్సిటీ ఏడీ విజయకృష్ణారెడ్డి



నెల్లూరు (క్యాంపస్): అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఓపెన్ యూనివర్సిటీ)లో ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఆ విశ్వవిద్యాలయం విద్యార్థి సేవా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎల్ విజయకృష్ణారెడ్డి తెలిపారు. నెల్లూరులోని సర్వోదయ కళాశాలలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. సాధారణ డిగ్రీ పరీక్షలను సెమిస్టర్ విధానంలో నిర్వహిస్తున్నామన్నారు. దేశంలోనే సార్వత్రిక విశ్వవిద్యాలయాల్లో సెమిస్టర్ విధానాన్ని తమ వర్సిటీయే తొలుత ప్రవేశ పెడుతోందని చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలు కాపాడం కోసమే సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.

ప్రవేశ పరీక్షకు హాజరుకండి

ఓపెన్ వర్సిటీలో ప్రవేశానికి ఆదివారం ఉదయం 10గంటల నుంచి పరీక్ష జరుగుతుందని, 18 ఏళ్ల నిండిన వారు ఇప్పటికే దరఖాస్తు చేసుకోకున్నా హాజరు కావచ్చని తెలిపారు. వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుతో ఉదయం 9గంటలకు సర్వోదయ కళాశాల వద్దకు రావాలని కోరారు. అడ్మిషన్ల గడువును ఈనెల 24వ తేదీకి పొడిగించామని చెప్పారు. పదో తరగతి పూర్తి చేసిన అనంతరం రెండు సంవత్సరాల కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారు డిగ్రీ అడ్మిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. బీఈడీ, డీఈడీ స్పెషల్ కోర్సులలోనూ అడ్మిషన్లకు ఆదివారం పరీక్ష జరుగుతుందన్నారు.

'పసుపు' నిందితుల కోసం గాలింపు ముమ్మరం

● పోలీసుల అదుపులో ముగ్గురు

ఉదయగిరి: పసుపు కొనుగోలు దందాలో క్రిమినల్ కేసులు నమోదైన నేతల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. దుత్తలూరు మండలానికి చెందిన ముగ్గురిని ఇప్పటికే అదుపులోకి తీసుకుని రహస్యంగా విచారిస్తున్నట్లు సమాచారం. మిగిలిన వారిని కూడా పట్టుకునేందుకు చర్యలు తీవ్రం చేయడంతో కేసులు నమోదైన నేతలు అజ్ఞాతంలోకి జారుకున్నారు. వీరి ఆచూకీ కోసం ఆయా నేతల బంధువుల నుంచి సమాచారాన్ని రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ దందాలో 40 మందికి పైగా నిందితులుగా గుర్తించిన విషయం తెలిసిందే. ఇందులో కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ నాయకులు సూత్రధారులు కాగా, అధికారులు పాత్రధారులుగా ఉన్నారు. వీరందరూ కలిసి రూ.14 కోట్లకుపైగా అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. పోలీసులు ఇప్పటికే మార్క్‌ఫెడ్ అధికారులు, సిబ్బంది, వీఆర్వోలు, క్వాలిటీ కంట్రోల్ అధికారులను విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. పసుపు దందాలో సూత్రధారులుగా వ్యవహరించిన 17 మంది నేతలపై క్రిమినల్ కేసుల నమోదయ్యాయి. వారిని రెండు రోజుల్లో అరెస్టు చేయాలని ఉన్నతాధికారుల నుంచి స్థానిక పోలీసులకు ఆదేశాలు అందినట్లు తెలియడంతో, నిందితులందరూ అజ్ఞాతంలోకి జారుకున్నారు.

రైలు పట్టాలపై మృతదేహం

సూళ్లూరుపేట: రైలు పట్టాలపై ఓ గుర్తుతెలియని మృతదేహాన్ని రైల్వే పోలీసులు కనుగొన్నారు. రైల్వే పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ జానకిరామ్ తెలిపిన వివరాల మేరకు స్థానిక రైల్వేగేట్ సమీపం 81/3739 కిలోమీటరు వద్ద సుమారు 35 ఏళ్ల వ్యక్తి మృతదేహం పట్టాలపై పడి ఉందని సమాచారం అందడంతో ఘటనాస్థలాన్ని పరిశీలించామన్నారు. మృతదేహం పూర్తిగా నుజ్జునుజ్జు అయిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. చనిపోయిన వ్యక్తి ఒంటిపై బూడిదరంగు చొక్కా, దూరంగా తెల్లటి పంచెఉందని అంతకు మించి ఎటువంటి ఆధారాలు దొరకలేదని ఆయన తెలిపారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు.

తేలు కాటుతో యువకుడి మృతి

కలిగిరి: మండలంలోని వీర్నకొల్లు గ్రామంలో శుక్రవారం రాత్రి లెక్కల వెంకటేశ్వర్లు(33) మృతి చెందాడు. పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా ఇతన్ని తేలు కుట్టింది. స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు బాధితుడిని వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మళ్లీ... క్రికెట్ బుకీల వేట

● పోలీసుల అదుపులో వైసీపీ నేత బిరదవోలు

● పరారీలో 27 మంది బెట్టింగ్ రాయుళ్లు, బుకీలు

నెల్లూరు, ఆంధ్రజ్యోతి ప్రతినిధి : జిల్లాలోని క్రికెట్ బెట్టింగ్‌లు, బుకీల కోసం మళ్లీ పోలీసుల వేట మొదలైంది. నెల్లూరు నగర పోలీసులు శనివారం వైసీపీ నేత బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బుకీలుగా ఉన్న బ్రహ్మానాయుడు, శరత్‌చంద్ర, కొండూరు అనిల్‌లతోపాటు మరో 27 మంది కోసం గాలిస్తున్నారు. రెండు రోజుల క్రితం 115 మంది బుకీలు, బెట్టింగ్‌రాయుళ్లను అరెస్టు చూపిన ఎస్పీ పీహెచ్ రామకృష్ణ రెండో దశ విచారణకు సిద్ధమయ్యారు. దీంతో మళ్లీ క్రికెట్ బుకీలు, బెట్టింగ్‌రాయుళ్లలో వణుకు మొదలైంది. జిల్లాలో కొనసాగుతున్న క్రికెట్ బెట్టింగ్‌లు పూర్తిగా అరికట్టే దిశగా అడుగులు వేస్తున్న ఎస్పీ 15 రోజులపాటు విచారణలు సాగించి జాతీయ క్రికెట్ బుకీలు, కృష్ణసింగ్‌తోపాటు మరో ఏనిమిది మందిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సహాయ బుకీలు, 21 మంది పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లు మరో 85 మందిని అరెస్టు చూపి రూ.44 లక్షలు, 220 గ్రాముల బంగారం, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, బెట్టింగ్ పరికరాలు, కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఇంతటిలో బెట్టింగ్‌రాయుళ్ల వ్యవహారాలు సర్దుమణిగిందని అందరూ అనుకుంటుండగా, ఆ రోజే ఎస్పీ మరో 27 మంది బుకీలు, బెట్టింగ్ రాయుళ్ల పరారీలో ఉన్నారని, ఎవరిని వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రధాన బుకీలుగా ఉన్న బ్రహ్మానాయుడు, శరత్‌చంద్ర, కొండూరు అనిల్ కోసం ఇప్పటికే పోలీసులు గాలిస్తున్నారు. పోలీసు అధికారులుగా పని చేసిన వారితో పరిచయాలు, బెట్టింగ్ రాయుళ్లు, బుకీలతో ఉన్న సన్నిహితం తదితర అంశాలపై బిరదవోలు నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఓ ముఖ్య నేత అనుచరుడిగా ఉన్న బిరదవోలును అదుపులోకి తీసుకోవడం వైసీపీలో కలకలం రేగుతోంది. పూర్తి స్థాయిలో క్రికెట్ బెట్టింగ్‌లను అరికట్టే దిశగా అడుగులు వేస్తున్న ఎస్పీ మరికొందరి అరెస్టులు తప్పవన్న సంకేతాలు ఇస్తున్నారు. దీంతో బుకీలు, బెట్టింగ్ రాయుళ్లలో మళ్లీ వణుకు మొదలైంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

కొనసాగుతున్న ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్

నెల్లూరు(క్యాంపస్): నగరంలోని నూతన జడ్పీ హాల్‌లో జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం కూడ యథావిధిగా కొనసాగింది. మధ్యాహ్నం 1.30 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఎస్‌జీటీలో 1-500 నెంబర్ వరకు హాజరయ్యారు. కౌన్సెలింగ్ ప్రారంభమైన మొదట్లో ప్రత్యేక కేటగిరి, మెడికల్ అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ పరిశీలన అధికారి భార్గవ్ సర్టిఫికెట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమం రాత్రి వరకు సాగింది. మూలాపేటలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీ ఉర్దూ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.



సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న భార్గవ్

నూతన షెడ్యూల్ వివరాలు : కౌన్సెలింగ్ ప్రారంభ సమయంలో డీఈవో ప్రకటించిన షెడ్యూల్‌లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ఆదివారం జడ్పీ కార్యాలయంలో ఉదయం ఎస్‌జీటీ 501 నుంచి 800 నెంబరు వరకు, మధ్యాహ్నం 801 నుంచి 1100 నెంబరు వరకు, బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్నం పీఈటీ (ఎల్‌బీ) 1 నుంచి 179 నెంబరు వరకు, పీఈటీ (ప్రభుత్వ) 1 నుంచి 6 నెంబరు వరకు కౌన్సెలింగ్ జరుగుతోంది. 7వ తేదీ జడ్పీ కార్యాలయంలో ఉదయం ఎస్‌జీటీ 1,101 నుంచి 1,450 నెంబరు వరకు, మధ్యాహ్నం 1,451 నుంచి 1,800ల వరకు కౌన్సెలింగ్ జరుగుతోంది. బాలికోన్నత పాఠశాలలో ఉదయం ఎల్‌పీ(ఎల్‌బీ) ఉర్దూ, ఎల్‌పీ ఉర్దూ(ప్రభుత్వ), ఎల్‌పీ హిందీ (ప్రభుత్వ), ఎల్‌పీ హిందీ(ఎల్‌బీ) 1 నుంచి 150 నెంబరు వరకు, మధ్యాహ్నం ఎల్‌పీ హిందీ(ఎల్‌బీ) 151 నుంచి 259 నెంబరు వరకు కౌన్సెలింగ్ జరుగుతోంది. 8వ తేదీ జడ్పీ కార్యాలయంలో ఉదయం ఎస్‌జీటీ 1,801 నుంచి 2,200 నెంబరు వరకు, మధ్యాహ్నం 2,201 నుంచి 2,600 నెంబరు వరకు, బాలికోన్నత పాఠశాలలో ఉదయం ఎల్‌పీ తెలుగు (ప్రభుత్వ) 1 నుంచి 9 నెంబరు వరకు, ఎల్‌పీ తెలుగు (ఎల్‌బీ) 1 నుంచి 200 వరకు, మధ్యాహ్నం ఎల్‌పీ తెలుగు(ఎల్‌బీ) 201 నుంచి 432 వరకు కౌన్సెలింగ్ జరుగుతోంది. 9వ తేదీ జడ్పీ కార్యాలయంలో ఉదయం 2,601 నుంచి 3,100 నెంబరు వరకు, మధ్యాహ్నం 3,101 నుంచి 3,529 నెంబరు వరకు కౌన్సెలింగ్ జరుగుతోంది.

ముగిసిన పదోన్నతుల కౌన్సెలింగ్

నెల్లూరు(క్యాంపస్): నగరంలోని డీఈవో కార్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న పీఈటీ, ల్యాంగ్వేజ్ పండిట్ల పదోన్నతుల ప్రక్రియ శనివారం రాత్రి ముగిసింది. శుక్రవారం రాత్రికి పలు నిరసనల మధ్య అర్హులైన ఉపాధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ముగిసింది. ఉదయం 6 గంటల సమయానికి తుది జాబితాను డీఈవో వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. శనివారం ఉదయం 10గంటల కల్లా పదోన్నతుల కౌన్సెలింగ్ ప్రారంభం అవుతుందని భావించిన సాయంత్రానికి కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈ కౌన్సెలింగ్ రాత్రి 8 గంటల వరకు సాగింది. 48 మంది పీఈటీలకు పీడీలుగానూ, ఆరుగురు ఉర్దూ పండిట్‌లకు, 3 సంస్కృతం, 15 హిందీ, 53 మంది తెలుగు పండిట్‌లకు ఎస్‌ఏలుగా పదోన్నతులు కల్పించారు.

రేపు క్యారమ్స్ జిల్లా జట్ల ఎంపిక

నెల్లూరు (క్యాంపస్) : అంతర్ జిల్లాల క్యారమ్స్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక సోమవారం జరుగుతుందని జిల్లా క్యారమ్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్త్రీలు, పురుషులు, వెటరన్ క్రీడాకారులకు ఆ రోజు ఉదయం 10గంటలకు నెల్లూరులోని బీఈడీ కళాశాల వెనుక ఉన్న క్యారమ్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఎంపికలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల వారు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ ఎంపికల్లో ప్రతిభ చూపిన వారు త్వరలో జరిగే అంతర్ జిల్లాల పురుషులు, స్త్రీలు, వెటరన్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు 9494493555 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

జాతీయ రహదారిపై వృద్ధుడి మృతి

నాయుడుపేటరూరల్: నాయుడుపేట మండలం అన్నమేడు క్రాస్‌రోడ్డు జాతీయ రహదారి డివైడర్‌పై గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెంది ఉన్నట్లు శనివారం రాత్రి స్థానికులు గుర్తించి ఎస్ఐ రవి నాయక్‌కు సమాచారం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. డివైడర్లపైన ఉన్న పూలచెట్ల కింద మృతదేహం పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు ఎస్ఐకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సుమారు 65 సంవత్సరాలు కలిగి తెల్లచొక్కా, గోధుమకలర్ పంచె ధరించి ఉండగా మృతుడికి ఒక కన్ను తెల్లపొరతో ఉంది. మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వెంకటగిరి: వెంకటగిరి-గూడూరు మార్గంలోని వెంకటగిరి అమ్మపాళెం రోడ్డ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. డక్కిలి మండలం నాగోలుకు చెందిన ఏకొల్లు శ్రీనివాసులు, జయమ్మ బాలాయపల్లి మండలం నిండలి గ్రామంలోని తమ బంధువుల ఇంటికి మోటర్ బైక్‌పై వెళ్లారు. అక్కడ పని ముగించుకొని తిరిగి నాగోలుకు వెళ్లడానికి బయలుదేరిన వీరితో నిండలికి చెందిన చెంచయ్య, నరేష్ కలవడంతో నలుగురూ ఒక బైక్‌పై వస్తుండగా అమ్మపాళెం రోడ్డు వద్ద తిరుపతి నుంచి నెల్లూరు వైపు వెళుతున్న లారీ మోటర్ బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలాయపల్లి మండలం నిండలికి చెందిన ఏకొల్లు శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందగా అదే గ్రామానికి చెందిన జయమ్మకు, నిండలికి చెందిన చెంచయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. మోటార్ బైక్‌లో వస్తున్న మరోవ్యక్తి నరేష్ సంఘటనా స్థలం నుంచి పరారయ్యాడు. సంఘటనా స్థలాని చేరుకున్న సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కొండప్ప నాయుడు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి లారీ డ్రైవర్ కోటేశ్వరరావును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



శ్రీనివాసులు మృతదేహం

వేమాలమ్మ ఆలయంలో చోరీ

చిల్లకూరు: మండలంలోని మోమిడి గ్రామంలోని వేమాలమ్మ ఆలయంలో శనివారం వేకువజామున చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఆలయం తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించి సవర విలువ చేసే అమ్మవారి మంగళసూత్రాలు, ఆలయంలోని హుండీని అపహరించుకు వెళ్లారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : భారత ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యానాయుడు ఎన్నికవడంతో శనివారం నెల్లూరులో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. పార్టీ కార్యాలయం వద్ద భారీగా బాణసంచా కాల్చి ప్రజలకు స్వీట్లు, చాకెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులురెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యక్తి ఉపరాష్ట్రపతిగా ఎంపికవడం జిల్లా ప్రజలందరికి గర్వకారణమన్నారు. ఉపరాష్ట్రపతి అయినా వెంకయ్య నాయుడు మనసంతా నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిపైనే ఉంటుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పీ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నుంచి ఢిల్లీ వరకు వెంకయ్యానాయుడి ప్రస్థానం అసామాన్యమైనది చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షుడు మండ్ల ఈశ్వరయ్య, నాయకులు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, కోటేశ్వరమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే ట్రంకురోడ్డులోనూ బాణసంచా కాల్చి పార్టీ శ్రేణులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.



బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకుంటున్న నాయకులు



ట్రంకురోడ్డులో బాణసంచా కాల్చుతున్న అభిమానులు

డాక్టర్ కాలేషా సస్పెన్షన్ రద్దు చేయాల్సిందే!



విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న వైద్యులు

- జీజీహెచ్‌లో సేవలు నిలిపివేసిన డాక్టర్లు
- ఇబ్బందులు పడిన అత్యవసర రోగులు
- నేను పిలుపు ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా సేవలు బంద్
- ఏపీ వైద్యుల సంఘం రాష్ట్ర కో- కన్వీనర్ శ్రీనివాసన్
- విచారణ జరిపి కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలి
- పరిశీలించిన జేసీ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నెల్లూరు (వైద్యం) : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రముఖ సివిల్ సర్జన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాలేషాను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ వైద్యులు, వైద్య విద్యార్థులు శనివారం వైద్య చికిత్సలను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ తీవ్ర పదజాలంతో అధికారులపై విరుచుకుపడ్డారు. డాక్టర్ కాలేషాను వెంటనే విధుల్లోకి తీసుకుని సస్పెన్షన్ ఉత్తర్వులను ఉప సంహరించుకోవాలని వైద్య శాఖను హెచ్చరించారు. 'నేను పిలిపిస్తే రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలు కుంటుపడతాయి. జూనియర్ డాక్టర్లు సమ్మెకు దిగే పరిస్థితికి వస్తుంద'ని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా అన్నీ శాఖల్లో అక్రమాలు చోటుచేసుకుంటుంటే వైద్య శాఖపై దృష్టి పెట్టడం సరికాదన్నారు. సర్వజన ఆసుపత్రి నూతన భవనాలు ప్రారంభించి 3 నెలలు పూర్తయినా ఇంతవరకు వాటిని వినియోగంలోకి తేలేదన్నారు. దీనికి కలెక్టర్ వైఫల్యమే కారణమని, కలెక్టర్‌పై విచారణ జరిపి ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తనకు అడిషనల్ ఎస్పీ కేడర్ ఉందని, డాక్టర్లపై చర్యలు తీసుకోవాలంటే ముందుగా తనను దాటి వెళ్లాలని ప్రభుత్వానికి సవాలు విసిరారు. వైద్యునిపై విచారణ చేయాలంటే వైద్య శాఖ మాత్రమే చేయాలని, రెవెన్యూ శాఖకు ఏమి సంబంధమని ప్రశ్నించారు. జూన్ 16న కలువాయికి చెందిన సుబ్బరాయుడు మృతికి డాక్టర్ కాలేషా కారణమనడంలో వాస్తవం లేదన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించారని చెప్పారు. ఈ నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులను ఎత్తివేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ఖాళీగా ఉన్న డాక్టర్ చాంబర్

జేసీ పరిశీలన

జాయింట్ కలెక్టర్ ఏ.ఎం.డి.ఇంతియాజ్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చి పరిశీలించారు. వైద్యాధికారులను కలిసి సమీక్షించారు. కొందరు వైద్యులు ఆందోళనలో పాల్గొంటున్న దృష్ట్యా రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రోగులకు ఇబ్బంది లేకుండా అవసరమైన వైద్యులనుఅందుబాటులో ఉంచుతున్నామన్నారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. కొందరు వైద్యులు ప్రస్తుతం ఆసుపత్రిలో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. ఆయన దాదాపు రెండు గంటలపాటు ఆసుపత్రిలోనే ఉండి అధికారులకు పలు సూచనలు చేశారు. వైద్యుల ఆందోళనకు సంబంధించి ఆయన మాట్లాడుతూ కలెక్టర్‌తో వైద్యులు చర్చించి పరిష్కరించు కోవాలన్నారు.

రోగుల అవస్థలు

ఇదిలాఉంటే కొందరు వైద్యులు ఆందోళనలో పాల్గొనడంతో ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందలేని పరిస్థితి ఏర్పడింది. జనరల్ మెడిసన్, కంటి విభాగం, తదితర విభాగాలలో కొందరు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందిపాలయ్యారు. జిల్లాలోని దూరప్రాంతాల నుంచి వచ్చిన ఎంతో మంది వ్యాధిగ్రస్తులు వైద్యులు అందుబాటులో లేక వెనుదిరగాల్సిన పరిస్థితి వచ్చింది. అత్యవసర రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.



పరిస్థితిపై వైద్యాధికారులతో చర్చిస్తున్న జేసీ ఇంతియాజ్

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st floor, Sri Narayana Bhawan, Sai Baba Street,
Dabagardens, Visakhapatnam-530020.

Case No. OA. 68 /2017

Between :
City Union Bank, Nellore Branch,
Rep by its Branch Manager, Nellore District ...APPLICANT
And
1. M/s Roshan Style, Rep by Shaik Mastan Sharif
2. Shaik Mastan Sharif
3. Sk Shabeli Parveen
4. Shaik Abdul Rahiman
5. M/s Waiz Trading Centre ... DEFENDANTS

To,
1. **M/s Roshan Styles, a proprietorship concern, rep by its Proprietor Shaik Mastan Sharif S/o Sk Hussian,** a residing at opp to Town Hall, Trunk Road, Nellore.
4. **Shaik Abdul Rahiman S/o Sk Hussain,** aged 40 years, residing at D.No.27/1/56, Near Masque, Balaji Nagar, Nellore.
5. **M/ s Waiz Trading center, a proprietorship concern, rep by its proprietor Smt Sk Shafeli Parveen,** residing at 18/614, Big Bazar, Nellore.

SUMMONS BY WAY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELEIF PRAYED FOR SHOULD NOT BE GRANTED

1.WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 a.m.** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **14-08-2017** to answer the claim.
2. You are directed to collect the OA COPY AND annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/ Advocate duly instructed.
5. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 7th day of July' 2017.

Authorized Officer to issue Summons



అక్కచెల్లెళ్ల అనుబంధం శాశ్వతం

అక్కచెల్లెళ్ల అను బంధం శాశ్వతం. అమ్మనాన్నల తరువాత ఆ అనుబంధాన్ని ఆనందంగా పంచుకునేం దుకు వారికంటే ఎవరూ ఉండరు. మా ఇంట్లో అక్కచె ల్లెళ్లందరం పెళ్లిళ్లై వేర్వేరు ప్రాంతాల్లో ప్రాంతాల్లో ఉన్నాం. అయి తేనేం, పండు గలు, ఇతర ఫంక్షన్లకు తప్పకుండా కలుస్తాం. మనస్ఫూర్తిగా మాట్లోడుకోగలం. అనందంగా స్నేహితులులా ఆట లాడుకోగలం. గంతులేయగలం. ఆనంద డోలికల్లో తేలియాడగలం. అక్కచెల్లెళ్ల మధ్య ఆనందాన్ని ఎంత వర్ణించినా తక్కువగానే ఉంటుంది.

- లావణ్యవేణి, డీఆర్‌డీఏ పీడీ

నాయుడుపేట రాజగోపాలపురంలోని శేషం కృష్ణమూర్తి, మస్తానమ్మలకు మునిమోహన్ రావు, మునిగోపీలు ఇద్దరు కుమారులు. మునిమోహన్‌రావుకు 1993లో చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి మండలం గంగలపూడికి చెందిన జ్యోతితో వివాహమైంది. మునిగోపికి నెల్లూరులోని వేదాయపాళెంకు చెందిన విజయలక్ష్మితో 1996లో వివాహమైంది. ఈ ఇద్దరు తోడికోడళ్లు అత్తామామలతో కలసి ఉమ్మడి కుటుంబంలా జీవిస్తున్నారు. అన్నాతమ్ము ళ్లిద్దరూ సొంత వర్క్‌షాపు నిర్వహిస్తుండగా, విజయలక్ష్మి, జ్యోతిలు ఇంట్లో పనులు చేస్తూ ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. సొంత అక్కాచెల్లెళ్ల వీరు అందరికీ ఆద ర్శంగా నిలుస్తున్నారు.

- నాయుడుపేట

తోడికోడళ్లు అయినా..



నెల్లూరు (బీవీనగర్)

జాతీయ సోదరీమణుల దినోత్సవం.. ప్రపంచానికే ప్రత్యేకం. దీని గురించి కొంతమంది వేదాంత పండితులు తమ గ్రంథాల్లో సోదరీమణుల ప్రత్యేకతను రాసుకు న్నారు. అయితే ఎక్కువగా స్నేహితుల దినోత్సవం మాత్రమే తెలిసిన ప్రజలకు సిస్టర్స్ డే గురించి పెద్దగా తెలియదు. కొంతకాలంగా మాత్రమే ఇది వెలుగులోకి వచ్చింది. ప్రపంచంలో అందరికంటే మనల్ని ఎక్కువగా అర్థం చేసుకునేది సోదరి ఒక్కటే. తోబుట్టువుల మధ్య అపార్థాలు ఉన్నా వాళ్ల గుండెలోతుల్లో ప్రేమానురాగాలు కలిగి ఉంటారు. అయితే ఆ ప్రేమను కొన్ని సందర్భాల్లో వ్యక్తం చేయలేరు కనుక వారి మధ్య ఉండే అపార్థాలు తొలగించుకోవడానికి, తమ బంధాలను చిగురింపచేసు కునేందుకు ఈ సిస్టర్స్‌డే వేదికగా మారింది.

● సోదరి ప్రేమను చెప్పే కథలెన్నో..

సోదరి ప్రేమను చెప్పే ఎన్నో కథలు చరిత్రలో ఉన్నా యి. కానీ వాటికి పెద్ద ప్రాధాన్యం ఇవ్వలేదు. కానీ నేడు తిరిగి ఈ కథలకు జీవం పోస్తున్నారు. జియో అనే విశ్వ



ప్రేమలో స్వచ్ఛత..

అనురాగం.. ఆప్యాయత

యువరాణిని ఆమె తల్లిదండ్రులు ఒక గదికే పరిమితం చేశారు. ఆమెకు ఈ విశ్వంలోనే అత్యంత ఇష్టమైన ప్రదేశం తన గదే. ఈ గది లోనే ఆమె పార్టీలు చేసుకునేది. ఎన్నో బొమ్మలతో ఈసులాడేది. నక్షత్రా లతో మాట్లాడేది. అయితే ఒకరోజు ఆమె తల్లిదండ్రులు వచ్చి నీకొక సోదరి పుట్టిందని, ఆమె కూడా నీతోపాటే ఈ గదిలోనే ఉం టుందని చెప్పి చిన్నారిని అక్కడ వదిలి వెళ్లిపోయారు. అప్పటి నుం చి జియోలో మార్పులొచ్చాయి. సోదరే తన ప్రపంచమైపోయింది. గదిలో పార్టీలు లేవు, బొమ్మలతో, నక్షత్రాలతో మాటలు లేవు. సోదరితోనే అన్నీ.. ఈ ప్రపంచమే తనకు సోదరిగా మారిపోయింది. అంతటి గొప్ప సిస్టర్స్‌గా వీళ్ల కీర్తి గడించారు. దీంతో పాటు మరో కథ కూడా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఒక రాజ్యంలో ఇద్దరు కవల సోదరీమణులు ఉండగా వారిలో పెద్ద సోదరి సైన్స్‌ను, ప్రకృతిని ప్రేమిస్తుండగా చెల్లెలు మాత్రం మంత్ర గత్తెగా మారుతుంది. తన చేష్టలతో అక్కను తీవ్ర ఇబ్బందులు పెట్టేది. కానీ అక్క మాత్రం ఓర్పుతో తన అపారమైన ప్రేమను చెల్లిపై చూపించేది. ఒక సందర్భంలో చెల్లి ప్రమాదంలో ఇరుక్కోవడంతో అక్క తన ప్రాణాలను పణంగా పెట్టి చెల్లిని కాపాడుతుంది. అప్పటికి తన తప్పు ను తెలుసుకుని సిస్టర్స్ డే రోజున అక్కక దగ్గరవుతుంది. ఇలా అక్క ప్రాధాన్యతను తెలియచేసే కథలెన్నో నేడు అందబాటులోకి వచ్చాయి.

● అప్యాయతకు ప్రతిరూపం

ఇప్పటి వరకు కేవలం సోదరుల కోసమే రాఖీ పండుగ చేసుకునే సోదరులు సిస్టర్స్ డే రోజున తన సోదరికి ఒక బహుమతిని అం దించి ప్రేమానురాగాలు పంచే ఒక చక్కనైన వేదిక ఈ రోజు. గతంలో సోదరులు తమ సందేహాలను, అనుమానాలను అక్కలను అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకునేవారు. కానీ నేడు ఈ ఆప్యాయతలు కనుమరుగైపోయాయి. తిరిగి వాటిని పొందేందుకు, సోదరికి ప్రేమను అందించేందుకు ఉన్న ఈ దినోత్సవంలో సోదరి మనసుకు నచ్చే వస్తువునిచ్చి శుభాకాంక్షలు తెలపండి. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందాన్ని పొందండి. ఒక్కరోజు కలిసి భోజనం చేయండి. ఏడాది మొత్తం ఈ తీయని జ్ఞాపకంతో సంతోషకరమైన జీవితం గడపండి.

● రక్తసంబంధానికి ప్రతిరూపం సోదరి ● ఎన్ని కష్టాలున్నా తోడునీడగా.. ● నేడు సిస్టర్స్ డే!

హోరాహోరిగా..

● రసవత్తరంగా వాలీబాల్ పోటీలు

● సెమిఫైనల్స్‌కు కర్నూలు, కడప బాలురు, కడప, నెల్లూరు బాలికలు

ఓజిలి: అంతరాష్ట్ర మిని చాంపియన్‌షిప్ వాలీబాల్ పోటీలు శనివారం రసవత్తరంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఓజిలికి సమీపంలోని శివంతి ఆదిత్యన్ స్పోర్ట్స్ అకాడమి వేదికైంది. అండర్-14 విభాగంలో జరగుతున్న ఈ మిని చాంపియన్‌షిప్ పోటీలలో శనివారం కృష్ణ, ప్రకాశం జిల్లాల మధ్య బాలుర విభాగంలో పోటీ ఆసక్తిగా జరిగింది. అదే విధంగా గుంటూరు, విజయనగరం జిల్లా మధ్య కూడా పోటీ ఉత్కంఠంగా జరిగింది. ఇరు జట్లు అత్యంత ప్రతిభకనపరిచి మ్యాచ్‌పై పట్టు సాధించాయి. చివరికి ఆ పోటీలలో కృష్ణ, గుంటూరు జట్లు విజయం సాధించాయి.

పోటీలను తిలకించిన డీఎస్‌డీవో : శివంతి ఆదిత్యన్ స్పోర్ట్స్ అకాడమీలో శనివారం జరిగిన మినీ చాంపియన్‌షిప్ పోటీలను పలువురు అధికారులు, నిర్వాహకులు, నాయకులు ఆసక్తిగా తిలకించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సీహెచ్ రమణయ్య, అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఏ రమణారావు, త్రైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి నాగేశ్వరరావు, బీచ్‌వాలీబాల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ విజయమోహన్‌రెడ్డి పలువురు నాయకులు వాలీబాల్ పోటీలను తిలకించారు.

సెమీఫైనల్స్‌కు చేరిన జట్లు : ఏపీ అంతర్‌జిల్లా మిని చాంపియన్‌షిప్ అండర్-14 వాలీబాల్ క్రీడలలో పోటీపడుతున్న జట్లలో బాలుర విభాగంలో కర్నూలు, గుంటూరు, వైఎస్‌ఆర్ కడప, విజయనగం జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. అదేవిధంగా బాలికల విభాగం నుంచి నెల్లూరు, కృష్ణ, వైఎస్‌ఆర్ కడప, ప్రకాశం జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఈజట్లలో ఆదివారం బాలుర విభాగం నుంచి మొదటి సెమీఫైనల్స్‌లో కర్నూలు గుంటూరు జట్టుతో, రెండవ సెమీఫైనల్స్‌లో వైఎస్‌ఆర్ కడప జట్టు విజయనగరం తో తలపడ నున్నాయి. అదేవిధంగా బాలికల విభాగం నుంచి మొదటి సెమీ ఫైనల్స్‌లో నెల్లూరు కృష్ణ జట్టుతో, రెండవ సెమీఫైనల్స్‌లో వైఎస్‌ఆర్ కడప ప్రకాశం జట్టుతో తలపడనున్నాయి. వీటిలో గెలుపొందిన రెండు జట్లు ఆదివారం మధ్యాహ్నం ఫైనల్స్‌లో తలపడనున్నాయి.

హోరాహోరీగా తలపడిన శ్రీకాకుళం-నెలూర్లు బాలికల జట్టు



యాదవ కార్పొరేషన్ ఏర్పాటు తథ్యం : బీఎంఆర్


కావలిటౌన్: యాదవ కార్పొరేషన్ ఏర్పాటు జరిగి తీరుతుందని సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు స్పష్టం చేశారు. అఖిల మిత్ర యాదవ సమాజ్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఎదురుగా యాదవ కార్పొషన్ సాధన దీక్ష జరిగింది. యాదవ సమాజ్ రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు సమాది వెంకటకృష్ణయాదవ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా బీద మస్తాన్‌రావు మాట్లాడారు. వెనుకబడిన కులాలను గుర్తించింది టీడీపీ అని, యాదవుల అభ్యున్నతికి సీఎం కట్టుబడి ఉన్నారన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవించే యాదవులు ప్రత్యేక కార్పొరేషన్ కోరడం న్యాయబద్ధమే అన్నారు. దీనికి ఎస్సీలు, బీసీలు, ఇతర వర్గాలు మద్దతు పలకడం హర్షణీయమన్నారు.



మాట్లాడుతున్న బీద మస్తాన్‌రావు

నిరుద్యోగ భృతికి గ్రీన్ సిగ్నల్

యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు సీఎం కసరత్తు చేస్తున్నారని బీఎంఆర్ తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చడం శుభపరిణామమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ భరత్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో బీసీల జనాభా ఎక్కువగా ఉందని ప్రదాని మోదీ వారి అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సమాధి కృష్ణ మాట్లాడుతూ కులాల వారీగా యాదవులకు న్యాయం జరగడం లేదన్నారు. నాయకులు అమరా వేదగిరి, జ్యోతి బాబు రావు, ,ఆత్మకూరి బ్రహ్మయ్య, పోట్లూరి శ్రీనివాసులు, ఆత్మకూరి నాగరాజు, దీక్షకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు మర్రి వేణుగోపాల్‌యాదవ్, నక్కా కృష్ణ, గుండ్లపల్లి భరత్, శ్రీనివాస్, యనమల శ్రీనివాసులు, బ్రహ్మానందం, పద్మ, కమల్ తదితరులు పాల్గొన్నారు.





చవటపాళెంలో రామాలయం





శ్రీరామపురంలో నిర్మించిన సిమెంటు రోడ్లు, స్మారక స్థూపం



వెంకయ్యనాయుడు ఉన్న ఇల్లు

వెంకయ్య.. మా బంగారయ్య

పల్లె రుణం తీర్చుకున్నాడు!

పల్లెలను పట్టణాలుగా చేసి చూపాడు!

'నాయుడు' స్వగ్రామంలో బంధుమిత్రుల మనోగతం

దేశానికి రాజు అయినా తల్లికి బిడ్డే. తల్లిలాంటి పుట్టిన ఊరును (జన్మభూమి) రుణం తీర్చుకోవడంతో ఆ జన్మకు సార్ధకత చేకూరినట్టే. భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ముప్పవరపు వెంకయ్యనాయుడు పల్లె రుణం తీర్చుకుని ఎందరికో ఆదర్శంగా నిలిచారు. పుట్టిన చవటపాళెం, పెరిగిన శ్రీరామపురం పల్లెలను పట్టణాలుగా చేసి చూపారు. ఆలయ పునఃనిర్మాణంతోపాటు సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసి చూపారు. కేంద్రమంత్రి హోదాలో ఎన్నో సార్లు తనతోపాటు సహచార మంత్రి వర్గాన్ని ఆ గ్రామాలకు తీసుకెళ్లారు. అలాంటి వ్యక్తి నేడు దేశ అత్యున్నత రెండో పదవి ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడంపై ఆ రెండు పల్లెల జనం సంబరపడుతున్నారు. వెంకయ్యనాయుడు బంధువులు, స్నేహితులను పలకరించినప్పుడు వారు ఏమన్నారంటే...

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

తల్లిదీవెన ఫలించింది

వరుసగా ఇద్దరు ఆడ బిడ్డలు పుట్టారు. వంశోధారకుడు లేడనే కొరత రంగయ్యనాయుడు, రమణమ్మలకు ఉండేది. వెంకయ్యనాయుడు పుట్టిన తరువాత ఆ కొరత ఆ కుటుంబానికి తీరింది. పుట్టిన బిడ్డను చూసి రమణమ్మ నా బిడ్డ బిట్రగుంట శ్రీ వెంకటేశ్వరస్వామిలా వెలుగొందుతాడని చెప్పేది. తల్లిదీవెనే నిజమై నేడు వెంకయ్య ఆ స్వామి లా పేరు ప్రఖ్యాతలు గడించాడు. పుట్టిన ఊరు చవటపాళెం, అమ్మమ్మ ఊరు శ్రీరామపురం మరువకుండా చిన్న తనంలో ఇక్కడ కొద్ది రోజులు, అక్కడ కొద్ది రోజులు గడిపేవాడు. చదువుకునే సమయంలోనే జై ఆంధ్రా ఉద్యమంలో ఎమర్జన్సీ రావడం వెంకయ్యను జైల్లో పెట్టారు. లా చదివిన వెంకయ్యకు 21 ఏళ్ల వయసులోనే ఉషను ఇచ్చి వివాహం చేశారు. తల్లినే తొలి గురువుగా భావించి తల్లి దీవెనను నిజం చేయాలని నడవడమే వెంకయ్య ఈ స్థాయికి చేరుకున్నాడని అనుకుంటా. తల్లిలేని ప్రేమను తన బిడ్డ దీపాను చూసుకుంటూ మురిసిపోయేవాడు. రాజకీయాల్లోకి వచ్చిన తరువాత కూడా గ్రామాన్ని విస్మరించలేదు. సంక్రాంతి, ఉగాది వచ్చినా గ్రామస్థులతో కలిసి పండుగలు చేసుకుని సంబర పడేవాడు. గ్రామానికి అవసరమైన రోడ్లు, సిమెంటు రోడ్లు, తాగునీటి కోసం నీటి పథకం ఏర్పాటు చేసి గ్రామ ప్రజల కష్టాలు తీర్చాడు. రామాలయాన్ని పునఃనిర్మించి గాలి గోపురంతో ఇటీవలే ప్రారంభించారు. అమ్మానాన్నలు రంగయ్యనాయుడు, రమణమ్మల స్మారకార్థం గ్రామంలో స్థలం కొని ఓ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు మాకు ఒక భయం పట్టుకుంది. ఉపరాష్ట్రపతి పదవితో వెంకయ్య మాకంతా దూరమవుతాడని చెబుతున్నారు. మా బిడ్డ వస్తాడో లేదో అన్న బాధ కూడా ఉంది.



- లంకెపల్లి మనోహరమ్మ, వెంకయ్య మేనత్త, చవటపాళెం

పల్లెలను పట్టణాలుగా చేశారు

చవటపాళెంలో పుట్టిన వెంకయ్యతో పల్లెలను పట్టణాలుగా మార్చారు. మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించారు. అమ్మ చిన్న తనంలో చనిపోవడంతో మేనమామల ఆలనా పాలనలో పెరిగినా పుట్టిన చవటపాళెం, పెరిగిన శ్రీరామపురంలను సమానంగా అభివృద్ధి చేసి చూపారు. పసి వయసులో వాగ్ధాటి చూసి ఎంతో గొప్పవాడు అవుతాడని ఊహించినట్లే అంచెలంచెలుగా ఎదిగి మా అభివృద్ధికి ఎంతో సహకరించారు. వాడు సొంత లాభం కోసం.. ప్రజల కోసమే పని చేసే వ్యక్తిగా అందరూ చెప్పుకుంటుంటే ఎంతో ఆనందమేస్తోంది. సెలవులకు ఇంటికి వచ్చినప్పుడు గ్రామ యువకులతో కలిసి ఎంతో సరదాగా గడిపేవాడు. బిడ్డ పుట్టినప్పుడే వాడి నడవడికే పెద్దవాడు అవుతాడని చెప్పచ్చున్నట్లుగా నిజంగా వెంకయ్యనాయుడే రుజువు చేశారు.



- కటారి మస్తానమ్మ, చవటపాళెం

క్రమశిక్షణకు మారు పేరు...

చిన్నతనంలోనే వెంకయ్యలో క్రమశిక్షణ చూశాం. బీఏ డిగ్రీని వీఆర్ కాలేజీలో చదివేటప్పుడు మెట్రిక్యులేషన్ చదివేవాడిని. ఇద్దరం ఒకే రూమ్‌లో ఉండే వారం. తెల్లవారక ముందే వెంకయ్య నిద్ర లేచి క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవాడు. ఆ తరువాతే దైనందిన కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. కబడ్డీ అంటే ఎంతో ఇష్టం. ఈ ఆట ఆడేందుకు జట్టుగా కొందరు విద్యార్థులకు తోడుగా ఉండేవాడు. అప్పుడే నాయకత్వ లక్షణాలు కనిపించేవి. గ్రామానికి వచ్చినప్పుడు కూడా సొంత పల్లెకు ఏదో చేయాలన్న ఆలోచనతో నడిచేవాడు.



- కటారి వెంకటసుబ్బయ్య, చవటపాళెం (స్నేహితుడు)

మా వద్దే పెరిగాడు

వెంకయ్య తండ్రి రంగయ్యనాయుడు కుటుంబం చాలా పెద్దది. చిన్న తనంలో తల్లి చనిపోవడంతో నలుగురు మేనమామలు తీసుకువచ్చి పెంచారు. వెంకయ్యనాయుడు వయసు కన్నా చిన్న వయసు అయినా చివరి మేనమామ శ్రీహరినాయుడు సతీమణి కావడంతో వెంకయ్యకు చిన్నమేనత్తను అయ్యాను. చిన్న మస్తాన్‌నాయుడు సహకారం వెంకయ్యకు ఉంది. పెరిగిన ఊరును మరవకుండా గ్రామంలో రోడ్లు, తాగునీటి వసతి, కమ్యూనిటీ హాలు వంటివి నిర్మించి ఇచ్చారు. శ్రీరామపురాన్ని దత్తత తీసుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మా మనసుల్లో స్థానం సంపాదించాడు.



- అల్లూరు అన్నపూర్ణమ్మ, శ్రీరామపురం

చవటపాళెంలో సంబరాలు

వెంకటాచలం : ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా ఆయన స్వగామం వెంకటాచలం మండలం చవటపాళెంలో శనివారం రాత్రి సంబరాలు జరిగాయి. అధికారిక ప్రకటన వెలువడగానే నాయుడు అత్త లంకేపల్లి మనోహరమ్మ ఇంట్లో కేకు కట్ చేసి, అందరికీ పంచెపెట్టారు. గ్రామస్థులు బాణసంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా నాయుడు అమ్మమ్మ గ్రామమైన శ్రీరామపురంలో బీజేపీ మండల అధ్యక్షుడు అల్లూరు ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం రంగులు చల్లుకుని ఆనందాన్ని పంచుకున్నారు. తమ గ్రామంలో పుట్టి పెరిగిన వెంకయ్యను ఉపరాష్ట్రపతి పదవి వరించడం తమ అదృష్టమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

రేపు వీఆర్సీ మైదానంలో వెంకయ్య అభినందన సభ

నెల్లూరు (క్యాంపస్) : భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికై నెల్లూరుకు విచ్చేయుచ్చున్న సింహపురి ముద్దుబిడ్డ ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆత్మీయ అభినందన సభ సోమవారం నెల్లూరులోని వీఆర్సీ మైదానంలో జరుగుతుందని, రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు అతీతంగా ప్రజలు తరలిరావాలని ఆత్మీయ అభినందన కమిటీ సభ్యుడు, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని వీఆర్సీ మైదానంలో శనివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చవటపాళెం గ్రామం నుంచి ఢిల్లీ వరకు ఎదిగిన గొప్ప వ్యక్తి వెంకయ్య నాయుడు అని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ వెంకయ్యనాయుడు సోమవారం సాయంత్రం 3.30 నిమిషాలకు తిరుపతి నుంచి హెలీక్యాప్టర్ ద్వారా నెల్లూరులోని పోలీసు కవాతు మైదానికి చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి విద్యార్థులతో వీఆర్సీ మైదానం వరకు భారీ ర్యాలీ సాగుతుందని చెప్పారు. ఈ ర్యాలీలో 1500 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తారన్నారు. కమిటీ సభ్యుడు మైథిలి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసు మైదానం నుంచి సాగే ర్యాలీలో పలు కళాశాలలు, పాఠశాలల నుంచి వేలాది మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. వీఆర్సీ మైదానంలో మొత్తం 12వేల మంది కోసం కుర్చీలు ఏర్పాటు చేశామని, మరో మూడు వేల మంది నిలబడి అభినందన సభ చూసే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. మైదానం ప్రధాన గేటు నుంచి పాస్‌లు పొందిన వారు మాత్రమే హాజరు కావాలని, ప్రజలు మైదానం వెనుక వైపు ఉన్న గేటు, టౌన్‌హాలును ఆనుకుని ఉన్న గేటు ద్వారా రావాలని కోరారు. కమిటీ సభ్యులు మాత్రమే వెంకయ్య నాయుడును సన్మానిస్తారని, భద్రత దృష్ట్యా ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. అనంతరం వీఆర్సీ మైదానంలో ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య విద్యా సంస్థల చైర్మన్ కృష్ణారెడ్డి, తుంగా శివ ప్రభాత్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, ఈ సభకు ఉపాధ్యాయులందరూ తరలిరావాలని తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ మాలకొండయ్య ఓ ప్రకటనలో కోరారు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్


రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్జె కౌంటీని యుషు నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝూంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాడలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్ల ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహానీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకోనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.


అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష




ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వాసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.

తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చి అండ్ డెవలెప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంక్‌లు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

స్మృతి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ
ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక



డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని ఆజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి


మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్

మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్,



మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.

చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలీ, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.
● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి అరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: **పరిశ్రమ సామర్థ్యం:** గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు

What was the time taken by car..


QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   (1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465
2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   (1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894
3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
   (1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45
4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
   (1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785
5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   (1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	P	Q
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
   (1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
   (5) None of these
7. What was the time taken by Car Q on Wednesday?
   (1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
   (5) None of these
8. What was the average time taken by Car P in all the five days?
   (1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
   (5) None of these
9. What was the average distance travelled by Car P and Q on Thursday?
   (1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
   (5) None of these
10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
   (1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
   (5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
   (1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220
12. 50 44 52 80 134 220 ?
   (1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324
13. 1115 608 355 229 166.5 ?
   (1) 134.50 (2) 135 (3) 135.30
   (4) 135.75 (5) None of these
14. 220 219 223 196 212 (?)
   (1) 138 (2) 87 (3) 127 (4) 327
   (5) None of these
15. 62 74 98 134 182 ?
   (1) 232 (2) 233 (3) 222 (4) 223
   (5) None of these
16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
   (1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
   (5) None of these
17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
   (1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
   (5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
   (1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
   (3) 12 litres/min (4) 16 litres/min
   (5) $\frac{27}{2}$ litres/min

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
   $\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? \approx 60$
   $\Rightarrow 175 - 320 + ? = 60$
   $\Rightarrow ? = 320 + 60 - 175 = 205$
2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
   $\Rightarrow ? \approx 7839 \div \frac{7}{100} \times 880 + 618$
   $= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
   $= 127.25 + 618 = 745.25 \approx 744$
3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
   $\approx 50 \times 27 \div 30 = 45$
4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
   $\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
   $= \frac{1}{7}(6785 + 996.44)$
   $= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$
5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
   $\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
   $\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
   $\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.
7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.
8. (2) Required average
   $= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
   $= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.
9. (4) Required average
   $= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km
10. (2) Required difference
   $= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
   16 37 75 140 **247** 416
   +21 +38 +65 +107 +169
   +17 +27 +42 +62
   +10 +15 +20
12. (1) The number series is :
   $1^3 + 7^2 = 50$
   $2^3 + 6^2 = 44$
   $3^3 + 5^2 = 52$
   $4^3 + 4^2 = 80$
   $5^3 + 3^2 = 134$
   $6^3 + 2^2 = 220$
   $7^3 + 1^2 = \mathbf{344}$
13. (4) The number series is :
   1115 608 355 229 166.5 **135.75**
   –507 –253 –126 –62.5 –30.75
   +254 +127 +63.5 +31.75
14. (2) The number series is :
   $220 + (1)^3 = 219$
   $219 + (2)^3 = 223$
   $223 + (-3)^3 = 196$
   $196 + (4)^3 = 212$
   $212 + (-5)^3 = \mathbf{87}$
15. (5) The number series is :
   62 + 12 = 74
   74 + (12 × 2) = 98
   98 + (12 × 3) = 134
   134 + (12 × 4) = 182
   182 + (12 × 5) = **242**
16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
   ∴ Amount of milk = 40 litre & water = 16 litre
   He replaces 21 litre milk and water mixture.
   Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
   New amount of milk = (40 – 15) = 25 litre
   New amount of water = (16 – 6) = 10 litre
   He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
   Amount of milk added = 9 litre
   Amount of water added = 6 litre
   Amount of honey added = 6 litre
   New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
   It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
   Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
   So, 34 : (16 + ak): (6 + bk) = 17: 9 : 4 = 34 : 18 : 8
   $\Rightarrow ak = 2$ litre & $bk = 2$ litre
   $\Rightarrow a : b = 1 : 1$
17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
   Total amount $= \frac{61}{25} \times 15000 = ₹\ 36600$
   Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
   = ₹ 3600
18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
   Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
   Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
   $\Rightarrow 8(2a - b) = 60$
   $\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
   Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
   Thus, the flow rate of outlet becomes greater than the inlet.
   $\Rightarrow 1.5\,b \geq 2\,a$
   $\Rightarrow b \geq \frac{4a}{3}$
   Thus, minimum $b = \frac{4a}{3}$
   Substituting in equation (i)
   $\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
   $\Rightarrow a = \frac{45}{4}$ litres/min
   $= 4 \times \frac{45}{12} = 15$ litres/min
   Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్‌ఏఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.
డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీరింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్
అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజీఎన్ఆర్ఇజీఏ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజీఎన్ఆర్ఇజీఏ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
మొత్తం ఖాళీలు: 77
పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 50
పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఏ/ బిసిఏ
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ

గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ **బిఎస్సీ (నర్సింగ్)** కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జీనాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.
సీట్ల సంఖ్య: 100
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.
జీనాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017
దరఖాస్తు ఫీజు: రూ.300
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017
వెబ్‌సైట్: www.gitam.edu

అర్హులైన వారికే పక్కా గృహాలు

కొడవలూరు: అర్హులైన వారినే ఎన్టీఆర్ పక్కా గృహాల పథకం కింద ఇళ్ల కేటాయింపు ఉంటుందని వర్క్ ఇన్‌స్పెక్టర్ పోలయ్య తెలిపారు. పెయ్యలపాళెం పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ జరిగింది.ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ ఈ గ్రామంలో 39 మంది పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకోగా అందులో 29 మందిని లబ్ధిదారులుగా గుర్తించినట్లు తెలిపారు. అనంతరం గ్రామసభలో 11 మంది నుంచి పక్కా గృహాలను మంజూరు చేయాలని వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సురేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇదీ..గిరిజనుల గూ(గో)డు!

● పాతికేళ్లుగా శిథిల గృహాల్లో జీవనం



శిథిలావస్థలో గిరిజనుల ఇల్లు

ఇందుకూరుపేట : మండలంలో పక్కా గృహాల సమస్య పేదలను పరిహాసం చేస్తోంది. ముఖ్యంగా గిరిజనులకు నివాసం లేకుండా అల్లాడిపోతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఎన్టీఆర్ భరోసా వంటి ప్రభుత్వ పథకాలు ఎన్ని ఉన్నా గిరిజనులకు మాత్రం అవి అందని ద్రాక్షలాగ మిగిలిపోతున్నాయి. సముద్ర తీర ప్రాంతం కావడంతో గిరిజనులు, చల్లా యానాదులు అత్యధికంగా ఈ మండలంలో ఉన్నారు. ఈ తీరంలోనే అత్యధికంగా దాదాపు 1200 నుంచి 1800 గిరిజన కుటుంబాలు ఇక్కడ ఉన్నాయి. పాగావారిపాళెం, కొత్తూరు, ఇందుకూరుపేట, కొమరిక, గంగపట్నం, నరసాపురం, ముదివర్తిపాళెం తదితర గ్రామాలలో వీరు అత్యధిక సంఖ్యలో నివాసాలు ఏర్పరచుకుని జీవనం సాగిస్తున్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పలు గృహాలు మంజూరైనా అవి వీరి దరికి చేరలేదు. ఎన్టీఆర్ భరోసా పేరుతో మండలానికి రెండేళ్లగా కేవలం 360 ఇళ్లు మాత్రమే మంజూరయ్యాయి. కాని ఇందులో ఏ ఒక్కటి గిరిజనులకు కేటాయింపు జరగలేదు. గిరిజనులు పెరుగుతున్నా ఈ ఇళ్లన్ని బీసీలకు మాత్రమేనని గిరిజనులకు ప్రత్యేక పథకం కింద రూ. 2 లక్షలు మంజూరు చేస్తారని అవి రాగానే అందజేస్తామని పాలకులు, అధికారులు మూడేళ్లుగా చెబుతున్నారు. పాతికేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వ విప్ సీవీ శేషారెడ్డి హయాంలో నరసాపురం, పాగావారిపాళెం వంటి గ్రామాలలో ప్రపంచ బ్యాంకు నిధులతో కొన్ని వందల ఇళ్లు నిర్మాణం జరిపించారు. 15 ఏళ్ల క్రితం నిర్మించిన ఆ గృహాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరిపోయాయి. కొమరికలో కూడా ఇటీవల రెండు ఇళ్లు కూలిపోవడం కూడా జరిగింది. ఇప్పటికే నరసాపురం, పాగావారిపాళెంలలో దాదాపు వందల ఇళ్లు ఖాళీ చేసిన గిరిజనులు పక్క ఖాళీ స్థలాల్లో, రోడ్ల సరిహద్దుల్లో యధావిధిగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. వీరు ఏళ్ల తరబడి తిరుగుతున్నా ఎవరి భరోసా కూడా వీరికి లభించక, వర్షాలకు, తుఫాన్లకు, ఎండలకు ఎదురీదుతూనే ఉన్నారు. చెరువులు, ఆక్వా స్థలాలు, వరి పొలాల్లో కూలి పనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇంత దుర్భర పరిస్థితిలో ఉన్న తమకు తక్షణం ఇళ్లు మంజూరు చేయించాలని గిరిజనులు కోరుతున్నారు.

పదేళ్ల నుంచి అడుగుతున్నాం..



ఇల్లు మంజూరు చేయమని పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నాం. ఎవ్వరూ పట్టించుకోలేదు. మా ఇళ్లన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి.

- రావమ్మ, పాగావారిపాళెం

ప్రాముఖ్యత ఇవ్వండి



ఇళ్ల మంజూరులో గిరిజనులకు ప్రాముఖ్యత ఇవ్వండి. వచ్చేది వర్షా కాలం, తుఫాన్ల కాలం కాబట్టి వీరికి వెంటనే ఇళ్లు మంజూరు చేయాలి.

- చంద్రశేఖర్

ఆదేశాల కోసం ఎదరుచూపు



గిరిజనులకు ప్రత్యేక పథకం ఉందని వాటి ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నాం. ఆదేశాలు వచ్చిన వెంటనే గిరిజనులకు గ్రామాల వారీగా ఇళ్లు పంపిణీ చేస్తాం.

- దుర్గా ప్రసాద్, ఏఈ

అక్రమంగా మట్టి తరలింపు



రిజర్వాయర్‌ల్లో మట్టిని ట్రాక్టర్లకు లోడ్‌చేస్తున్న ఎక్స్‌కవేటర్

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం కనిగిరి రిజర్వాయర్ ఎండిపోవడం పలువురికి వరంగా మారింది. ఎలాంటి అనుమతులు లేకుండా పలువురు కనిగిరి రిజర్వాయర్‌ల్లో ఉన్న మట్టిని రెండు రోజులుగా తరలిస్తున్నారు. ఎక్స్‌కవేటర్ల సాయంతో మట్టిని ట్రాక్టర్లకు లోడ్‌చేసి తరలిస్తున్నారు. రిజర్వాయర్‌ల్లో నీరు లేక సాగునీటి కోసం రైతులు అవస్థలు పడుతుంటే వవ్వేరు గ్రామానికి చెందిన పలువురు మట్టిని సొంత అవసరాలకు తరలిస్తున్నట్లు తెలిసింది. శనివారం తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో అది మట్టి తోలకందారులకు వరంగా మారింది. పలువురు రెవెన్యూ సిబ్బందికి విషయం తెలిసినా వారు గప్‌చిప్‌గా ఉన్నారనే విమర్శలున్నాయి.

బాలకార్మిక వ్యవస్థ చట్టవిరుద్ధం



మాట్లాడుతున్న న్యాయసేవా సంస్థ జిల్లా చైర్‌పర్సన్ సుధ

కోవూరు: బాలల్ని కార్మికులుగా కొనసాగిస్తుండటం చట్టవిరుద్ధమని న్యాయసేవా సంస్థ జిల్లా చైర్‌పర్సన్ పీజే సుధ అన్నారు. పడుగుపాడు మజరా చంద్రమౌళినగర్ గిరిజన కాలనీ ప్రాంతంలో ఇటుక బట్టీల్ని శనివారం ఆమె పరిశీలించారు. అక్కడున్న కూలీలతో ఆమె మాట్లాడారు. బాలల చేత ఇటుకబట్టీలో పనిచేయిస్తే కఠినచర్యలు తప్పవన్నారు.కూలీల భద్రత, బీమా అంశాలపై వారికి వివరించారు. ఇటుక బట్టీ యజమానులు ఖచ్చితంగా ప్రభుత్వ అనుమతిని పొందాల్సి ఉందన్నారు. బాలలు ఇటుక బట్టీల్లో పనిచేస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

జ్వరపీడితులకు వైద్య పరీక్షలు

కొడవలూరు: గుండాలమ్మపాళెం దళితవాడలో జ్వరపీడితులకు కొడవలూరు వైద్యాధికారి హరిశ్చంద్రసతీష్ శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆ చుట్టు పక్కల ఇళ్ల పరిసరప్రాంతాలను పరిశీలించారు. రోగులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా ఉంచుకొంటే డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధులను దరిచేరకుండా చూసుకోవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యం పెంపొందించుకోవాలి

కోవూరు: ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాల్సిందిగా గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు కోరారు. కళాశాలలో శనివారం ఏర్పాటైన పీసీబీ డిజైన్ వర్క్‌షాపు సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. డిజైన్ రంగం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ఈ సమావేశంలో ఈసీఈ విభాగాధిపతి రాఘవారెడ్డి మాట్లాడారు.

ఆలయాలు నిర్మించండి

ఇందుకూరుపేట : దళిత, గిరిజన, మత్స్యకార కాలనీల్లో ఆలయాలను నిర్మించుకోవాలని సమరస నిర్వాహకుడు వెంగళ్‌రెడ్డి తెలిపారు. టీటీడీ ఆర్థిక సాయంతో ఆలయాలు లేని వాడల్లో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఈ ఆలయాలను నిర్మించుకునేందుకు రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి జిల్లాలో 46 వాడల్లో ఈ ఆలయాలను నిర్మిస్తున్నామని, ఆలయాలు లేని ప్రాంతాల వారు సొసైటీలుగా ఏర్పడి సంప్రదించాలని వారు తెలిపారు.

సక్రమంగా భూ రికార్డుల నిర్వహణ



మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అంబేద్కర్

కోవూరు: భూమి రికార్డులు నూటికి నూరుశాతం సక్రమంగా ఉండాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బీఆర్ అంబేద్కర్ వివరించారు. తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల ప్యూరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన సమావేశంలో మాట్లాడారు. రైతుల పొలం వివరాల్ని రికార్డుల్లో సక్రమంగా పొందుపరచాలన్నారు. పొరపాట్లును రెవెన్యూ సిబ్బంది సరిదిద్దాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 3,200 మంది లబ్ధిదారులకు ఈ ఏడాది రూ.39 కోట్ల రుణం అందించామన్నారు. బ్యాంకు లింకేజీ కింద దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారుల్ని ఆగస్టు 3వ వారం నుంచి పరిశీలిస్తామన్నారు. భూమి కొనుగోలు పథకం కింద 800 ఎకరాల భూమిని పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామన్నారు. ఈ ఈ సమావేశంలో తహసీల్దార్ రామలింగేశ్వరరావు డిప్యూటీ తహసీల్దార్ బషీర్ మాట్లాడారు.

త్వరలో నిరుద్యోగ భృతి

కోవూరు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలో నిరుద్యోగ భృతిని ప్రకటించనున్నారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగిన తెలుగుయువత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, బ్రహ్మణ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి స్వయం ఉపాధి కోసం రుణాల్ని కేటాయించారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఏలూరుకృష్ణయ్య, టీడీపీ నాయకులు శ్రీహరిరెడ్డి, తెలుగుయువత నాయకులు సాయితేజారెడ్డి, సర్వేష్, చైతన్య, చక్రి, దేవేంద్ర అవినాష్‌రెడ్డి, జయంత్‌రెడ్డి , అనిల్, హర్షవర్ధన్, కార్తీక్, హరి, సబరీష్, వంశీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చేజర్ల

సత్యస్థాపనే గాంధీ ఆశయం

ఇందుకూరుపేట : సత్యస్థాపనతోనే సత్యసమాజాన్ని నిర్మించాలనేదే గాంధీజీ ఆశయమని, అందుకోసం అందరూ కృషి చేయవలసి ఉందని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రొంపిచర్ల శివరామయ్య అన్నారు. పల్లెపాడు గాంధీజీ ఆశ్రమంలో శనివారం గాంధీ ఫిలాసఫీ తరగతులలో భాగంగా గాంధీ నమ్మిన అహింస, సత్యం అంశాలపై ఉపన్యసించారు. ఏసుక్రీస్తు, బుద్ధుడు, సోక్రటీసు వంటి తత్వవేత్తల సారాంశమే అహింసా వాదమన్నారు. తొలుత గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గణేశం కృష్ణారెడ్డి, గూడూరు లక్ష్మీ, సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణంపై దాడి

ఇందుకూరుపేట : కొమరిక గ్రామంలో శనివారం ఎక్సైజ్ పోలీసులు బెల్టు దుకాణంపై దాడి చేశారు. దుకాణం నిర్వహిస్తున్న జానామీరయ్యను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై ఆసిఫ్ బేగ్ తెలిపారు. ఈ దాడిలో ఏడు మద్యం సీసాలను స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు.

జొన్నవాడలో బైక్ చోరీ

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : మండలంలోని జొన్నవాడలో ఓ భక్తుడికి చెందిన బైక్ చోరీకి గురైంది. ఎస్సై నాగశివారెడ్డి సమాచారం మేరకు కొడవలూరు మండలం పెమ్మారెడ్డిపాళెంకు చెందిన దూడల శివకుమార్ శుక్రవారం రాత్రి ఆలయానికి హీరో హోండా ప్యాసన్ బైక్‌పై వచ్చి సమీపంలోని ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ వీధిలో పార్క్ చేశాడు. శుక్రవారం రాత్రి ఆలయంలో నిద్రించి శనివారం వేకువజామున నిద్రలేచి చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో బాధితుడు బుచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శికి గాయాలు

కొడవలూరు:రోడ్డు ప్రమాదంలో బత్రకాగొల్లు పంచాయతీ కార్యదర్శి కృష్ణకు గాయాలయ్యాయి.స్థానికుల వివరాల మేరకు మండలంలోని టపాతోపు జాతీయ రహదారి వద్ద శనివారం నెల్లూరు వైపు వెళుతున్న ఓ కారు మోటరు సైకిల్‌పై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి కృష్ణను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కార్యదర్శి కృష్ణకు గాయాలయ్యాయి. గాయపడిన కార్యదర్శిని నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.



గాయపడ్డ కృష్ణ



వెంగమాంబ హుండీ లెక్కింపు

దుత్తలూరు: వెంగమాంబ పేరంటాలు ఆలయంలోని హుండీలను శనివారం లెక్కించారు. జూన్ 16 తేదీ నుంచి ఇప్పటి దాకా రూ.15,96,975లు ఆదాయం వచ్చిందని ఈవో ఆర్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకపాటి మాలకొండ్రాయుడు, ధర్మకర్తలు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు

అమ్మో.. సంతకమా!

● హడలిపోతున్న రెవెన్యూ సిబ్బంది

ఉదయగిరి రూరల్: పసుపు సాగు చేసినట్లు నకిలీ ధ్రువీకరణపత్రాలు ఇచ్చిన 19 మందిని కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొందరు రెవెన్యూ సిబ్బంది ప్రజలు తీసుకొచ్చే పలు రకాల పత్రాలపై ముఖం చూసి సంతకం చేసేందుకు హడలిపోతున్నారు. సంబంధిత వీఆర్‌ఏలు ధ్రువీకరిస్తేనే సంతకాలు చేస్తా మంటూ తెగేసి చెపుతున్నారు.

ఉదయగిరి, సీతారామపురం మండలాల్లో పది మంది వీఆర్వోలు సస్పెండ్ అయ్యారు. ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఉన్నతాధికారులు ఆర్‌ఐలు, ఇతర సిబ్బందికి ధ్రువీకరణపత్రాలు జారీ చేసే అవకాశం ఇచ్చారు. దీంతో వారు సంబంధిత దరఖాస్తులతో అధికారుల వద్దకు రాగా మీది ఆ గ్రామమేనా, నిజంగా కూలి పని చేస్తావా, ఏం కులం తదితర వివరాలు ఆ గ్రామ వీఆర్‌ఏను విచారించిన అనంతరమే సంతకాలు చేస్తున్నారు. గతంలో వీఆర్వోలు ఇవేవీ పట్టించుకోకుండా మనిషిని చూసి సంతకాలు చేసేవారు. కానీ ప్రస్తుతం ప్రజలు వీఆర్‌ఏల మాట కోసం వేచి ఉండాల్సి వస్తోంది. గతంలో కూడా ఇలానే చేసి ఉంటే వారు ఎందుకు సస్పెండ్ అయ్యేవారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

● ఇంటర్వ్యూ



కట్టుదిట్టంగా హౌసింగ్ సర్వే

● పద్మ, ఈవోపీఆర్డీ

?. ప్రిన్ సర్వే మండలంలో ఏ మేరకు జరిగింది.

!. మండలంలో 10,731 గృహాలున్నాయి. ఇప్పటివరకు 3,540 గృహాలను సర్వే చేశాం.

?. ఈ సర్వేతో ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటి.

!. ఈ సర్వేతో నిర్దిష్టమైన సమాచారం తెలుసుకునే వీలుంటుంది.

?. ప్రిన్ సర్వే చేసేందుకు ఎవరిని నియమించారు.

!. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన బయటి మండలాల సిబ్బందిని వినియోగిస్తున్నాం.

?. అన్ని గృహాలకు సంబంధించి ఒకే సర్వే ఉంటుందా.

!. ఆయా గృహాలను బట్టి ఆ సర్వే జరుగుతుంది. ఇంటింటికి విడివిడిగా సర్వే చేస్తాం.

-వింజమూరు

హౌసింగ్ లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వీరాస్వామి

ఉదయగిరి రూరల్: కొండాయపాళెం, అప్పసముద్రం, బండగానిపల్లి పంచాయతీల్లో శనివారం అధికారులు ప్రధానమంత్రి అవాస్ యోజన కింద పక్కాగృహాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో పల్స్ సర్వేలో నివాసం లేని వారి జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించారు. ప్రభుత్వం అందచేసిన 13 అంశాల్లో వారు అర్హులు కాదా అని గ్రామసభలో విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటసునీల్, ఎంపీడీవో వీరాస్వామి, వ్యవసాయాధికారి జహీర్, పంచాయతీ కార్యదర్శులు శేఖర్, నాగూర్‌బీ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఉదయగిరి: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని డీఆర్వో వి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్, హెచ్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్లను కాపాడడంవల్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవో సాయి, ఉపాధ్యాయిని అర్షియ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక నిల్వల తనిఖీ

ఉదయగిరి: గన్నేపల్లి, కొట్లాలపల్లి, జెట్టివారిపల్లి గ్రామాల్లో ఉన్న ఇసుక నిల్వలను శనివారం తహసీల్దారు టి.వెంకటసునీల్ తనిఖీ చేశారు. ఆయా ప్రాంతాల్లో ఎనిమిది చోట్ల ఉన్న ఇసుక కుప్పలను పరిశీలించారు. ఈయన వెంట ఆర్‌ఐ సురేంద్ర పాల్గొన్నారు.

వారాంతపు పరీక్షల తనిఖీ

సీతారామపురం: మండలంలోని ఆదర్శ, కస్తూరిబాగాంధీ విద్యాలయాలతోపాటు నాలుగు ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వారాంతపు పరీక్షలను శనివారం మండల కోఆర్డినేటర్ సుబ్బరాయుడు తనిఖీ చేశారు. విద్యార్థులు ఐడీ నెంబర్ సరిగా నింపాలన్నారు. ప్రతి వారం ఏదో ఒక పరీక్షలు జరిపి మంచి మార్కులు తెచ్చుకొనేందుకు ఉపాధ్యాయ బృందం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున

దుత్తలూరు: అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పక్కాగృహాలు మంజూరు చేస్తున్నారని దుత్తలూరు జడ్పీటీసీ సభ్యుడు చీదర్ల మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన పక్కాగృహాల లబ్ధిదారుల గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎవరూ చేయనివిధంగా లబ్ధిదారునికి రూ.1.50 లక్షలు పక్కాగృహ నిర్మాణానికి మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు టీడీపీ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చెన్నారెడ్డి, టీడీపీ కన్వీనర్ ఉండేలా గురవారెడ్డి, సొసైటీ చైర్మన్లు వెంగళరెడ్డి, సుబ్బారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ సాధించే వరకు ఉద్యమిస్తాం

ఉదయగిరి: ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు బెజవాడ బాల గురవయ్య, నల్లెద్ది మరియదాసు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బకీరు జయరాజ్, ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సిసింద్రీ, బకీరు రమణయ్య, బకీరు చినపెంచలయ్య, గడ్డం రాజా, మనీష్ పాల్గొన్నారు.

వింజమూరు: పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోపు ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పందిటి అంబేద్కర్ తెలిపారు. ఎంతోకాలంగా ఉద్యమాలు చేస్తూ, కష్టాలు భరిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదన్నారు. మాదిగలను చంద్రబాబు చిన్నచూపు చూస్తూ నట్టేటముంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాగే జరిగితే రాబోయే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా స్పందించి బిల్లుకు సహకరించాలన్నారు. మురళి, వీరరాఘవులు, అనోక్, నరసింహులు, చినమాలకొండయ్య, ఏసుబాబు, నాగేష్, రమణయ్య తదితరులున్నారు.

ముర్రుపాలతో బిడ్డకు రోగ నిరోధకత



సర్వరాబాదులో అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య పర్యవేక్షకుడు రియాజ్



గుడినరవ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

ఉదయగిరి రూరల్: బిడ్డకు ముర్రుపాలు తాగించడం మంచిదని సీహెచ్‌వో ఆదిలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకుడు షేక్ రియాజ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వెంగళరావునగర్ మెయిన్, సర్వరాబాదు అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు ఇవ్వాలన్నారు. అందులో వ్యాధినిరోధకశక్తి అధికంగా ఉంటుందన్నారు. మూఢనమ్మకాలను నమ్మి పోలివ్వకుండా ఉండరాదన్నారు. కార్యకర్తలు తక్కువ బరువుగల చిన్నారులను గుర్తించి తగిన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. ఏఎన్ఎం రసూల్‌బీ, అంగన్‌వాడీ కార్యకర్తలు మమత, రేణుకాదేవి, సుజాత, పాల్గొన్నారు.

ఉదయగిరి: తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని హెల్త్ సూపర్‌వైజర్ షేక్ అక్బర్‌బాషా అన్నారు. శనివారం గుడినరవ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను అధికంగా తీసుకుంటే బిడ్డలకు ఎంతోమంచిదన్నారు. దుంపవారిపల్లి, తిరుమలాపురం, మాసాయిపేట, వీరారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

దోమల నివారణకు చర్యలు

సీతారామపురం: స్థానిక ఎస్సీ, బీసీ వసతి గృహాలతోపాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, అయ్యవారిపల్లిలోని బీసీ వసతి గృహాల్లో శనివారం వైద్యసిబ్బంది దోమల నివారణ చర్యలు చేపట్టారు. మలాథియాన్ ద్రావణాన్ని గదులు, పరిసర ప్రాంతాల్లో పిచికారీ చేయించారు. అనంతరం సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శేఖర్‌రాజు, దుగ్గిరెడ్డి తదితరులున్నారు.

పబ్బులేటిపల్లిలో గ్రామసభ

సీతారామపురం: పబ్బులేటిపల్లి పంచాయతీలో పక్కాగృహాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఎంపీడీవో కిరణ్‌కుమార్ శనివారం గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన 13 అంశాలు ఎవరెవరికి వర్తిస్తాయన్న అంశంపై సమీక్ష చేసి, వారి పేర్లను సభలో చదివి వినిపించారు. అభ్యంతరాలుంటే తెలపవచ్చన్నారు. ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రాజు, సర్పంచు శ్రీనివాసులు తదితరులున్నారు.

సిమెంట్ రోడ్డుపై నిలిచిన నీరు...

వింజమూరు: కాటేపల్లి గ్రామంలో శుక్రవారం కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై వర్షపు నీరు నిలిచి అసౌకర్యంగా మారిందని వాపోతున్నారు. ప్రధానవీధి, అంతర్గత వీధుల్లో సిమెంట్ రోడ్డు మధ్యభాగంలో పల్లంగా మారింది. దీంతో నీరు నిలిచిపోయింది.

గడ్డి విత్తనాల పంపిణీ



విత్తనాలు తీసుకెళుతున్న రైతులు

వింజమూరు: గుండెమడగల పశువైద్యశాలలో శనివారం పాడి రైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ఈ వర్షాకాలానికి ముందుగానే విత్తనాలను విత్తుకోవాలన్నారు. వర్షాలకు గడ్డి ఏపుగా పెరిగే అవకాశముందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పశువైద్యశాలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది, రైతులు తదితరులున్నారు.

పిరమిడ్ మాస్టర్ రాక నేడు

వింజమూరు: స్థానిక సాయిబాబా ఆలయంలో జరిగే ధ్యాన సాధన కార్యక్రమానికి ఆదివారం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, విజయవాడ పిరమిడ్ మాస్టర్ మునీశ్వరి వస్తారని స్థానిక పిరమిడ్ మాస్టర్ వి.వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఆమె ధ్యానసాధన ద్వారా కలిగే ప్రయోజనాలు వివరిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి:(మే21-జూన్21): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలలో జాగ్రత్త అవసరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

10 కోట్లతో సమీకృత ఆర్థిక భవనాలు

- 19.16 కోట్లతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధి
- 15 కోట్లతో మైనారిటీ గురుకులం
- త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం
- ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ విజయకుమార్



ఈఈ విజయకుమార్

నెల్లూరు (వేదాయపాళెం) : నగరంలోని పొదలకూరు రోడ్డులో గల పాత టీబీ ఆసుపత్రి వద్ద రూ.10 కోట్లతో సమీకృత ఆర్థిక భవనాల నిర్మాణం చేపట్టనున్నామని ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈఈ విజయకుమార్ శనివారం తెలిపారు. ఈ భవనాలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇందులో మూడు ఫ్లోర్లతో నిర్మించే ఈ భవనాలు 32318చ.అడుగులలో నిర్మిస్తామని వివరించారు. ఈ భవనాలు ట్రెజరీ, పే అండ్ అకౌంట్ కార్యాలయాల కోసం ట్రెజరీ బ్యాంకుల కోసం ఉద్దేశించినవని తెలియజేశారు. జిల్లాలోని కోట, దొరవారి సత్రం, గొలగమూడిలలో ఉన్న బీసీ గురుకుల పాఠశాలల్లో రూ. 19.16 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన చేపట్టనున్నామన్నారు. ఇందులో కోట గురకుల పాఠశాలకు రూ.8.41 కోట్లు, దొరవారిసత్రం గురుకుల పాఠశాలకు 9.5 కోట్లు, గొలగమూడి గురుకుల పాఠశాలకు రూ.1.25 కోట్లు కేటాయించామని తెలియజేశారు. అదేవిధంగా మైనారిటీ గురుకుల పాఠశాలకు రూ.15 కోట్లు మంజూరయ్యాయని, ఇందుకు నెల్లూరు రూరల్ మండల పరిధిలోని అక్కచెరువుపాడు వద్ద 5 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. వీటికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభి స్తామని ఆయన తెలిపారు.

రేపు మంత్రి సోమిరెడ్డి రాక

నెల్లూరు(కలెక్టరేట్): రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమవారం నెల్లూరుకు వస్తున్నారని డీపీఆర్వో మనోరంజన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు.

10 నుంచి పద్య పఠన పోటీలు

నెల్లూరు (సాంస్కృతికం) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 10, 11, 12 తేదీలలో పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నామని వర్ధమాన సమాజం కార్యదర్శి మజ్జిగ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీలను తమ సంస్థ 2008 నుంచి నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లోని ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తోందని తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు వేమన పద్యాలు, 7వ తరగతి వారికి సుమతీ శతకం, 8వ తరగతి విద్యార్థులకు భర్తృహరి శతక పద్యాలు, 9వ తరగతి వారికి మహాభారతంలోని పద్యాలు, 10వ తరగతి విద్యార్థులకు భాగవత పద్యాలలో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలకు అవసరమైన పుస్తకాలను ముద్రించి ఆయా పాఠశాలలకు గత నెలలో ఉచితంగా అందజేశామన్నారు. పోటీలలో పాల్గొనే వారికి ప్రశంసా పత్రాలు, విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. విద్యార్థులందరూ పోటీల్లో పాల్గొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తెలుగు పండితులు చొరవ చూపాలని ఆయన కోరారు.

జాతీయ సదస్సులో నెల్లూరు ఉపాధ్యాయులు

నెల్లూరు (క్యాంపస్) : భారతీయ భాషాధ్యయన సంస్థ కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ, మైసూర్, వేములపల్లి కోదండరామయ్య కళాశాల సంయుక్తంగా గండవరంలోని వీఎస్ సెయింట్ జోన్స్ పాఠశాలలో శనివారం నిర్వహించిన జాతీయ సదస్సులో నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కేఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు గుండాల సురేంద్రబాబు అన్నమయ్య పదాలు, కల్యాణ సంస్కృతి, ఎన్‌బీకేఆర్ సైన్స్‌అర్ట్స్ కళాశాల తెలుగు అధ్యాపకుడు డాక్టర్ మాలకొండయ్య తెలుగు సాహిత్యం, సమాజం, ధర్మాచరణ విశ్లేషణ అనే అంశాలపై ప్రసంగించారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుండాల సురేంద్రబాబు

సెప్టెంబర్ 24 నుంచి డీవైఎఫ్‌ఐ మహాసభలు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం

నెల్లూరు (వేదాయపాళెం) : ప్రత్యామ్నాయ సంస్కృతి కోసం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సెప్టెంబరు 24, 25వ తేదీలలో నెల్లూరులో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో డీవైఎఫ్‌ఐ నేతలతో కలిసి ఆయన ప్రచార పోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, నిరుద్యోగ భృతి కోసం ఉద్యమాలు చేశామని వివరించారు. నేతలు టీవీవీ ప్రసాద్, బాలసుబ్రమణ్యం, కిరణ్, యూ ప్రసాద్, రాముచి పాల్గొన్నారు.

ఇన్‌చార్జి జేసీగా వెంకటసుబ్బారెడ్డి

నెల్లూరు(కలెక్టరేట్): జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ హజ్ యాత్రకు వెళుతుండటంతో ఆయన స్థానంలో జేసీ-2గా వీ వెంకటసుబ్బారెడ్డిని ప్రభుత్వం ఇన్‌చార్జి జేసీగా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జేసీ ఇంతియాజ్ ఈనెల 13 నుంచి సెప్టెంబరు 9వ తేదీ వరకు సెలవుపై వెళుతున్నారు.

10న విద్యా సంస్థల బంద్

నెల్లూరు (వేదాయపాళెం) : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ చేపట్టనున్న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నేతలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బాలాజీ నగర్‌లోని రామచంద్రారెడ్డి భవన్‌లో బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. నిరుపేద విద్యార్థులు చదువుకునే హాస్టళ్లను మూసివేయడం దారుణమన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ బంద్‌కు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రమణ, వై మధు, ఎం సునీల్, ఎం నందకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	2,718
సవర (8 గ్రాములు)	21,744
వెండి కిలో ధర	40,400
వెండి గ్రాము ధర	40.40

చికెన్ ధరలు

వెన్‌కాబ్..	
బాయిలర్ రైతు ధర	83
లేయర్	77
స్కిన్ చికెన్	137
స్కిన్‌లెస్ చికెన్	162
లేయర్ మాంసం	130
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..	
బాయిలర్ లైవ్	92
లేయర్ లైవ్	77
స్కిన్ చికెన్	154
స్కిన్‌లెస్	180
లేయర్	130

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.1,200 నుంచి రూ. 2,200 వరకు

పండ్లు: రూ.800 నుంచి రూ.1,200 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	7.01 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	------------
అవుట్‌ఫ్లో :	500 క్యూసెక్కులు
ఆవిరి :	63 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	-------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటీ?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *

అల్లరి.. ఆనందం.. అనుబంధం



అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!

జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.


"కలిసిమెలిసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.


2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

'స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

'స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్



1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

నవ్వుల్ నవ్వుల్



సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ రతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

పదాలు గుర్తించండి

buddy caring forever friends laughter
listen love share together trust

f r i e n d s k f l n s
o t o g e t h e r u s n
r o m r w a a b v y u i
e g j l l t r u s t r e
v h m u r t e v f w q b
e b v t e h j n r e p u
r p o l h c b n l d i d
l i s n y a u c o z z d
p r e w n r d m v v c y
l o y e l i s t e n s s
b e c z i n s h a m u l
t t l a u g h t e r n e

a cupcake for the teacher

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వానరం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

రాష్ట్రంలో ఎక్కడైనా పింఛను తీసుకోవచ్చు

● డీఆర్‌డీఏ ఏపీవో సోమయాజులు




మాట్లాడుతున్న డీఆర్‌డీఏ అధికారులు

కలువాయి: ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రతా పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు రాష్ట్రంలో ఎక్కడైనా పింఛన్ తీసుకునే అవకాశం ఉందని డీఆర్‌డీఏ ఏపీవో (పింఛన్లు) సోమయాజులు తెలిపారు. శనివారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాయలంలో పింఛన్లు పంపిణీపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడి పింఛను ఖాతాను వారి ఆధార్‌తో అనసంధానం చేసినందు వల్ల రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఎక్కడైనా పింఛను తీసుకోవచ్చునని వివరించారు. పింఛను తీసుకునే వారు పింఛను పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జెరాక్స్ తీసుకుపోవాలన్నారు. జిల్లాలో 2.50 లక్షల మంది సామాజిక భద్రతా పింఛన్లు ప్రతి నెలా తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనెలలో ఇప్పటి వరకు 2.16 లక్షల మంది పింఛను తీసుకున్నారని, మిగిలిన వారు కూడా 10వతేదీ లోపు తీసుకోవాలన్నారు. ప్రతి నెలా 94శాతం మంది పింఛన్లు తీసుకుంటారని తెలిపారు. జిల్లాలో కొత్తగా 22 వేల మంది ఆన్‌లైన్‌లో పింఛన్లు కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పింఛన్లు తీసుకునేవారు అనారోగ్యంతో మంచం మీద ఉంటున్నా, లెప్రసీ, కుష్ఠు వ్యాధితో బాధపడుతున్న వారిని చూసిన తరువాతే వారి కుటుంబ సభ్యులకు పింఛను సొమ్ము అందజేయాలన్నారు. లబ్ధిదారులను చూడకుండా ఎవరికీ పింఛను ఇచ్చేదానికి లేదని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో మాణిక్యం, డీఆర్‌డీఏ సూపరిండెంట్ సత్యనారాయణ, జిల్లా కోర్డినేటర్ వినోద్ ఉన్నారు.

నేడు మదర్‌థెరిస్సా పురస్కారం ప్రదానం

సమాజ సేవకు ప్రతీక 'గూడూరు'



ఇందుకూరుపేట: సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టనష్టాలను ఎదుర్కొని సామాజిక సేవలో రాణిస్తున్న వయోవృద్ధుడు గూడూరు ప్రభాకర్‌రెడ్డి. ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామానికి చెందిన ఈయన సమాజానకి ఏదైన చేయాలని ఒక సంకల్పంతో నాలుగు దశాబ్దాల క్రితం అడుగులు వేశాడు. ఆ సేవ, ఆ సంకల్పమే ఆదివారం నెల్లూరు పురమందిరంలో ప్రవిత చారిటీస్ అందించే విశిష్టమైన మదర్ థెరిస్సా 107వ జయంతి పురస్కారాన్ని ఎంపికయ్యారు. సినీనటుడు నాగినీయుడు, పుర ప్రముఖులు, అధికారుల సమక్షంలో ఈ అవార్డును ప్రభాకర్ రెడ్డి అందుకోనున్నారు. 1971లో జయభారత్ హాస్పిటల్ వ్యవస్థాపకుడైన సీతారామిరెడ్డి స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా జిల్లాకు పరిచయమయ్యారు. తాను మండలానికి, తన గ్రామానికి ఏదైన సేవ చేయాలనే సంకల్పం ఆయనలో ధృడంగా నిలిచింది. మండల కార్యాలయాల్లో ఏ ఒక్క అర్జీదారుడు వచ్చినా తన వంతుగా అధికారులతో మాట్లాడి వారి సమస్య పరిష్కారం చూపించేవారు. ఎలాంటి రుసుము లేకుండా తన సొంత ఖర్చులతోనే అర్జీలు రాసి ఇచ్చి అందరికి అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరిచే దిశగా తొలి అడుగులు వేశారు. ఆ ప్రయత్నమే పార్టీలకు అతీతంగా కొమరిక గ్రామానికి రెండుసార్లు సర్పంచుగా ఎంపికయ్యారు. మహిళల కోటాలో ఆయన భార్య హైమావతమ్మ సర్పంచిగా ఎన్నికయ్యారు. పదవీ కాంక్ష లేకపోయినప్పటికీ మండలంలో ఏ ఒక్క సమస్య ముందుండి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవారు. అలా మండలంలో ఒక సామాజిక నాయకుడుగా ఎదిగి ఎందరికో చేయూతగా నిలిచారు. పల్లెపాడు, జగదేవిపేట, కొమరిక, ఆదెమ్మసత్రం తదితర గ్రామాలలో 15 ఏళ్లగా విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, స్టేషనరీ, చెప్పులు తదితర సామగ్రి సొంత నిధులతో అందిస్తూ వచ్చారు. ఇప్పటికీ ఈ కార్యక్రమాలు నడుపుతూనే ఉన్నారు. కొమరిక గ్రామంలో మంచినీటి వసతి, కాలువలు, పంచాయతీ భవనం లాంటి వసతులన్నీ అధికారులు, నాయకులతో పోరాడి తీసుకురాగలిగారు. గ్రామంలోని శ్మశానానికి తీరు, తెన్నె లేకపోవడంతో స్వయంకృషితో తన నిధులతోపాటు సన్నిహితుల వద్ద కొంత నిధులు సేకరించి కైలాసభూమిగా తీర్చిదిద్ది మండలంలోనే ఆదర్శవంతంగా నిలిపారు. జేకే రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి పార్టీలకు అతీతంగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. నిరంతరం సమాజ సేవలో ఉంటూనే ఉత్తమ రైతుగా కూడా గుర్తింపు పొందారు. ఆయన సేవలను గుర్తించి ఆదివారం నెల్లూరు పురమందిరంలో మదర్ థెరిస్సా అవార్డును బహుకరిస్తుండడంతో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయ్ : బీద



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బీద, ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి: వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. శనివారం వెంకటగిరికి విచ్చేసిన ఆయన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణలో కలిసి విలేఖర్లతో మాట్లాడారు. ఒక ముఖ్యమంత్రిని కాల్చి చంపుతానని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రకటన ఆయన నేర చరిత్రకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఇలాంటి ప్రకటనలు చేసిన ప్రతిపక్ష నేత చరిత్రలో లేరన్నారు. నంద్యాలలో జరగనున్న ఎన్నికల్లో నంద్యాల ఓటర్లు ఈవీఎం మిషన్‌లతో వైసీపీని కాల్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీకి పుట్టగతులు ఉండని చెప్పడానకి ఎంతోకాలం లేదని, 2017 ఆగస్టులో నంద్యాలలో జరగనున్న ఎన్నికల్లో ఓటర్లు తమ బ్యాలెట్ పత్రాలతో రుజువు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైఎస్ కుటుంబం రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మంకు ఆనంద్, కొండూరు కోటేశ్వరావు, కేవీకే ప్రసాద్ నాయుడు, వీరాస్వామినాయుడు, పోలంరెడ్డి ఉన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సంగం: సంగంలోని ప్రభుత్వ ఐటీఐలో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాస్ అయినవారు అర్హులన్నారు. చేరదలచినవారు కళాశాల పనివేళల్లో రూ. 10 రుసుం చెల్లించి దరఖాస్తులు తీసుకోవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5-00 గంటలలోపు అందచేయాలన్నారు. దరఖాస్తుదారులకు 17వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కౌన్సెలింగ్‌కు సంబంధించి ఎటువంటి కాల్‌లెటర్లు వుండవని, దరఖాస్తుదారులు 17వ తేదీన కళాశాలలో జరిగే కౌన్సెలింగ్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

• ఇంటర్వ్యూ



ఉపాధి కూలీల బ్యాంకు ఖాతాలు
ఆధార్‌తో అనుసంధానం

మృదుల, ఏపీడీ

?. ఆత్మకూరు క్లస్టర్ పరిధిలో ఇప్పటి వరకు బ్యాంకుఖాతాకు, జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం కాని ఉపాధికూలీలు ఎందరు ఉన్నారు?

!. ఇప్పటివరకు బ్యాంకు ఖాతాకు, జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం కాక అవస్థలు పడుతున్న ఉపాధికూలీల కోసం ఈ నెల 1వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఆత్మకూరు క్లస్టర్ పరిధిలోని ఏడు మండలాల్లో 1450 మంది ఉపాధి కూలీలకు ఆధార్ అనుసంధానం కావాల్సి ఉంది.

?. ఆధార్ అనుసంధానం ఎలా చేయించుకోవాలి

!. ఇప్పటివరకు ఆధార్ అనుసంధానం కాని కూలీలు, ఆయా గ్రామాల్లో నిర్వహించే గ్రామసభలో ఆధార్, బ్యాంకు పాసుపుస్తకం ఫొటోస్టాట్ కాపీలు అందచేయాలి. బ్యాంకు ఖాతా లేనివారు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డు నకలుతో దరఖాస్తు చేస్తే బ్యాంకు ఖాతా ప్రారంభిస్తారు.

?. సేద్యపుగుంతల పరిస్థితి ఎలా ఉంది?

!. ఆత్మకూరు క్లస్టర్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరం 3,023 సేద్యపు గుంటలు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం. ఇప్పటి వరకు 615 పూర్తయ్యాయి. మరో 1070 వివిధ దశల్లో వున్నాయి. 1200 ఇంత వరకు ప్రారంభం కాలేదు. ఇటీవల అడపాదడపా కురుస్తున్న వర్షాలతో సేద్యపు గుంటల పనులు మందగించాయి.

- ఆత్మకూరు

మురుగు సమస్యకు పరిష్కారం!

• అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు శ్రీకారం

• మోడల్‌గా అశ్వనీపురం

రోడ్లపై మురుగు నీటి నిల్వలు, దోమల దండుయాత్ర, మురుగు కాల్వల్లో పేరుకుపోయిన పూడిక ఇవన్నీ గ్రామాలను పట్టిపీడిస్తున్న పారిశుధ్య సమస్యలు. వీటిని పరిష్కరించడం గ్రామ పంచాయతీలకు తలకు మించిన భారంగా మారింది. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఓపెన్ డ్రైనేజీకి స్వస్తి పలికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తోంది. ఆత్మకూరు మండలం అశ్వనీపురంలో చర్యలకు శ్రీకారం చుట్టింది

- ఆత్మకూరు



అశ్వనీపురంలో ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్డు



నిర్మాణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ

ఆత్మకూరు మండలంలోని అశ్వనీపురం గ్రామంలో 1100 మంది జనాభా ఉన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహించేది. పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో ప్రజలు అనారోగ్యంతో సతమతమయ్యేవారు. గత ఏడాది డిసెంబర్‌లో అశ్వనీపురంలో రూ.7 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు అధికారులు శ్రీకారం చుట్టారు. రోడ్ల మధ్యలో ముందుగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి పైపులు ఏర్పాటు చేసి సిమెంట్ రోడ్లు వేశారు. వర్షపునీరు, వాడకం నీరు పైపుల్లోకి వెళ్ళేలా కనెక్షన్ ఇచ్చారు. చెత్తాచెదారం డ్రైనేజీలోకి వెళ్లకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూడిక తొలగించేందుకు 50 మీటర్లకొక మ్యాన్‌హోల్ ఏర్పాటు చేశారు. ఇప్పటికి 98 శాతం పనులు పూర్తయ్యాయి. దీంతో ప్రస్తుతం గ్రామంలో గానీ, బయట గానీ మురుగునీరు చూద్దామన్నా కనిపించని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. మురుగు లేనందున ఇక దోమల బాధ ఉండదు. పైగా పారిశుధ్య నిర్వహణకు పెద్దగా ఖర్చు కూడా కాదు.

బట్టేపాడులో సైతం..

మండలంలోని బట్టేపాడు గ్రామంలో అండర్‌డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. కొన్ని వీధుల్లో పైపులు ఏర్పాటు చేసి సిమెంట్‌రోడ్ల పనులు పూర్తి చేశారు.

రానున్న రెండేళ్లల్లో...

జిల్లాలో మరికొన్ని గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 13 వేలకు పైగా గ్రామాలుండగా, 2011 లెక్క ప్రకారం 5000 జనాభా పైబడిన గ్రామాలు 1347 ఉన్నాయి. మొదటి విడతలో ఈ గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్‌రోడ్ల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. ఇందుకు రూ.4500 కోట్ల నిధులు అవసరం. కేంద్రం నుంచి అనుమతి రాగానే జిల్లాలోని మరికొన్ని గ్రామాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభిస్తారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉంది.

జిల్లా అభివృద్ధిలో వెంకయ్య కీలక పాత్ర

• నెల్లూరులో రేపు ఆత్మీయసభ

ఆత్మకూరు: ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన వెంకయ్యనాయుడు రాష్ట్రంతో పాటు, జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన మహోన్నతవ్యక్తి అని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి కుడుముల సుధాకర్‌రెడ్డి, జిల్లా పార్లమెంట్ కన్వీనర్ చెరుకూరు రమణయ్యనాయుడు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఏఎంసీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఆర్‌ఎస్‌ఎస్ స్వయంసేవక్‌గా, ఏబీవీపీ కార్యకర్తగా, విద్యార్థినాయకుడిగా, బీజేపీ స్థానాల్లో అంచెలంచెలుగా ఎదిగి రెండు సార్లు కేంద్ర మంత్రిగా పని చేసిన వెంకయ్యనాయుడు రాష్ట్రాభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారన్నారు. ఉపరాష్ట్రపతిగా ప్రకటించిన తర్వాత కేంద్రమంత్రిగా ఆఖరు నిమిషంలో ఆంధ్రప్రదేశ్‌కు 2.25 లక్షల ఇల్లు కేటాయించారన్నారు. అందులో జిల్లాకు 20,000 మంజూరుకాగా, ఆత్మకూరు మున్సిపాలిటీకి 3500 ఇళ్లు కేటాయించాన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ నెల 7వ తేదీన నెల్లూరు పట్టణం లోని వీఆర్‌సీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఆత్మీయ ॅ సదస్సుకు ప్రజలు విరివిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు కరటంపాటి సుధాకర్, రూరల్ అధ్యక్షుడు నలిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు వాసిపల్లి సుధాకర్ పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి కుడుముల సుధాకర్‌రెడ్డి

జోరుగా ఉపాధి హామీ పనులు



నీటి కుంటలు తవ్వుతున్న ఉపాధి కూలీలు

సంగం: మండలంలో అధిక భాగం డెల్టా ప్రాంతం కావడంతో ఒక సీజన్‌లోనే పనులు ఉండేవి. మిగిలిన సమయంలో పంట కాలువల పనులు కల్పించేవారు. అయితే బడ్జెట్ మేరకు పనులు కల్పించలేక ఉపాధి అధికారులు ఇబ్బంది పడేవారు. ప్రభుత్వ ఇటీవల పంట సంజీవని, నీటి కుంటలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల్లో నీటి కుంటలు తవ్వుతున్నారు. దీంతో కూలీలకు పని దొరికింది. ఈ కుంటల వల్ల అటు భూగర్భ జలనిధి పెరగడంతోపాటు పశువులకు నీటి కొరత తీరనుంది.

గీతకార్మికుల సంక్షేమమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతసాగరం: కార్మికుల సంక్షేమమే లక్ష్యమని కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు కె.గోవిందయ్య పేర్కొన్నారు. సోమశిల అతిథిగృహంలో శనివారం కల్లుగీత కార్మికులు, నాయకులతో సమావేశమయ్యారు. కార్మికుల సమస్యల కోసం ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 28న నెల్లూరు టౌన్‌హాల్‌లో గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 10వ తరగతిలో 8.5 పాయింట్లు సాధించిన గౌడ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5000 నగదుతో పాటు, నోటుపుస్తకాలు, జ్ఞాపికలు అందజేస్తామన్నారు. కల్లుగీత కార్మికులు విధి నిర్వహణలో ప్రమాదానికి గురైతే రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు కామాక్షయ్యగౌడ్, మస్తాన్‌గౌడ్, శ్రీనివాసులుగౌడ్, వెంకటరత్నంగౌడ్, నాగరత్నంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై విమర్శలు అర్థరహితం

ఆత్మకూరు: వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ నేతల విమర్శలు అర్థరహితమని వైసీపీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అల్లారెడ్డి ఆనందరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి సోదరుడు చక్రపాణి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వైసీపీలో చేరి రాజకీయ నైతిక విలువను తెలియజెప్పారన్నారు. అదే వైసీపీకి చెందిన 21 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయకున్నా, కొందరికి మంత్రి పదవులు కట్టబెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దుస్థితిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు.

నేరాలు, ఘోరాలు చేస్తున్న చంద్రబాబునాయుడుకు ఏ శిక్ష విధించినా తప్పులేదని జగన్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువత అధ్యక్షుడు నాగుల పాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఉల్సా పెంచలయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కామాక్షయ్య నాయుడు, మైనార్టీ నాయకులు జమీర్, రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కీలకం



శ్రీరాములును సన్మానిస్తున్న ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బయ్య

ఆత్మకూరు: విద్యార్థులకు ఉజ్వల భవితను అందించ డంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఎల్‌ఆర్‌పల్లి హైస్కూల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ ఎస్.వెంకట సుబ్బయ్య అన్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములును శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పురోభివృద్ధితో పాటు, విద్యార్థులకు గుణాత్మకవిద్యను అందించేందుకు ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములుకు తగిన సమర్థత, అనుభవం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. వెంకటేశ్వర్లు, సీహెచ్ అంకిరెడ్డి, ఎస్. మాలతి, ఎన్ .అనసూయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌తో భవిష్యత్తు అంధకారం

అనంతసాగరం: ర్యాగింగ్‌తో విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందని అనంతసాగరం ఎస్‌ఐ రఘునాథ రావు సూచించారు. అనంతసాగరంలోని వికాస్ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. క్షణికావేశంతో గొడవలకు పాల్పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహులు, డాక్టర్ కరుణాకర్, లైబ్రేరియన్ నారాయణరావు, సాగరం ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పెంచలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎంఏవై సద్వినియోగం చేసుకోండి

ఏఎస్‌పేట: ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ ఏఈ రవి తెలిపారు. శనివారం ఆయన జమ్మవరం గ్రామంలో సర్పంచ్ సుశీల అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నిరుపేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. దీనిపై గతంలో పల్స్‌సర్వే నిర్వహించి అర్హుల జాబితాను తయారు చేశామన్నారు. ఆ జాబితాలో పేర్లు లేనివారు మరలా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం అర్హుల జాబితాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు శారద, తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల ఆగడాలు అరికట్టాలి



సీఐ ఖాజావలికి వినతిపత్రం అందచేస్తున్న టీఎన్‌ఎస్‌ఎఫ్ నేతలు

ఆత్మకూరు: పట్టణంలో ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని టీఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్.శివారెడ్డి పేర్కొన్నారు. ఈ మేర టీఎన్‌ఎస్‌ఎఫ్ నేతలు శనివారం సీఐ షేక్ ఖాజావలికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ సెంటర్‌లో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు పలువురు విద్యార్థులు గ్రామాలకు వెళ్లేందుకు ఎదురుచూస్తుంటారన్నారు. ఆ సమయంలో బస్టాండ్ ఆవరణలో ఆకతాయిలు మద్యంసేవించి విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు ర్యాగింగ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతసాగరం పోలీసుస్టేషన్ తనిఖీ

అనంతసాగరం: అనంతసాగరం పోలీసుస్టేషన్‌ను ఆత్మకూరు సీఐ ఖాజావలి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు అందచేశారు. పెండింగ్ కేసులు లేకుండా చూడాలన్నారు. శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎస్‌ఐ రఘునాథరావు, సిబ్బంది ఉన్నారు.

గ్రంథాలయంలో పుస్తక హుండీ ఏర్పాటు



గ్రంథాలయంలో పుస్తక హుండీని ప్రారంభిస్తున్న పాఠకులు

అనంతసాగరం: స్థానిక గ్రంథాలయంలో శనివారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పుస్తక హుండీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి నారాయణరావు మాట్లాడుతూ ప్రజలు తాము చదివి, వదిలేసిన పుస్తకాలను నేటి యువత చదువుకునేందుకు వీలుగా, వాటిని పుస్తక హుండీలో వేయాలని పిలుపునిచ్చారు. తొలి రోజే పది పుస్తకాలు హుండీలో వేయడంతో ఆయన దాతలను అభినందించారు. గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని పాఠకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి, స్థానిక నేత బత్రెడ్డి జనార్దన్‌రెడ్డి, డాక్టర్ కరుణాకర్, పాఠకులు పాల్గొన్నారు.

పక్కా ఇళ్ల నిర్మాణంలో ఆధునిక టెక్నాలజీ!

● హౌసింగ్ ఎండీ మైథిన్‌దివాన్

ఆత్మకూరు: మున్సిపాలిటీల్లో అర్హులైన పేదలందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఆధునిక టెక్నాలజీతో పక్కాగృహాల నిర్మిస్తున్నట్లు హౌసింగ్ ఎండీ మైథిన్‌దివాన్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆత్మకూరు మున్సిపాలిటీలో పక్కాగృహాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గతంలో కన్వెన్షన్ టెక్నాలజీతో పక్కాగృహాలు నిర్మించేవారని, ప్రస్తుతం మౌంటీ టెక్నాలజీ పాటిస్తున్నామన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో మొదటివిడతగా 32 ఎకరాల్లో 1,028 పక్కాగృహాల పనులు మొదలయ్యాయన్నారు. ఎంపికైనవారు ఈ నెల 15 లోపు తమ వాటా మొత్తం బ్యాంకులో డిపాజిట్ చేసి మున్సిపాలిటీలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే ఇల్లు రద్దయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. రెండవ విడతలో 938 పక్కాగృహాలు మంజూరు అయ్యాయన్నారు. జీ+2



ఇళ్ల సముదాయం మ్యాప్‌ను పరిశీలిస్తున్న హౌసింగ్ ఎండీ మైథిన్‌దివాన్

విధానంలో నిర్మించే ఈ గృహ సముదాయంలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. సంక్రాంతి లోపు ఆత్మకూరులో 10 శాతం ఇళ్లు పూర్తవుతాయన్నారు. 15 నెలల్లో 1,028 పక్కాగృహాల నిర్మాణం పూరికి అధికారులు, కాంట్రాక్టర్లు కృషి చేయాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ షేక్ ఖాదర్‌బాషా, టీఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్.శివారెడ్డి, హౌసింగ్ ఎస్‌ఈ కె.జైలుసైమన్, ఈఈ ధనలక్ష్మి, డీఈలు శ్యామ్‌బాబు, శివప్రసాద్, ఏఈ వెంకటముని, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై గ్రామసభలు

చేజర్ల: మండలంలో పక్కాగృహాల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి పాడేరు, కాకివాయి, ఓబులాయపల్లి, నెర్నూరు తదితర గ్రామాల్లో శనివారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ గృహనిర్మాణం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. బేస్‌మెంట్ పూర్తయితేనే ఇల్లు మంజూరు చేస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసీల్దారు హమీద్, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

తుప్పు పడుతున్న బడికొస్తా సైకిళ్లు!



సంగం ఉన్నత పాఠశాలలో మిగిలిపోయిన సైకిళ్లు

సంగం: బడికొస్తా పథకం కింద సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంజూరైన సైకిళ్లలో కొన్ని పంపిణీకి నోచుకోక తుప్పు పడుతున్నాయి. జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికలకు పంపిణీ చేసేందుకు సైకిళ్లు మంజూరయ్యాయి. పలు పాఠశాలల్లో గత మార్చిలోనే వాటిని పంపిణీ చేశారు. సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రం పాఠశాలలు ప్రారంభమైన తరువాత డీఈవో కార్యాలయం విడుదల చేసిన జాబితా ప్రకారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఆ జాబితాలో ఉన్న కొందరు ప్రైవేటు పాఠశాలలకు, ఇతర పాఠశాలలకు వెళ్లడంతో సుమారు 14 సైకిళ్లు మిగిలిపోయాయి. మిగిలిన ఈ సైకిళ్లను ఎవరికి ఇవ్వాలో తెలియక వాటిని ఓ గదిలో భద్రపరచారు. అధికారులు స్పందించి వీటిని అర్హత కలిగిన బాలికలకు పంపిణీ చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు.

టీడీపీ ఎస్సీసెల్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

సంగం: సంగం మండలం టీడీపీ ఎస్సీసెల్ నూతన కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల ఎస్సీసెల్ అధ్యక్షుడుగా ఉడ్‌హౌస్‌పేటకు చెందిన ఉక్కాల శ్రీనివాసులును ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గద్దం చిన్నకొండయ్య, మరో ఐదుగురిని కార్యవర్గసభ్యులుగా, ఆరుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీసెల్ నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాలను అర్హులకు అందించేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తల్లిపాల విశిష్టతపై ర్యాలీ

సంగం: ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి పేర్కొన్నారు. శనివారం మండలంలోని తరుణవాయి గ్రామంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: చేజర్ల సెక్టార్‌లోని చిత్తలూరు-1 అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీకార్యకర్త, ఏఎన్‌ఎం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



చిత్తలూరులో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

గర్భిణులు, మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త లీలావతి తదితరులు పాల్గొన్నారు.

డివైడర్లలో మొక్కల పెంపకానికి చర్యలు



డివైడర్‌లో మట్టిని తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

ఆత్మకూరు: మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరుపాళెం సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ప్రధాన రహదారికి మధ్యలో ఉన్న డివైడర్‌లో పూలమొక్కల పెంపకానికి రూ.25 లక్షల నిధులు మంజూరయ్యాయి. నెల్లూరుకు చెందిన కాంట్రాక్టర్ శనివారం పనులు ప్రారంభించారు. డివైడర్‌లో ఉన్న మట్టిని తొలగించి కొత్తమట్టిని నింపే పనులు చేస్తున్నారు. డివైడర్‌లో పూలమొక్కల సొగసుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పూర్తయితే ఆత్మకూరు పట్టణం మరింత శోభను సంతరించుకోనుంది.

ట్రాక్టర్ డ్రైవర్‌పై ఎస్‌ఐ వీరంగం

● బాధితుడిని ఆస్పత్రికి తరలించిన స్థానికులు

ఏఎస్‌పేట : ఇసుక రీచ్ నుంచి ట్రాక్టర్‌లో ఇసుక తీసుకెళ్తున్న డ్రైవర్‌ను ఆపి ఏఎస్‌పేట ఎస్సై వీరప్రతాప్ విచక్షణా రహితంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాడు. అనుమసముద్రం గ్రామానికి చెందిన రమణయ్య సంగంలోని ఇసుక రీచ్ నుంచి ట్రాక్టర్‌లో ఇసుక తీసుకుని వెళ్తుండగా ఆత్మకూరు మండలం పరిధిలోని ముస్తాపురం గ్రామం వద్ద ఏఎస్‌పేట ఎస్సై వీరప్రతాప్ ట్రాక్టర్‌ను ఆపి వివరాలు



బాధితుడు రమణయ్య

అడగగా, తాను సంగం ఇసుక రీచ్‌నుంచి తీసుకువస్తున్నామని చెబుతున్నా, వినకుండా విచక్షణా రహితంగా కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో బాధితుడిని స్థానికులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై అనుమసముద్రం గ్రామ సర్పంచు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎన్ఎస్‌యూఐ విద్యార్థులు

చరిత్ర ఘనం.. వర్తమానం దైన్యం!

- పూర్వ వైభవం కోల్పోయిన ఎస్ఎంజీ పాఠశాల
- శిథిలావస్థలో భవనాలు
- చెట్ల కింద చదువులు

గూడూరు: ఎస్ఎంజీ (షిఎట్‌బ్లే మెమోరియల్ గర్ల్స్) పాఠశాల చరిత్ర నాడు ఎంతో ఘనమైనది. వర్తమానం దయనీయంగా మారింది. ఒకప్పుడు ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించి అలరాడిన ఈ విద్యాలయాలు నేడు అధ్వాన స్థితికి చేరాయి. పట్టణంలో 1869వ సంవత్సరంలో బ్రిటీషు వారి పాలనలో జర్మనీ దేశస్థులు సౌత్‌ఆంధ్రా లూథరన్ చర్చి ఆధ్వర్యంలో బాలికల చదువు కోసం ఎస్ఎంజీ ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. అనంతరం కోఎడ్యుకేషన్ ప్రవేశపెట్టారు. 1941లో ఈ పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా పదోన్నతి కల్పించారు. స్వాతంత్రం అనంతరం 1953లో విద్యార్థినులకు వసతి గృహాలు ఏర్పాటు చేశారు. 1964లో ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దారు. ఈ క్రమంలో 70వ దశకంలో డివిజన్‌లో మొట్టమొదటిగా ఇంగ్లీషు మీడియంలో పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టారు. దీంతో ఆ కాలంలో పట్టణంలోని కాన్వెంట్‌లు సైతం ఈ పాఠశాలతో పోటీ పడలేక మూసివేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ పాఠశాల డివిజన్ స్థాయిలో క్రమశిక్షణకు మారుపేరుగా గుర్తింపు పొందింది. ఈ పాఠశాలను మిస్సమ్మ బడిగా కూడా పిలిచేవారు. ఈ పాఠశాలలో చదివేందుకు అవకాశం కలగడం గొప్ప విషయంగా పేర్కొనేవారు. ఇంతటి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించిన ఈ పాఠశాల అనంతరం ఎయిడెడ్ పాఠశాలగా రూపాంతరం చెంది క్రమేపీ నిరాదరణకు గురైంది. ప్రస్తుతం పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఒకప్పుడు వేల సంఖ్యలో విద్యార్థులు అభ్యసించిన ఈ పాఠశాలల్లో ప్రస్తుతం 150 మంది లోపు మాత్రమే విద్యార్థులు ఉన్నారు. అదేవిధంగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా మరో నలుగురు విద్యా వలంటీర్ల ద్వారా చెట్ల కింద పాఠశాలను నడుపుతున్నారు. దీంతో ఈ పాఠశాలను చూస్తున్న ప్రజలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఎందరికో విద్యాభ్యాసం నేర్పించిన ఈ పాఠశాల నిరాదరణకు గురవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు ఎస్ఏఎల్‌సీ, అటు ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడంతో పాఠశాల పూర్తిగా నిరాదరణకు గురైంది. పాఠశాల భవనాలను మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు వసతులు కల్పించాల్సి ఉంది. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. కనీసం ఈ పాఠశాల అభివృద్ధికి పూర్వపు విద్యార్థులైనా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. ఇదిలావుండగా ఈ పాఠశాల ఆవరణలో గతంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ విగ్రహం ఏర్పాటులపై స్థానికులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ విగ్రహం మాత్రం అక్కడే దర్శనమిస్తుంది.



ఎస్ఎం ప్రాథమిక పాఠశాల


ఎస్ఎంజీ ఉన్నత పాఠశాల

పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి



బాలికలు చదివేందుకు ఏర్పాటు చేసిన ఎస్ఎంజీ పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం పట్టణంలో అందరికీ సౌకర్యవంతంగా ఉండి ఇంత విస్తీర్ణం కలిగిన పాఠశాలలు ఎక్కడా లేవు. అధికారులు ఈ పాఠశాలను అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకోవాలి.

- చిరంజీవి గౌడ్


అధ్వానంగా కళాశాల ఆవరణ

పాఠశాలకు పూర్వ వైభవం తేవాలి



గతంలో పట్టణం నడిబొడ్డులోని ఈ పాఠశాలకు ఎంతో గుర్తింపు ఉండేది. పట్టణం అభివృద్ధి చెందని రోజులలో ఎంతో క్రమశిక్షణతో విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను అందించడంతో విద్యార్థినీలతో కళకళాడేది, తిరిగి పూర్వ వైభవం తెచ్చేలా అభివృద్ధి చేయాలి.

- శ్రీనివాసులు

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో రాస్తారోకో

గూడూరు(టౌన్): విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో స్థానిక బనిగిసాహెబ్ పేట సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ డివిజన్ కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్‌మెంట్స్ విడుదల చేయకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాల ఒత్తిడిలను విద్యార్థులు తట్టుకోలేకున్నారన్నారు. దీంతో విద్యార్థులలో ఆందోళన నెలకొందన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రవి, సాయి, అబ్బాస్, ఆశోక్, వెంకటేష్, సుధీర్, శ్రీను, సాయిరాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

● ఇంటర్వ్యూ



పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధికి చర్యలు

● డాక్టర్ సురేష్‌కుమార్, పశు వైద్యుడు, చెన్నూరు

? గ్రామాల్లో పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

! ప్రతి పంచాయతీలో 5 ఎకరాల పొలాన్ని ప్రభుత్వం ఏడాదికి ఎకరా రూ. 20 వేలు చొప్పున లీజుకు తీసుకుని పొదుపు మహిళల ద్వారా పశుగ్రాసం పెంచి పాడీ రైతలకు కిలో రూపాయి వంతున అందజేస్తారు. ఈ పశుగ్రాస క్షేత్రాల ద్వారా గడ్డి కొరతను నియంత్రించవచ్చు. వీటి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

? ఈ సీజన్‌లో జీవాలకు వచ్చే వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలేమిటి.

! పుట్టిన దూడలకు వ్యాధులు సోకకుండా డీవార్మింగ్ మందులు వాడాలి. 5 నెలలు దాటిన దూడలకు పచ్చిదొమ్మ టీకాలు వేయించుకోవడం ద్వారా ఈ సీజనల్‌లో వచ్చే వ్యాధులను అదుపుచేయవచ్చు.

? పశుగ్రాసం కొరత తీర్చేందుకు విత్తనాలను అందజేస్తున్నారా.

! పాడి రైతులకు పశుగ్రాస విత్తనాలు 75 శాతం రాయితీతో ప్రభుత్వం అందిస్తుంది. రైతులు కిలో విత్తనాలకు రూ. 14.10 పైసలు చెల్లిస్తే పశుగ్రాస విత్తనాలు అందజేస్తారు. త్వరలో ఈ విత్తనాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- గూడూరురూరల్

పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

గూడూరు(రూరల్): స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం మేనకూరు సెజ్‌కు చెందిన జల్‌క్యాప్స్ కంపెనీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో శుక్ర, శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 65 మంది వివిధ కళాశాలలకు చెందిన మెకానికల్ డిప్లొమో, ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు ఎంపికలకు హాజరయ్యారన్నారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించిన కంపెనీ ప్రతినిధులు ఎంపికైన వారి వివరాలను వచ్చే వారంలో ప్రకటిస్తామని తెలిపారన్నారు. తాము పరిసరాల ప్రాంతాల్లో పలు కంపెనీల ప్రతినిధులతో చర్చించి క్యాంపస్ ఎంపికలు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. దీంతో తమ కళాశాలలో చదివే విద్యార్థులకు చదువు పూర్తికాగానే ఉద్యోగావకాశాలు దొరుకుతున్నాయన్నారు. విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. దీంతో ఉద్యోగావకాశాలు మెరుగుపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పొనకా శ్రీనివాసులురెడ్డి, కంపెనీ ప్రతినిధులు చంద్రశేఖర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

నెల్లటూరులో పశువైద్య శిబిరం

గూడూరు(రూరల్): మండలంలోని నెల్లటూరు గ్రామంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యుడు సురేష్ మాట్లాడుతూ పశుసంవర్ధక దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లటూరు గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించామన్నారు. ఎదకు రాని పశువులను గుర్తించి ప్రత్యేక చికిత్సలు చేసి మందులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, పాడిరైతులు పాల్గొన్నారు.

ఎంసీఏ, ఎంబీఏ విద్యార్థులకు అవగాహన

గూడూరు: ఎంసీఏ, ఎంబీఏ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు ఆకాశమే హద్దు అన్నట్లుగా ఉన్నాయని హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ హెడ్ క్లయింట్ సంస్థ ప్రతినిధి పీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు ఉద్యోగావకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీఏ కోర్సును ఎంపిక చేసుకున్నప్పుడు ఏయే విభాగాలలో ఎలాంటి ఉద్యోగావకాశాలు ఉంటాయనే దానిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మనలోని నైపుణ్యాలను పెంపొందించుకుంటే అవకాశాలు అందిపుచ్చుకుని రాణించవచ్చునన్నారు. ప్రతి ఏటా 11.50 లక్షల మంది ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారన్నారు. ఆ స్థాయిలో అందరికీ ఉద్యోగావకాశాలు లభించడం లేదన్నారు. ఏంబీఏ ద్వారా మనలోని ప్రతిభ చాటకలిగితే అతి తక్కువ కాలంలోనే ఉన్నత శిఖరాలకు చేరవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వరరావు, విజయభాస్కర్‌రెడ్డి, బీవీ రెడ్డి, వివిధ విభాగాల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధి శ్రీనివాసరావు


వృద్ధులకు దుస్తుల అందజేస్తున్న దాతలు

వృద్ధులకు దుస్తుల పంపిణీ

గూడూరు(టౌన్): స్థానిక ఆశోక్‌నగర్ సమీపంలోని తిరుమల వృద్ధాశ్రమంలో శనివారం సూళ్లూరుపేట మండలం కోటాపోలూరు గ్రామానికి చెందిన బద్దెపూడి దశరథరామిరెడ్డి జ్ఞాపకార్థం బద్దెపూడి రవీంద్రరెడ్డి దాతృత్వంతో వృద్ధులకు ఆహార పొట్లాలు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మన్నెమాల బిందు మహేశ్వరి, మన్నెమాల మహేశ్వరరెడ్డి, గీతమ్మ, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	డీజే
సుందరమహల్:	వాసుకి
సీవీ :	ఫిదా
సంగం:	గౌతమనంద

కోట

ఆర్ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	దండుపాళ్యం -2
అరుణ:	గౌతమనంద

ఆంధ్రజ్యోతి
గూడూరు జోన్
ఆదివారం, 6 ఆగస్టు 2017
5
చిల్లకూరు । వాకాడు । కోట

విద్యార్థులకు దంత పరీక్షలు

గూడూరు(టౌన్): పట్టణంలోని ఆరుంధతీయవాడ ప్రాథమిక పాఠశాలలో వైజేపీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పార్థ దంత వైద్యశాల సహకారంతో శనివారం విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ దంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవన్నారు. వైద్యులు విద్యార్థులకు దంతాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా బ్రష్‌లు, పేస్టులు అందించారు. ఈ కార్యక్రమంలో మురళీనాయుడు, ఆర్‌వీరావు, ఎల్‌వీ సుబ్బయ్య, వైద్యులు నాగార్జున, శ్రీనివాస్, చందన, హెచ్‌ఎం కృష్ణ, రామకృష్ణగౌడ్, రహిమాన్ పాల్గొన్నారు.

సీఎంపై జగన్ వ్యాఖ్యలు అమానుషం

● ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి నంద్యాలలో చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో విలేఖరులతో వారు మాట్లాడుతూ జగన్ వ్యాఖ్యలు సభ్య సమాజం ఛీదరించుకునేలా ఉన్నాయన్నారు. సీఎం చంద్రబాబుకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండటంతో దేశ విదేశాలలో కీర్తి గడిస్తున్నారన్నారు. అలాంటి చంద్రబాబును నడిరోడ్డులో కాల్చి చంపాలన్న అన్న జగన్‌ను రాష్ట్ర ప్రజలు తప్పు పడుతున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని వర్గాలకు మేలు చేకూరేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంటే జగన్‌కు మాత్రం అధికార దాహంతో ఆయన చేస్తున్న వ్యాఖ్యల ద్వారా ఫ్యాక్షనిజం దాగి ఉందన్నారు. ఎంత రెచ్చగొట్టినా నంద్యాలలో టీడీపీ విజయకేతనం ఎగురవేయడం తథ్యమన్నారు. రాజకీయ సలహాదారుడు పీకేను ముందు ఉంచుకుని బహిరంగసభలలో ఆవేశంగా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు చేస్తే ప్రజల్లో చులకన భావం ఏర్పడుతుందన్నారు.

మోకాలి కీళ్ల మార్పిడికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

మోకాళ్ల కీళ్ల మార్పిడికి గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో ప్రభుత్వం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ తెలిపారు. తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు జరుగుతున్నా అక్కడ రోగుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుంటూరు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. త్వరలో ప్రతి జిల్లాలో కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గోను శివకుమార్, అజిత్‌కుమార్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, సర్వోత్తమరెడ్డి, ఉప్పాల ప్రసాద్‌గౌడ్, బొమ్మిరెడ్డి మధురెడ్డి పాల్గొన్నారు.


బీమా చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

చంద్రన్న బీమా చెక్కుల పంపిణీ

చంద్రన్న బీమా పథకం ద్వారా 15 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.23.70 లక్షల పరిహారం చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో రూ.11.20 లక్షలు, మండల పరిధిలోని రూ.12.50 లక్షల పరిహారం అందజేశామన్నారు. కేవలం ఏడాదికి రూ.15లు చెల్లించడం ద్వారా చంద్రన్న బీమా పథకంలో భాగస్వామ్యులు కావచ్చునన్నారు. ఇప్పటికి ఈ పథకంలో చేరని తన నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ, ఎస్టీలకు ప్రీమియం తాను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన, టీడీపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్లురాజు, ఏఎంసీ చైర్మన్ బొల్లినేని కోటేశ్వరరావు, జడ్పీటీసీ బొమ్మిరెడ్డి పద్మ, వైస్ ఎంపీపీ మట్టం శ్రావణి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, నాగరాజు, తాళ్ల పరమేశ్వరగౌడ్, కొణతం సురేష్, ఎంజేటి చంద్రయ్య, పొంగులూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్


తహసీల్దారుతో సమావేశమైన ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్

గూడూరు(రూరల్): స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని శనివారం ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ సందర్శించారు. తహసీల్దారు కార్యాలయంలో పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దారు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని విందూరు పరిధిలోని భూవివాదానికి సంబంధించి వాది, ప్రతివాదులకు సంబంధించిన అడ్వకేట్ల వాదనలు జరిగాయి. వీటిని నిశితంగా పరిశీలించారు. అనంతరం పలు రికార్డుల నమోదు, నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.

'ఉపాధి' కూలి చెల్లింపునకు చర్యలు


మాట్లాడుతున్న ఎంపీడీవో విజయేంద్రకుమార్

చిల్లకూరు: ఉపాధి కూలీలకు నగదు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో విజయేంద్రకుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఏరూరు గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. కూలీలకు త్వరగా నగదు అందించేందుకు బ్యాంకు పుస్తకం, ఆధార్ కార్డు, అంగీకార పత్రాలను సేకరించి బ్యాంకులలో అందజేశామన్నారు. అర్హులైన వారికి గృహాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేవూరు నాగరాజు, ఏఈ భాస్కర్‌రావు, సిరాజ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

గుళికలు తిని ఒకరి ఆత్మహత్యా యత్నం

చిల్లకూరు: మండలంలోని అంకులపాటూరు గ్రామంలో శనివారం ఓ వ్యక్తి గుళికలు తిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన లక్ష్మయ్య కుటుంబ కలహాల వలన కలత చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడి అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు గుర్తించి చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దివ్యాంగులకు ఫలసరుకుల పంపిణీ

గూడూరు: పట్టణంలోని వీరభద్రస్వామి ఆలయంలో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల సహకారం, అమరావతి దాతృత్వంతో దివ్యాంగులకు శనివారం ఫలసరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి, సౌందర్యమ్మ, ప్రభారెడ్డి, స్నేహలతారెడ్డి, విష్ణువందన, లక్ష్మి, డాక్టర్ సుగుణ, జీవని, జానా సుధీర్, రాజేష్, శ్రీనివాసాచారి, శ్రీధర్ కోడిపర్తి, రామలింగం తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగులకు ఫలసరుకులు అందజేస్తున్న 'రెడ్' సభ్యులు

రైల్వేస్టేషన్‌లో డీఆర్‌ఎం తనిఖీ

గూడూరు: స్థానిక రైల్వేస్టేషన్‌ను శనివారం రైల్వే డీఆర్‌ఎం ధనుంజయులు తనిఖీ చేశారు. ప్లాట్‌ఫామ్‌లు, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణికులకు సరైన ఆహారం అందిస్తున్నారా లేదా అని క్యాంటిన్‌లను పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నుంచి గూడూరు వరకు ఉన్న రైల్వేస్టేషన్‌లను పరిశీలిస్తున్నామన్నారు. రైల్వేస్టేషన్‌లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో ప్రయాణికులకు అందించే ఆహార పదార్థాలు నాణ్యతా ప్రమాణాలతో ఉండాలన్నారు. ఆయన వెంట డీసీఎం చంద్రశేఖర్, స్టేషన్ మేనేజర్ తిలగం, సతీష్‌కుమార్, త్యాగి తదితరులు ఉన్నారు.


రైల్వేస్టేషన్ పరిశీలిస్తున్న డీఆర్‌ఎం ధనుంజయులు

దీర్ఘకాలిక సెలవుపై ఎంపీడీవో బ్రహ్మయ్య

కోట: ఎంపీడీవో బ్రహ్మయ్య శనివారం నుంచి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిపోయారు. ఈ మేరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా ప్రస్తుత పంచాయతీ విస్తరణ అధికారి కల్పనను జిల్లా పరిషత్ అధికారులు నియమించారు. ఈ నెల 14 తేదీ వరకు ఎంపీడీవో బ్రహ్మయ్య సెలవుపై వెళ్లి ఉన్నారు. అటు తర్వాత కూడా ఆయన సెలవును పొడిగించవచ్చని పలువురు అధికారులు చెబుతున్నారు.

ఎమ్మార్ వ్యాక్సిన్‌పై అవగాహన

కోట: నిరుపేద పిల్లలు వికలత్వం, జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖరీదైన ఎమ్మార్ వ్యాక్సిన్ వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని శ్రీనివాస్ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ సురేంద్రరెడ్డి అన్నారు. తల్లిదండ్రులు అవగాహన పెంచుకుని పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలన్నారు.

గాయపడిన యువకుడి మృతి

చిల్లకూరు: మండలంలోని రామారెడ్డిపాళెం సమీపంలో శుక్రవారం వంతెన గోడను బైక్ ఢీకొన్న ఘటనలో గాయపడిన అశోక్(26) శనివారం నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

అర్హులందరికీ పక్కా గృహాలు


గ్రామసభలో పాల్గొన్న అధికారులు

కోట: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తామని తహసీల్దార్ రోజ్‌మాండ్ అన్నారు. మండలంలోని వెంకన్నపాళెం, తిమ్మానాయుడుపాళెం, కేశవరం, మద్దాలి గ్రామాలలో శనివారం పక్కా గృహాల మంజూరుపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ప్రజల సమక్షంలోనే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. అదేవిధంగా పక్కాగృహాల ఆవశ్యకత, ప్రభుత్వ నిబంధనలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి కల్పన, వ్యవసాయాధికారిణి నిర్మల, హౌసింగ్ ఏఈ షఫీ పాల్గొన్నారు.

తల్లిపాలపై అవగాహన ర్యాలీ

గూడూరు(రూరల్): మండలంలోని చెన్నూరు 3వ దళితవాడ అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలన్నారు. దీంతో చిన్నారులకు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కామాక్షమ్మ, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు: స్థానిక దళితవాడ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బాలింతలు, గర్భిణులకు తల్లిపాల విశిష్టతపై అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, రమణమ్మ పాల్గొన్నారు.

కోట: తల్లిపాలలో అత్యంత పోషక విలువలు ఉన్నాయని వాటిపై తల్లులకు అవగాహన అవసరమని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మండలంలోని తిమ్మానాయుడుపాళెం, శ్యామసుందరపురం గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేశారు. కోట పంచాయతీ పరిధిలోని పలు అంగన్‌కేంద్రాల వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.


గూడూరు(రూరల్): చెన్నూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

ఆంధ్రజ్యోతి
ఆదివారం, 6 ఆగస్టు 2017
నాయుడుపేట 13
నాయుడుపేట । నాయుడుపేట రూరల్

15 నుంచి చంద్రన్న బీమా పునఃప్రారంభం

నాయుడుపేట : పేద కుటుంబాలకు చంద్రన్న బీమాద్వారా 5 లక్షల రూపాయలు అందజేస్తున్న చంద్రన్నబీమా ఆగస్టు 15 నుంచి పునఃప్రారంభం అవుతున్నట్లు కమిషనర్ ఆవినేని ప్రసాద్ తెలిపారు. నాయుడుపేట నగరపంచాయతీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డులు ఉన్నవారు కేవలం 15 రూపాయలు చెల్లిస్తే వారికి 5 లక్షల రూపాయల వరకు చంద్రన్నబీమా ద్వారా అందుతుందన్నారు. ప్రమాద వశాత్తు మృతి చెందినా, శాశ్వత అంగవైకల్యం కలిగిన రూ. 5 లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి దాదాపు 2.5 లక్షలు, సహజమరణానికి 30వేల రూపాయలు అందుతాయన్నారు.


గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి..


అసంపూర్తిగా పాఠశాల భవనం

సమస్యల సుడిలో..

● తాగునీటికి తహతహ ● అధ్వానంగా రోడ్లు ● మౌళిక వసతులెరగని సూరపు అగ్రహారం

దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం పోలిరెడ్డిపాళెం పంచాయతీలోని సూరపుఅగ్రహారం సమస్యల సుడిలో కొట్టు మిట్టాడుతుంది. అడవితో కప్పబడిన ఈ గ్రామం అడవిలో అగ్రహారంగా కూడా పిలువబడుతోంది. పేరుకు అగ్రహారమైన మురికివాడల్లో ఉన్న సమస్యలన్నీ ఇక్కడ తాండవిస్తున్నాయి. అక్షరాస్యత శాతం తక్కువగా ఉండే ఈ గ్రామంలో ప్రశ్నించే మనస్తత్వం లేకపోవడంతో అభివృద్ధికి దూరంగా ఉంటున్నారు.

తాగునీటికి కటకట: తాగునీటికి సూరపుఅగ్రహారం తహతహలాడుతోంది. గ్రామంలో మంచినీటి పథకం లేదు. ఇటీవల ఏర్పాటు చేసిన మంచినీటి పథకానికి సగం పనులే చేసి వదిలేశారు. రాతినేల కలిగిన ఈ గ్రామంలో నీరు దొరకడం కష్టం. అటువంటిది రిగ్‌బోర్లు వేస్తే కాస్త నీరు దొరుకుతుంది. అటువంటిది వేసిన బోర్లు పాడైతే వాటికి మరమ్మతులు చేయని పరిస్థితి. గ్రామంలో ఐదు చేతి బోర్లు ఉంటే ఒక్కటి మాత్రమే


చేతి బోరు ఇలా...

పనిచేస్తుంది. మిగిలిన బోర్లకు హెడ్ లేకుండా పాడైపోయాయి. నీటికి ఇన్ని ఇక్కట్లు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. స్థానిక ఆలయానికి ఎదురుగా ఉన్న చేతిబోరులో తాగడానికి పనికి వచ్చే నీరు వస్తున్నప్పటికీ ఆ బోరు మరమ్మతులకు గురైంది. ప్రస్తుతం తాగునీటిని ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్నారు. అయితే ట్యాంకర్ రాని సమయంలో మాత్రం గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న పొలాల్లోని నేలబావి వద్దకు మహిళలు క్యూకట్టాల్సిన పరిస్థితి.

అధ్వాన్నపు రోడ్లు : సూరపు అగ్రహారంలో వీధులు, రోడ్లు అధ్వాన్నంగా మారాయి. గ్రామానికి ప్రధానమైన రోడ్డు బురదమయంగా దర్శనమిస్తుంది. చిన్నపాటి చినుకులకు ఈ రోడ్డు చిత్తడిచిత్తడిగా మారుతోంది. ప్రధాన రోడ్డు నుంచి గ్రామంలోకి రహదారి సౌకర్యంగా లేకపోవడంతో కాలిబాటతో సరిపుచ్చుకోవాల్సి వస్తోంది. గ్రామంలో వీధులు గోతులమయంగా మారాయి. అక్కడక్కడ మురికి కూపాలతో కూడిన నీటిగుంతలు దర్శనమిస్తున్నాయి.

వెలగని వీధి దీపాలు : పంచాయతీ పాలక వర్గం పట్టించుకోకపోవడంతో రాత్రి అయితే సూరపుఅగ్రహారం చీకట్లోకి మగ్గుతోంది. విద్యుత్ దీపాల ఏర్పాటుకు అన్నీ వసతులు ఉన్నప్పటికీ ఇక్కడ చొరవచూపని పరిస్థితి. దీంతో రాత్రివేళల్లో రాకపోకలు సాగించాలంటే అవస్థలు పడుతున్నారు.

అసంపూర్తిగా పాఠశాల భవనం : సూరపుఅగ్రహారంలో పాఠశాల భవన నిర్మాణంలో ఆగిపోయి ఉంది. గ్రామంలో మూడేళ్ళ క్రితం పాఠశాల భవనం నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే నిధుల కొరతతో ఆ భవన పనులు మధ్యలో ఆపివేశారు. పాఠశాల నిర్వహణ పాత భవనంలోనే కొనసాగుతుంది. ఇలా గ్రామంలో అడుగడుగునా సమస్యలు ఉన్నా స్పందించే నాయకులు, అధికారులు లేకపోవడంతో అభివృద్ధిలో వెనకడుగు వేస్తుంది. ఇప్పటికైనా పాలకులు పట్టించుకుని గ్రామానికి మౌళిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది.

బోరును పాడుచేశారు



గ్రామంలో దేవాలయం ఎదురుగా తాగడానికి ఉపయోగపడే చేతిబోరు ఉంది. దానికి మోటారు పెట్టి పైపులైన్ ద్వారా గ్రామానికి సరఫరా చేయాలని విప్పేశారు. తీరా మోటారు అమర్చకుండానే వదిలేశారు. దీంతో ఆ బోరు పాడైంది. కొత్త స్కీమ్ ఏర్పాటు చేస్తే కరెంట్ సౌకర్యం లేదని పనులు ఆపేశారు. నీటికి ఇబ్బంది పడుతున్నాం. మా గోడు పట్టించుకోవాలి.

- కాటూరు మణి

రోడ్లు బాగు చేయండి



గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు. ప్రధాన రోడ్డు నుంచి గ్రామంలోకి వచ్చే రోడ్డు దారుణంగా ఉంది. చినకు పడితే రాకపోకలు సాగించలేం. అలాగే గ్రామంలోకి రోడ్డు ఏర్పాటు చేయాలి. అదేవిధంగా వీధి దీపాలు అమర్చాలి అడవిలో బతికేవాళ్లం.. మావైపు అధికారులు కనికరించాలి.

- బట్టా వెంకటరత్నయ్య

వృద్ధురాలి మృతి


వృద్ధురాలి మృతదేహం

తడ : గుర్తు తెలియని ఓ వృద్ధురాలు మృతి చెందింది. బీములవారిపాళెం చెక్ పోస్టు సమీపంలో శనివారం తెల్లవారుజామున డివైడర్ల మధ్య ఓ వృద్ధురాలు (80) అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆమెను సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందింది. కాగా వృద్ధురాలి వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లేకపోవడంతో ఆమె ఆచూకీ తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

నాయుడుపేటరూరల్ : పండ్లూరు గ్రామసమీపంలో ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను శనివారం నాయుడుపేట ఎస్‌ఐ రవినాయక్ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తుండటంతో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

చైర్‌పర్సన్‌కు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పరామర్శ


చైర్‌పర్సన్ దంపతులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ బీద, ఎమ్మెల్యే కురుగొండ్ల

సూళ్లూరుపేట : మున్సిపల్ చైర్ పర్సన్ నూలేటి విజయలక్ష్మి దంపతులను నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పరామర్శించారు. శనివారం సాయంత్రం సూళ్లూరుపేటకు వచ్చిన వారు చైర్‌పర్సన్ ఇంటికి వెళ్లి చైర్ పర్సన్‌ను ఆమె భర్త నూలేటి రమణయ్యను పరామర్శించారు. గత నెలలో చైర్ పర్సన్ కుమార్తె హఠాన్మరణం చెందిన విషయం విదితమే. ఈ క్రమంలో వీరిని పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. వీరివెంట జడ్పీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి, చెంగాళమ్మ ఆలయ మాజీ చైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు పెరుమాళ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తిరుమూరు సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

పెసల దాతృత్వం అభినందనీయం

నాయుడుపేట : పట్టణంలోని పెసల గుర్రప్పశెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 400 మంది పేద విద్యార్థులకు ప్రముఖ పారిశ్రామికవేత్త పెసల రమేష్‌బాబు ఫీజులుకట్టి విద్యాభ్యాసానికి తోడ్పడడం ఎంతో అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గురవయ్య అన్నారు. కళాశాలలో శనివారం పెసల రమేష్‌బాబును అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు పెసల జయబాబు సోదరులు కోట్ల రూపాయల విలువచేసే స్థలాన్ని కళాశాలకు అందజేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ఆర్థిక చేయూత అందిస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఓబ్‌మెన్, దిలీప్, ఈశ్వరయ్య, సురేష్, సుభాషిణి, సుకీర్తి, లక్ష్మి, ప్రసన్న, సులోచన, వెంకటరమణారావు తదితరులు ఉన్నారు.


రమేష్‌బాబును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ గురవయ్య, అధ్యాపకులు

మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు

● జడ్జి జీవీవీఎల్ సరస్వతి

నాయుడుపేట : మానవ తప్పిదాలతోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జీవీవీఎల్ సరస్వతి అన్నారు. నాయుడుపేట కోర్టు ప్రాంగణంలో శనివారం ఆటోలు, టాక్సీలు వివిధ వాహనచోదకులకు వాహనాల రిజిస్ట్రేషన్లు, బ్యాడ్జీలు, డ్రైవింగ్ లైసెన్స్‌ల వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లపై లీగల్ సర్వీస్ కమిటీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్జి సరస్వతి మాట్లాడుతూ మానవుల జన్మ, సహజ మరణాలు దేవుని నిర్ణయం అయితే రోడ్డు ప్రమాదాలు కేవలం మానవతప్పిదాలతో నిమిషానికి ముగ్గురు మృత్యువాత పడుతున్నారన్నారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్‌తోపాటు వాహన చోదకులకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, ఆర్టీవో నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను దాదాపు పూర్తిగా నివారించవచ్చన్నారు. గూడూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆజాద్‌జమీర్ మాట్లాడుతూ వాహన యజమానుదారులకు ఎటువంటి విద్యార్హత లేకున్నప్పటికీ 18 సంవత్సరాలు పైబడితే ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లైసెన్స్‌లు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవినాయక్, న్యాయవాదులు పసల గంగాప్రసాద్, దశయ్యమొదలియార్, సురేష్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జడ్జి సరస్వతి

సక్రమంగా భూ రికార్డుల నిర్వహణ

కోవూరు: భూమి రికార్డులు నూటికి నూరు శాతం సక్రమంగా ఉండాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బీఆర్ అంబేద్కర్ వివరించారు. తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల ప్యూరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన సమావేశంలో మాట్లాడారు. రైతుల పొలం వివరాల్ని రికార్డుల్లో సక్రమంగా పొందుపరచాలన్నారు. పొరపాట్లను రెవెన్యూ సిబ్బంది సరిదిద్దాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 3200 మంది లబ్ధిదారులకు ఈ ఏడాది రూ.39 కోట్ల రుణం అందించామన్నారు. బ్యాంకు లింకేజీ కింద దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారుల్ని ఆగస్టు 3వ వారం నుంచి పరిశీలిస్తామన్నారు.

చెంగాళమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే పాశం

చిట్టమూరు : మండల పరిధిలోని ఆరూరు చెంగాళమ్మ పరమేశ్వరి ప్రథమ వార్షికోత్సవాలకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ శనివారం రాత్రి హాజరయ్యారు. పూర్ణకుంభంతో వేదపండితులు ఎమ్మెల్యేకు సాదరస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో చెంగాళమ్మ ఆలయం అభివృద్ధి చెందిందని ఆలయ కమిటీ చైర్మన్ ఉక్కు జనార్దన్‌ను ఆయన అభినందించారు. ఈయన వెంట ఎంపీపీ ఉక్కు జనార్దన్, టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు, నేతలు గోపాల్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, గుంపర్ల చిన్నారావు, తదితరులు ఉన్నారు.

ఎస్పీ పేరుతో ఫోన్‌కాల్

● ఆరా తీసిన పోలీసులు ● నిందితురాలిపై విచారణ

నాయుడుపేటరూరల్ : హలో నేనే ఎస్పీని మాట్లాడుతున్నాను.. భార్యభర్తల కేసును ఏం చేశారంటూ పెళ్లకూరు పోలీసుస్టేషన్‌కు గురువారం రాత్రి ఓ ఫోన్ కాల్ వచ్చింది. రాత్రి విధుల్లో ఉన్న సిబ్బంది ఎస్పీ అనగానే గాబరపడి సార్‌కు చెబుతామని ఫోన్ పెట్టేశారు. తిరిగి ఇదే ఫోన్ కాల్ నాయుడుపేట పోలీసుస్టేషన్‌కు గురువారం రాత్రి 2 గంటలకు వచ్చింది. దీంతో శుక్రవారం పోలీసులు అసలు ఇదేమి కేసని ఆరా తీశారు. పెళ్లకూరు మండలం చెంబేడు గ్రామానికి చెందిన గీత తన భర్త సుధాకర్‌పై వేధింపుల కేసు పెళ్లకూరు పోలీస్ స్టేషన్‌లో పెట్టింది. దీంతో ఆ కేసు విషయంపై ఎస్పీలాగా తమపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈమేర వచ్చిన ఫోన్‌కాల్స్‌ను ట్రేస్ చేయగా ఆ ఫోన్ పెళ్లకూరులోని గీతదిగా గుర్తించారు. దీంతో శనివారం ఆమెను అదుపులోకి తీసుకుని నాయుడుపేట పోలీసులు విచారిస్తున్నారు.

అభివృద్ధికి ప్రతిపక్షమే అడ్డు..

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద, చిత్రంలో ఎమ్మెల్యే కురుగొండ్ల, వేనాటి తదితరులు

సూళ్లూరుపేట : రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన ప్రతిపక్షం అడ్డంకిగా మారిపోయిందని ప్రతి పనికి అడ్డుపడుతూ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తుందని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఆరోపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ప్రతిపక్షానికి ఆదరణ ఉండదన్న ఉద్దేశ్యంతో దానిని అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. వైఎస్ హాయంలో 2వేల కోట్లు పోలవరం కోసం కేటాయించి ఉంటే ఈ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తిఅయిపోయి ఉండేదని అప్పట్లో మట్టిపనులు చేసి కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చినా తప్పులేదంటూ వ్యాఖ్యానించిన నేతలు ఇక్కడే చూస్తున్నామని ఇటువంటి వారు ప్రతిపక్షంలో ఉండటం దౌర్భాగ్యమని ఆయన చెప్పారు. ఫ్యాక్షన్ సంస్కృతిలో పెరిగి ఆ అలవాట్లను అలాగే కొనసాగిస్తున్నాడని రేపు జరగబోయే నంద్యాల ఎన్నికల్లో అక్కడి ప్రజలు ఓటు ద్వారా ఈ ప్రతిపక్ష నేతనే కాల్చివేస్తారని ప్రతిపక్షమే లేకుండా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు.

ఈ సమావేశంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జడ్పీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి, చెంగాళమ్మ ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, టీడీపీ నేతలు చిట్టేటి పేరుమాల్, వాకిచర్ల రమేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ రాజ్యాంగ ఫలాలు

● ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

నాయుడుపేటరూరల్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వంటి బహుజనులకే కాకుండా అగ్రవర్ణాలకు చెందిన వారికి అంబేద్కర్ రాజ్యాంగ ఫలాలను అందజేశారని ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు తొండా సుధాకర్ అన్నారు. నాయుడుపేట అంబేద్కర్ భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కేవలం బహుజనులకు మాత్రమే సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందజేశారన్నది కేవలం అపోహ మాత్రమేనని దేశంలో కులమతాలకు అతీతంగా వెనుకబడిన వారందరికి రాజ్యాంగ ఫలాలు అందజేసిన మహనీయుడన్నారు. సమావేశం అనంతరం అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడిగా రెండోపర్యాయం తొండా సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా టి.రవిబాబు, కోశాధికారిగా వై. రవి, సలహాదారుడిగా కె. చెంగయ్యను ఎన్నుకోగా, మహిళా ప్రతినిధిగా మాధవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. పరుశురాం, సహకార్యదర్శి. ఎం. వెంకటేశ్వర్లు, జీవీ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. రాజేంద్ర, ఉపాధ్యక్షులు వైడి రామప్రసాద్, ఎం. పాపయ్యను ఎన్నుకున్నారు.

క్రీడాభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే కురుగొండ్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణ


హాజరైన క్రీడాకారులు

ఓజిలి: జిల్లాలోని దాతలు క్రీడాభివృద్ధి సహకరించాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఓజిలికి సమీపంలోని శివంతి ఆదిత్యన్ స్పోర్ట్స్ అకాడమిలో జరుగుతున్న అంతర్‌రాష్ట్ర మినీ వాలీబాల్ పోటీలను ఆయన శనివారం తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలను వివరించారు. అందులో భాగంగానే శివంతి ఆదిత్యన్ స్పోర్ట్స్ అకాడమి జూలై నుంచి శాప్ పరిధిలోకి చేరిందని తెలిపారు. ఇకపై దీనిని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వమే చర్యలు తీసుకుంటుందన్నారు. ఇదే సమయంలో దాతలు కూడా ముందుకొచ్చి క్రీడాభివృద్ధికి సాయం అందించాలన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటైన అకాడమి జిల్లాకే గర్వకారణమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 23 జిల్లాకు చెందిన వాలీబాల్ క్రీడాకారులతో ఈ ప్రాంగణంలోనే పోటీలు నిర్వహించామని ప్రస్తుతం 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు పోటీలు జరుగుతున్న చరిత్ర ఈ అకాడమి స్వొంతం చేసుకుందని రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్, తైక్వాండో రాష్ట్ర అధ్యక్షుడు జీ నాగేశ్వరావు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రమణయ్య, అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఏపీ వాలీబాల్ కార్యదర్శి ఏ రమణారావు, ఉపాధ్యక్షుడు నారాయణరాజు, జడ్పీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మైదాన అభివృద్ధికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేయూత

శివంతి ఆదిత్యన్ స్పోర్ట్స్ అకాడమి అభివృద్ధిలో భాగంగా వెంకటగిరి శాసనసభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తమవంతు సాయం చేస్తామని ప్రకటించారు. స్పోర్ట్స్ అకాడమి ఆవరణంలో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను విరాళంగా అందజేస్తానని ఎమ్మెల్యే కురుగొండ్ల ప్రకటించారు. అదేవిధంగా క్రికెట్ మైదానం అభివృది కోసం అయ్యే ఖర్చును తాను భరిస్తానని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ప్రకటించారు.

చెంగాళమ్మకు చందనాలంకారం


ప్రత్యేక అలంకరణలో చెంగాళమ్మ

చిట్టమూరు : మండలంలోని ఆరూరు శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అమ్మవారి విగ్రహానికి ఉక్కు సురేష్ ఉభయకర్త చందనాలంకరణ చేశారు. మొలకలపూడికి చెందిన వెదనపర్తి రాజగోపాల్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో పూజలు చేశారు. బెంగళూరు నుంచి తెప్పించిన పలు రకాల సుగంధ పరిమళాల పుష్పాలతో ఈ పూజలు జరిగాయి. అనంతరం జరిగిన అర్చన, మంగళహారతుల కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లూరుకు చెందిన ఎం శ్రీనివాసులు, ఎంపీపీ ఉక్కు జనార్దన్ రెండు రోజులు ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ సినీ గాయకుడు రాము సంగీత విభావరి పలువుర్ని అలరించింది.


ఆలయంలో అన్నదానం

మంగానెల్లూరులో తల్లిపాల వారోత్సవాలు


చిట్టమూరు: తల్లిపాల వారోత్సవాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు

సూళ్లూరుపేట/తడ : సూళ్లూరుపేట మండలం మంగానెల్లూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో, తడ మండలం భీములవారిపాళెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లిపాల శ్రేష్ఠత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, వర్కర్లు, పలువురు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చిట్టమూరు : మండలంలోని మల్లాం అంగనవాడీ సెక్టార్ పరిధిలో శనివారం తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. మల్లాం పురవీధుల్లో చిన్నారులతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పౌష్టికాహార పదార్థాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు అధికంగా తీసుకోవాలన్నారు. బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే పాల రూపంలో బిడ్డ పెరుగుదలకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ కార్యకర్తలు మస్తానమ్మ, నాగమ్మ, జి పద్మ, పద్మావతి, కోటేశ్వరి, చిత్ర, షాహీరా తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహం


అర్జీలు పరిశీలిస్తున్న ఎంపీడీవో శివయ్య

నాయుడుపేటరూరల్ : అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పక్కాగృహాలను పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభల ద్వారా మంజూరు చేస్తుందని ఎంపీడీవో శివయ్య అన్నారు. నాయుడుపేట మండలం మేనకూరులో సర్పంచ్ కట్టా విమలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన వారినే ఎన్టీఆర్ పక్కా గృహాల పథకం కింద ఎంపిక చేసేందకు గుర్తిస్తున్నామని చెప్పారు. జడ్పీటీసీ శ్రీరామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారందరికి పక్కాగృహాలతోపాటు గ్రామాల్లో మౌళిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ రమణయ్య, విజయ డెయిరీ డైరెక్టర్ భవానీ రెడ్డి, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఊపందుకున్న వనం-మనం

- ఊరూ-వాడా ఒకటే సందడి ● అందరూ నాటేవారే.. సంరక్షించేవారే కరువు
- ఎండిపోతున్న ప్రభుత్వ ఆశయం ● మండుతున్న భూగోళం

వెంకటాచలం: మండలంలో వనం-మనం ఊపందుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలూ సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నేపథ్యంలో మండలంలో వనం-మనం కార్యక్రమంపై మొదట్లో పెద్దగా స్పందన లేదు. విక్రమసింహపురి విశ్వవిద్యాలయంలో కొన్ని ప్రయివేటు విద్యా సంస్థల వారు మొక్కలు నాటారు. అయితే సామాజిక వన విభాగం ఈ కార్యక్రమంద్వారా మండలంలో పచ్చదనం పెంచాలని నిర్ణయించింది. అందులో భాగంగానే పాలిచెర్లపాడు, కందలపాడు, కృష్ణపట్నం పోర్టు రోడ్డ పక్కన మొక్కలు నాటారు, కొన్నిచోట్ల ఇంకా నాటుతున్నారు. కందలపాడు రోడ్డు పక్కన రెండు వేల మొక్కలు, పాలిచెర్లపాడు రోడ్డు పక్కన రెండు వేల మొక్కలు, కృష్ణపట్నం రోడ్డు పక్కన మరో నాలుగువేల మొక్కలు నాటాలని ఆ శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కందలపాడు రోడ్డు పక్కన మొక్కలు నాటే కార్యక్రమం పూర్తిచేశారు. నాటిన మొక్కల పరిరక్షణ చర్యలు కూడా సామాజిక వన విభాగం వారు తీసుకుంటున్నారు.


రోడ్డు పక్కన మొక్కలు నాటుతున్న కూలీలు

అయితే ఏటా వనం-మనం కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులు ఆర్భాటంగా ప్రారంభిస్తున్నారు. వేల మొక్కలు నర్సరీల నుంచి తెచ్చి నాటి పత్రికలకు ఫోజులిస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉంది. అ తరువాత నాటిన మొక్కకు చారెడు నీరు పోసిన పాపాన పోవడంలేదు. దీంతో అవి ఎండిపోతున్నాయి. గత ఏడాది నాటిన మొక్కలు ఎన్ని బతికాయని ఆరా తీస్తే ఐదు శాతంకూడా కనబడలేదంటే అతిశయోక్తి కాదు. పరిస్థితిలో మార్పు, అధికారులలో చిత్తశుద్ధి లేకపోతే ప్రభుత్వం ఎన్ని పథకాలు పెట్టినా ప్రయోజనం శూన్యమనడానికి ఇదో నిదర్శనంగా ప్రజలు భావిస్తున్నారు. ఈ ఏడాదైనా మొక్కలు నాటిన వారు సంరక్షణ బాధ్యతను పూర్తి స్థాయిలో తీసుకుంటేనే చెట్టంత ఆశయం నెరవేరుతుంది.



నాటిన మొక్కలను సంరక్షించాలి

వనం-మనం కార్యక్రమంలో కేవలం మొక్కలు నాటడానికే పరిమితమవుతున్నారు. వాటి రక్షణకు చర్యలు చేపట్టడం లేదు. మొక్కల చుట్టూ రక్షణ కంచె వేయడం, ఎండాకాలంలో నీరు పెట్టం తదితర చర్యలు తీసుకోవాలి. అయితే అటువంటి పనులు జరగడం లేదు. అందువల్ల మొక్కలు మొదట్లోనే ఎండిపోతున్నాయి.

– సండి రమణయ్య, వెంకటాచలం



మొక్కల రక్షణ సమష్టి బాధ్యత

వనం-మనం కార్యక్రమంలో నాటిన మొక్కలను కేవలం ప్రభుత్వమే పరిరక్షించలేదు. ఈ బాధ్యతను ఆ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. ముఖ్యంగా పశువుల కాపర్లు మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకుంటే అవి ఏపుగా పెరిగి వృక్షాలయ్యేందుకు వీలుంటుంది. ఈ దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

– విఠల్, సర్వేపల్లి

'ఆత్మగౌరవం' అవినీతిపై వేటు

- ఇద్దరు కార్యదర్శుల సస్పెన్షన్
- పీఆర్ కమిషనరేట్ ఉత్తర్వులు
- తనిఖీలు ముమ్మరం ● ఆర్‌ఆర్ యాక్ట్ అమలు

మనుబోలు : జిల్లాలో 'ఆత్మగౌరవం' పథకంలో అవినీతికి సహకరించిన సిబ్బందిపై తొలివేటు పడింది. మనుబోలు మండలం వీరంపల్లి పంచాయతీకి కార్యదర్శులుగా పనిచేసిన భారతి, విజయశ్రీలను విధుల నుంచి తాత్కాలికంగా తొలగిస్తూ శనివారం పంచాయతీరాజ్ కమిషనరేట్ నుంచి ఉత్తర్వులు జిల్లా పంచాయతీ కార్యాలయానికి చేరాయి. జూన్ 2వ తేదీన ఆత్మగౌరవంలో అవకతవకతలు, అవినీతిపై 'దొడ్డిదారిన దండుకున్నారు' అనే కథనాన్ని ఆంధ్రజ్యోతి దినపత్రిక ప్రచురించింది. దీన్ని సుమోటాగా తీసుకున్న కలెక్టర్ ఈ ఉదంతంపై విచారణ జరిపించారు. చివరగా మనుబోలు మండలానికి చెందిన ఓ పంచాయతీ అధికారిణి సర్వే నివేదిక ప్రకారం వీరంపల్లి పంచాయతీకి కార్యదర్శులుగా పనిచేసిన భారతి, విజయశ్రీ, మరుగుదొడ్లు కట్టించిన సహజ నాయకులకు, కొంత మంది లబ్ధిదారులకు నోటీసులు అందాయి. నోటీసులతోపాటు కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలలో భాగంగా విధుల నుంచి తాత్కాలికంగా తొలగించాలని కలెక్టర్ 15 రోజుల కిందట పీఆర్ కమిషనర్‌కు సిఫారసు చేశారు. కలెక్టర్ సిఫారసు మేరకు పీఆర్ కమిషనరేట్ ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

2014 నుంచి భారతి, విజయశ్రీ, ఎమ్మార్సీ వెంకటేశ్వర్లు ఆత్మగౌరవం పథకం కింద వీరంపల్లి పంచాయతీకి పనిచేశారు. మరుగుదొడ్లకు కొత్త బిల్లులు, ఒక పథకంలో లబ్ధిపొందిన మరుగుదొడ్లను ఆత్మగౌరవంలో మళ్లీ చూపారన్న ఆరోపణలు కలెక్టర్ దృష్టికి వెళ్లాయి. విచారణలో నిర్ధారణైంది. భారతి పనిచేసిన కాలంలో రూ.8.53 లక్షలు, విజయశ్రీ సమయంలో రూ.14.26లక్షలు, వెంకటేశ్వర్లు కాలంలో రూ.16.05లక్షలు దుర్వినియోగమైనట్లు ధ్రువీకరించారు. ఈ మొత్తాన్ని లబ్ధిదారుల నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. నోటీసుకు స్పందించని, రికవరీ చేయని లబ్ధిదారులపై ఆర్‌ఆర్ యాక్ట్ ప్రయోగించాలని తహసీల్దార్ కార్యాలయానికి ఆదేశాలందాయి.

తనిఖీలు ముమ్మరం

జిల్లాలోని పలు మండలాల్లో ఎంపిక చేసిన పంచాయతీలపై జిల్లా ఆత్మగౌరవం అధికారులు త్వరలోనే విజిలెన్సు తనిఖీలు ముమ్మరం చేయనున్నారు. అయితే ఈ విషయం ప్రస్తుతం కలెక్టర్ పరిశీలనలో ఉందని తెలిసింది.

● ఇంటర్వ్యూ



సకాలంలో 'మరుగు' బిల్లుల మంజూరు

ఎంపీడీవో హేమలత

? : 'మరుగు' బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతోందంటున్నారు.

! : ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంక్ ఖాతాకు సంబంధించిన నకళ్లు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ సకాలంలో బిల్లులు మంజూరు అవుతున్నాయి.

? : ఇప్పటి వరకు ఎంత శాతం పూర్తయ్యాయి.

! : మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు సంబంధించి గతంలో కోవెర పాళెం, ఇరకాలపల్లి, పేడూరు, తోటపల్లి గ్రామ పంచాయతీల్లో పూర్తిచేశాం. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి దాదాపు 90 శాతానికి పైగా మరుగుదొడ్ల నిర్మాణ దశలో ఉన్నాయి. త్వరలో పూర్తవుతాయి.

? : నిర్మాణాల్లో ఎందువల్ల జాప్యం జరుగుతోంది.

! : గ్రామీణుల్లో అపోహ, అవగాహన లేమి కారణంగా 'మరుగు' నిర్మాణాలు చేపట్టడం ఇబ్బందికరంగా తయారైంది. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించినప్పటికీ వారు వెనుకంజ వేస్తున్నారు.

? : ఎప్పటిలోగా పూర్తి చేస్తారు.

! : మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు సంబంధించి నెలాఖరులోగా పూర్తయ్యే విధంగా గ్రామ, మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. ఈ నెలాఖరులోగా పూర్తయ్యేట్టు చర్యలు తీసుకుంటామన్నారు.

– తోటపల్లిగూడూరు

అర్హులందరికీ పక్కా ఇల్లు లక్ష్యం

తోటపల్లిగూడూరు : గ్రామాల్లో ఉండే ప్రతి ఒక్క పేద కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో హేమలత, తహసీల్దారు పుల్లయ్య సంయుక్తంగా తెలిపారు. శనివారం మండలంలోని కోడూరు, వెంకన్నపాళెం గ్రామాల్లో జరిగిన గ్రామ సభలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష్యం మేరకు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి పక్కా ఇల్లు కట్టించాలన్న ఉద్దేశంతోనే ప్రత్యేకించి గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు నాలుగు చక్రాల వాహనాలతోపాటు పాన్‌కార్డు, ప్రభుత్వానికి ప్రతి ఏడాది ఇన్‌కమ్ ట్యాక్స్ ద్వారా బకాయిలు చెల్లించేవారికి గృహాలు మంజూరు చేయడం జరుగదన్నారు. గ్రామంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి పక్కా గృహం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాళెం, కోడూరు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పథకాల్లో గ్రామసభ తీర్మానాలే తీసుకోవాలి

మనుబోలు : ప్రభుత్వం సంక్షేమ పథకాలకు గ్రామసభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలే తప్ప, జన్మభూమి కమిటీలు సిఫారసు చేసిన వారికి ఇవ్వడం ఏంటని ఎమ్మెల్యే కాకాణి ఆగ్రహించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శనివారం మండల సమావేశం జరిగింది. గృహనిర్మాణ శాఖ ఏఈ చెప్పిన వివరాలపై ఆయన మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు చెప్పారని పొరపాట్లు చేసుకుంటూ పోతే రాబోయే రోజుల్లో ఇళ్లకు పోతారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన, ప్రవేశపెడుతున్న పథకాలను దుయ్య బట్టారు. సర్పంచు సంతకం లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులకు అనుమతివ్వరాదన్నారు. పసుపు కుంభకోణంలో లాగా ఏఈలు, కార్యదర్శులు ఇబ్బందులు పడతారన్నారు. ప్రమాదంలో మరణించిన వారికి నెలలు గడుస్తున్నా చంద్రన్న బీమా రాలేదంటే ఆ పథకం అపహాస్యం పాలయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్టమూరు అనితమ్మ, ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో ముజిబున్నీసా, డీటీ పద్మావతి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


ఏఈని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే కాకాణి

నేరస్థుల నిలయం వైసీపీ : టీడీపీ

వెంకటాచలం: వైసీపీ నేరగాళ్ల నిలయమని టీడీపీ మండల అధ్యక్షుడు కుంకాల నాగేంద్రప్రసాద్ ఆరోపించారు. వెంకటాచలంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. పలు ఆర్థిక నేరాల్లో నిందితుడు ఒక పార్టీకి అధ్యక్షుడు కావడంతో ఆ పార్టీలో నకిలీ మద్యం విక్రేతలు, ఎర్రచందనం నేరగాళ్లు నేతలుగా ఉన్నారన్నారు. నేరస్వభావం కలిగిన వ్యక్తి కావడం వల్లనే సీఎంను నడిరోడ్డులో కాల్చి చంపాలని జగన్ అన్నారన్నారు. ఇటువంటి నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తిని తెలివైన రాష్ట్ర ప్రజలు దూరంగా ఉంచాలన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు చంద్రబాబు నాయుడును దొంగ అని జగన్ అంటున్నారని అదే బాటలో ఆయన తండ్రి వైఎస్సార్ నడిచారని ఆయన కూడా దొంగేనా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఉన్నందువల్ల భాషపై జాగ్రత్తగా ఉండాలన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని కుంకాల హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సభ్యుడు కుంచి రమేష్, ఎంపీటీసీ మేదరమెట్ల కోదండరామానాయుడు, సర్పంచు రాజాయాదవ్, నాయకులు ఆకుల రమణయ్య, సండి రమణయ్య, బద్వేలి చెన్నకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఆత్మగౌరవం'తోనే సంపూర్ణ ఆరోగ్యం

తోటపల్లిగూడూరు : వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కుటుంబంలోని సభ్యులందరూ ఉంటారని తహసీల్దారు పుల్లయ్య తెలిపారు. శనివారం మండలంలోని వెంకటేశ్వరపట్టపుపాళెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్డిలేని కుటుంబం ఆరోగ్యం పాలవుతుందన్నారు. బహిరంగ మలవిసర్జన వలన అనేక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. తప్పనిసరిగా ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరపట్టపుపాళెం పెద్దకాపు ఆవుల మునిరత్నం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మరుగు దొడ్లను పరిశీలిస్తున్న తహసీల్దారు

'దువ్వూరు'కు ఎమ్మెల్యే కాకాణి పరామర్శ

మనుబోలు : వైసీపీ రైతు నాయకుడు దువ్వూరు శ్రీనువాసులురెడ్డి సతీమణి రజనీ నాలుగు రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా శనివారం సర్వేపల్లి శాసనసభ్యుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి దువ్వూరు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి భాస్కర్‌గౌడ్, అజయ్‌కుమార్‌రెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ పాల్గొన్నారు.

బాలింతలు పోషకాహారం తప్పక తీసుకోవాలి

మనుబోలు : బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకుంటే చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక చంద్రమౌళినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. అందులో భాగంగా పోషకాహార పదార్థాలు, వాటి విలువలు గురించి తల్లుల కమిటీ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం తయారుచేసిన పోషకాహారాన్ని ప్రదర్శించారు. వాటిలోని పోషక విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సుగుణ, కామేశ్వరి, డా. ఏడుకొండలు, ఏఎన్‌ఎం పరేకా తదితరులు పాల్గొన్నారు

ఎర్ర చందనం అరుదైన సంపద



రోడ్‌షోలో మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్సు అధికారి

రాపూరు: ఎర్రచందరం అరుదైన సంపదని, దీనిని కాపాడుకోవడం అందరి బాధ్యతని తిరుపతి టాస్క్‌ఫోర్సు డీఆర్వో రామకృష్ణ అన్నారు. స్థానిక కచేరి ప్రాంగణంలో రోడ్‌షో ఏర్పాటు చేసి లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. రాపూరు ఎస్‌ఐ లక్ష్మణరావు, అటవీ సెక్షన్ అధికారి హరికుమార్, ఎఫ్‌బీవో ప్రసాద్, ఏబీవో కరిముల్లా, టాస్క్‌ఫోర్సు అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, పాపారావు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

వెంకటగిరి: పట్టణంలోని 6, 14వ వార్డులో అనారోగ్యంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా ఆ రెండు కుటుంబాలకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద పరామర్శించారు. మృతుల అంత్య క్రియల నిమిత్తం ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున రూ.6వేల ఆర్థిక సాయం అందచేశారు. 6వ వార్డు ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన తుమ్మలచర్ల మునెయ్య, 14వ వార్డు తోలిమిట్టకు చెందిన పోలిపాటి సుబ్రహ్మణ్యం మృతి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహాలను సందర్శించిన ఆమె నివాళులర్పించారు. ఆమె వెంట బోడగల కుమార్, భవానీ శంకర్, సాయితేజా తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు



రోడ్డుపై పడ్డ మస్తాన్

సైదాపురం: మండలంలోని షామైన్ సమీపంలో పొదలకూరు మార్గంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. దేవరవేమూరు దళితవాడకు చెందిన మస్తాన్ సైదాపురం నుంచి దేవరవేమూరుకు మోటర్ సైకిల్‌పై వెళుతూ షామైన్ సమీపంలో ముందు వెళుతున్న కారును ఢీకొట్టి స్పృహతప్పి పడిపోయాడు. కారులో వెళ్తున్న వ్యక్తులు కారు ఆపి ప్రమాదానికి గురైన మస్తాన్‌కు సపర్యలు చేశారు. 108 వాహన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కందుకూరు శిబిరంలో నాయకులు



టీడీపీ శిబిరంలో బాలాయపల్లి నాయకులు

బాలాయపల్లి: కందుకూరులో నిర్వహిస్తున్న టీడీపీ రాజకీయ శిక్షణ శిబిరంలో బాలాయపల్లి నుంచి 15 మంది టీడీపీ నాయకులు పాల్గొన్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్‌నాయుడు తెలిపారు. ఈ శిబిరంలో రాజకీయ మెలకువలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోను శ్రీహరి, గురువేంద్ర, మీరారెడ్డి, నీలకంఠం, సీవీఎన్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలవారోత్సవాల ర్యాలీ

రాపూరు: రాపూరులో శనివారం తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించారు. పర్యవేక్షకురాలు లీలమ్మ మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. అంగన్‌వాడీలు రాజమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు

బాలాయపల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేస్తామని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏవో ప్రవీణల అధ్యక్షతన కడగుంట, వెంగమాంబపురం, కాట్రగుంట, పల్లెపాడు, గొట్టికాడు, ఊట్లపల్లి, బైరవరం, కోటంబేడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మండల లీగల్ కమిటీ సభ్యులుగా వాసు, వేణు

వెంకటగిరి: వెంకటగిరి జూనియర్‌సివిల్ జడ్జి కోర్డు మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులుగా స్థానిక న్యాయవాదులు రొంటాల వాసు, పనబాక వేణులను ప్రభుత్వం నియమించడంతో బార్ అసోసియేషన్ న్యాయ వాదులు హర్షం వ్యక్తం చేశారు.

విద్య, వైద్యానికే సీఎం తొలి ప్రాధాన్యం

● ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి: ముఖ్యమంత్రి చంద్రబాబు విద్య, వైద్యానికే తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని పాలకొండ సత్రంలో టీవీఎస్ స్వచ్ఛంద సేవాసంస్థ రూ. 4.50 లక్షలతో చేపట్టిన నూతన భవన నిర్మాణాలను మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్ర, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ గంగోటి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, బీజేపీ నాయకులు, ఈఎస్‌ఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎల్ కోటేశ్వరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీవీఎస్ సేవాసంస్థ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పునుగోటి సుబ్రహ్మణ్యంనాయుడుని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఫిర్యాదు మేరకు తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. పాఠశాలపై ఉన్న విద్యుత్ తీగలు తొలగించాలని సంబధిత శాఖ అధికారులతో ఫోన్‌లోమాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామాన్ని దత్తత తీసుకొన్న గంగోటి నాగేశ్వరావు గ్రామంలో నీటిఎద్దడిని పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన బోర్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపాల్, ఆవుల వెంకటేశ్వర్లు, చాట్ల మునిరత్నం, తోట రామచంద్రయ్య, మంకు ఆనంద్, సంజీవరెడ్డి, టీవీఎస్ ప్రతినిధి నందగోపాల్, కేవీకే ప్రసాద్‌నాయుడు, కావేరిపాకం రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

మండలంలోని దాచెరువులో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు అంబేద్కర్ వారసులేనన్నారు. ముఖ్యమంత్రి అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా పని చేస్తున్నారన్నారు. గ్రామాల్లో 100 శాతం అక్షరాస్యత సాధిస్తేనే అంబేద్కర్ కల నెరవేరుతుందన్నారు. అదేవిధంగా ఏడీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇంగిలాల రామచంద్రయ్య అంబేద్కర్ సిద్ధాంతాలు, ఆలోచనా విధానాలు, కుల వ్యవస్థ వలన జరిగే అన్యాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజకుటుంబీకులు, మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణయాచేంద్ర, డీ రామకృష్ణ, గంగోటి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, బీజేపీ నాయకులు ఎల్ కోటేశ్వరావు, కేవీకే ప్రసాద్ నాయుడు, నారి శేఖర్, సహదేవయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

వెంకయ్యనాయుడి పౌర సన్మానసభకు తరలిరండి

● నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి: నెల్లూరు వీఆర్‌సీ క్రీడా మైదానంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న వెంకయ్యనాయుడు పౌర సన్మాన సభను జయప్రదం చేసేందుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపినిచ్చారు. శనివారం వెంకటగిరికి విచ్చేసిన ఆయన నేదురుమల్లి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఉపరాష్ట్ర పతి హోదాలో తొలిసారిగా నెల్లూరుకు విచ్చేస్తున్న ముప్పవరపు వెంకయ్య నాయుడుకు వీఆర్‌సీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ, పౌర సన్మానాన్ని విజయంతం చేయాలని సూచించారు. నెల్లూరు వాసికి ఉపరాష్ట్ర పతి హోదా దక్కడం ప్రతి నెల్లూరీయుడు గర్వించ దగ్గ విషయమన్నారు. వెంకటగిరితో పాటు, వాకాడు, గూడూరు నుంచి కూడా భారీ జనసమీకరణ చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్ కోటేశ్వరరావు, పులి ప్రసాద్‌రెడ్డి, చింతపట్ల మురళీ, దశయ్య, టీటీ మణి, రాఘవరెడ్డి, అంకబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

'ఎమ్మార్పీఎస్'కు రైతు కూలీ సంఘం మద్దతు



మద్దతు తెలుపుతున్న రైతుకూలీ నాయకులు

డక్కిలి: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టి బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ రిలే దీక్షలు చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులకు జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు దాట్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి గోపి మద్దతు తెలిపారు. శనివారం వారు డక్కిలిలో ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలో పాల్గొని మాట్లాడుతూ వర్గీకరణకు ప్రభుత్వం మద్దత ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లికార్జున, గద్దల మునెయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయం వద్ద 'వనం-మనం'

వెంకటగిరి: పట్టణంలోని తూర్పు వీధిలో ఉన్న గ్రంథాలయం వద్ద శనివారం వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటవీశాఖ అందించిన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యురాలు, 12వ వార్డు కౌన్సిలర్ పుట్టా ఇందిరమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం వెంకటేశ్వరావు, ఫారెస్టుగార్డు పీ రవి, నాయకులు పుట్టా వీరయ్య పాల్గొన్నారు.

ఎస్‌డీవీ కుటుంబానికి బీద రవిచంద్ర పరామర్శ

వెంకటగిరి: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్‌డీవీ ప్రసాద్ నాయుడు కుటుంబాన్ని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే రామకృష్ణతో కలిసి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రసాద్ నాయుడు తల్లి శీతామాలక్ష్మితో కొంత సేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మంకు ఆనంద్, కొంటూరు కోటినాయుడు, కేవీకే ప్రసాద్ నాయడు, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



ప్రసాద్ నాయుడు తల్లిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర

పొదుపు రుణాలు సద్వినియోగం చేసుకోండి

రాపూరు: పొదుపు మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీనిధి మేనేజరు మునిరత్నం కోరారు. వెలుగు కార్యాలయంలో శనివారం పొదుపు గ్రూపులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇప్పటి వరకు 83 శాతం మంది రుణాలు తీసుకున్నారని, మిగిలిన 17శాతం మంది రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీవో కిరణ్, సీసీలు పాల్గొన్నారు.

ఈవోఏలకు శిక్షణ

బాలాయపల్లి: స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం మండలంలోని ఈవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏసీ మురళీ మాట్లాడుతూ ఉద్యాన పంటలు, పశుగ్రాస క్షేత్రాలు, మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వాసు, సీసీలు సురేష్, మాధవి, సురేఖ పాల్గొన్నారు.

● ఇంటర్వ్యూ



దుకాణాల నిర్వహణలో సమయపాలన పాటించాలి

● ద్వారకానాథ్, ఎక్సైజ్ సీఐ

? మద్యం షాపుల నిర్వహణకు నిర్ధిష్ఠ సమయం ఉందా.

! ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే దుకాణాలు నిర్వహించాలి. సమయ పాలన పాటించకుంటే షాపులు సీజ్ చేస్తాం.

? బెల్టు దుకాణాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

! బెల్టు దుకాణాల కొనసాగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే గ్రామ స్థాయిలో గస్తీలు ఏర్పాటు చేసి ఉన్నాం.

? ఎమ్మార్పీకి మించి మద్యం విక్రయాలపై ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారు.

! మద్యం విక్రయాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చేయాలి. ప్రతి షాపు వద్ద ఎమ్మార్పీ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశాం.

- వెంకటగిరిటౌన్

సినిమా గైడ్

వెంకటగిరి

త్రిభువని:	గౌతమనంద
జ్యోతిమహల్:	నాయకి
భ్రమరాంభ :	ఫిదా

రాపూరు

శ్రీనివాసమహల్:	గౌతమ్‌నందా
వేంకటేశ్వరమహల్:	ఫిదా